స్థాపితము 1925

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమ రెడ్డి ఎమ్. ఏ.

సంపుటి: 14 సంచిక: 186 :: హైదరాబాద్, ఆదివారము 16 - 7 - 1961 :: 8 పేజీలు 10 నయాపైసలు

101466

జి. విరెడ్డి అండ్ కో రిజిస్టర్డ్
గోపాలపురం, తూర్పుగోదావరిజిల్లా
సుప్రసిద్ధ ఆయుర్వేద మహౌషధ బోధిని
స్త్రీ పురుషులు లబించును
కడుపులోగు సలహా ఉచితం
సర్వమేహవ్యాధులకు ప్రత్యేక చికిత్స
క్రాంతి కార్యాలయం: జనగామ P. O వరంగల్ జిల్లా.

ఈ యేడాది నెహ్రూ మాస్కో ప్రయాణం

న్యూఢిల్లీ, జులై 15: త్వరలో తాను మాస్కోకు వెళ్ళగలనని నేడు విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ వెల్లడించారు. గత రెండు మూడేళ్ళుగా తాను రష్యా ప్రభుత్వాహ్వానాన్ని అనుసరించి మాస్కో వెళ్లడం పడలేదనీ యీ యేడాది వెళ్ళ దలుస్తున్నాననీ శ్రీ నెహ్రూ అన్నారు.

ఐతే వాషింగ్టన్‌కు వెళ్తూ దారిలో మాస్కోవెళ్లి వెళ్తారా అని ఒక విలేఖరి ప్రశ్నించగా "వాషింగ్‌టన్‌కు వెళ్తూ కాదు యీయేడాది మాస్కో వెళ్తాను" అని శ్రీ నెహ్రూ అన్నారు.

బేగంపేటప్రాంతంలోనే సచివాలయ నిర్మాణం

పంచాయతీ రాజ్యాధ్యేయం

ప్రజలందరికి న్యాయం

అభివృద్ధి కమిషనర్ల మహాసభ ముగింపు

హైదరాబాద్, జులై 15

పంచాయతీరాజ్య సంస్థలు మరింత సమర్థంగా తమంత తాము అభివృద్ధిచెందేట్టు చేయడంకోసం అభివృద్ధి కమిషనర్‌ల మహాసభ కొన్ని ముఖ్యమయిన సిఫార్సులు చేసింది. మూడు రోజులుగా ఇక్కడ జరుగుచున్న ఈసమావేశం ఇవాళ సమాప్తమయింది. సమావేశానికి శ్రీ వి.టి. కృష్ణమాచారి అధ్యక్షత వహించారు.

కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రి శ్రీ ఎస్.కె. దే ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ సమాలోచనలు సమైక్య దృక్పథంతో సాగాయని అన్నారు. సమాజవికాస కార్యక్రమంలోని విత్తనాల క్షేత్రాలు, గ్రామ సహాయక శిబిరాలు, చిన్న నీటి పారుదల వనరులవంటి కొన్ని అంశాలకు సంబంధించి ఈయేట కార్యక్రమ సమీక్షక సంస్థ వార్షిక నివేదికలో కన్పించిన మార్పును ఆయన హర్షిస్తూ వారి సమీక్ష వాస్తవికంగా ఉందని ఆయన ప్రశంసించారు.

పంచాయతీరాజ్య వ్యవస్థలోనివివిధ అంతస్థుల మధ్య, వివిధ వర్గాల మధ్య విచక్షణచూపకుండా సమంజసముగా న్యాయముగా వ్యవహరించడం అవసరమని సభ వారు అంతకుముందు స్పష్టంచేశారు. ఇందుకోసం పై సంస్థ తన క్రింది సంస్థలు తమ బాధ్యతలను సక్రమముగా, న్యాయముగా నిర్వర్తించేట్లు చూడడం అవసరమని సభ వారు సిఫార్సుచేశారు. గ్రామ సభకు పంచాయతీ బాధ్యతవహించవలసి ఉన్నట్లే. పంచాయతీ సమితి కూడా బయటివారికి బాధ్యత వహించేట్టు చూడడం అవసరమని భావించబడింది. ఈ లక్ష్యాన్ని సాధించే నిమిత్తం సభ వారు పంచాయతీలన్నీ ఏటా ఒకసారి సమావేశమై, పంచాయతీ సమితుల నిర్వహణను స్థూలముగా సమీక్షిస్తూ ఉండాలని సూచించారు.

పంచాయతీ రాజ్య సంస్థల అభివృద్ధికి తోడ్పడే నిమిత్తం రాష్ట్రస్థాయిలోను జాతీయ స్థాయిలోను కొన్ని అధికారసంస్థలు ఉండాలనీ ఈ అధికారసంస్థలు పంచాయతీరాజ్య సంస్థల సమస్యలను పరిశీలించి అవ్యవస్థ నిర్వహణనుసమీక్షిస్తూ సత్సంప్రదాయాలు నెలకొనడానికి అనువుగా ప్రజాభిప్రాయాన్ని తీర్చిదిద్దాలనీ సూత్రప్రాయముగా అంగీకరించబడింది.

గ్రామసభ చట్టబద్ధమయిన సంస్థగా ఉండాలనీ, పంచాయతీ ప్రాంతంలోని అన్ని గ్రామాల తాలూకు నమోదు అయిన ఓటర్లు గ్రామసభలో సభ్యులుగా ఉండాలనీ సభ వారు పునరుద్ఘాటించారు. పంచాయతీ కార్యక్రమం వార్షికబడ్జెట్ ముసాయిదా గురించి చర్చించి, సూచనలు చేయడం దాని ముఖ్యవిధులుగా ఉండాలి. పంచాయతీల ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరచడంకోసం అవి స్వయంగా పన్నులు, లైసెన్సు రుసుములు మొదలయినవి వేసేటట్టు ప్రోత్సహించాలని సభ వారు సిఫార్సు చేశారు. కొన్ని సందర్భాలలో భూమిశిస్తులో కొంత భాగంతోపాటు, వాటికి సరిసరి గ్రాంట్లుకూడా ఇవ్వవచ్చునని సిఫార్సు చేయబడింది. భూమిశిస్తు నసూళ్ళు, భూమి రికార్డులను తయారుచేస్తూ వుండేపని అంతిమంగా పంచాయతీలకే అప్పగించవలసి ఉంటుందనీ, కాగా ఈపనిని ఏయే దశలలో ఎలా వాటికి బదిలీ చేయాలి అనేది రాష్ట్రాలే నిర్ణయించుకోవాలనీ సూచించారు. చేపలుపట్టే జలాశయాలు, పచ్చిక బయళ్ళు, ఇతర ఉమ్మడి ఆస్తులను పంచాయతీలకు బదిలీచేయాలనీ, అలాచేస్తే వాటికిఅదనపు ఆదాయం లభించగలదనీ, సభ వారు సూచించారు.

పంచాయతీ రాజ్య విధానంఅమలు సందర్భంలో ప్రతి దశలోనూ బాధ్యతలు సరిగా నిర్వహించ బడుతున్నదీ లేనిదీ తెలుసుకోడానికి కొన్ని పరీక్షా చర్యలను రూపొందించడానికిఈసమావేశం అంగీకరించింది. ఆయా కార్యకలాపాలకు సంబంధించిన సంస్థలకు కనీస విధులనూ, బాధ్యతలను నిర్ణయిస్తూ ఈ సమావేశం అనేక చర్యలను సూచించింది. వాటిలో వ్యవ

(చివర పేజీ చూడుడు)

కాంగ్రెసుకార్యవర్గం

లాల్‌బహాదుర్ శాస్త్రి, గోవిందనాయర్‌ల నామినేషన్

న్యూఢిల్లీ, జులై 15

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవరెడ్డి కీర్తిశేషులు పండిత్ గోవింద వల్లభ్‌పంత్ స్థానే కాంగ్రెసు కార్యవర్గానికి హోంమంత్రి లాల్‌బహాదుర్ శాస్త్రిని నామినేట్ చేశారు. కార్యవర్గంలోఏర్పడిన మరో ఖాళీకి కేరళ పి. సి. సి. అధ్యక్షులు సి. కె. గోవిందనాయర్‌ను నామినేటు చేశారు.

నర్మదలో బోటు మునుక

21 మంది మరణం

బ్రోచ్, జులై 15

నర్మదా నదిలో నిన్న ఒక బోటు కొత్తగా నిర్మిస్తున్న వంతెన స్తంభాల్లో ఒక దానికి కొట్టుకొని తలక్రిందులు కాగా 21 మంది చనిపోయారు. ఆబోటులో 27 మందే ప్రయాణిస్తున్నారు. మరో ఆరుగురు కాపాడబడ్డారు.

ధరల అదుపులో పెట్టాలన్న ఉద్యమ సందర్భంగా భారతీయ జనసంఘ నగరశాఖ నేడు ఘాసిబజార్ నుండి పగలు 8గంటలకు ఊరేగింపును తీస్తుంది. ఈ ఊరేగింపు పర్గాపా గిర్జి కోతికివచ్చినతర్వాత సాయంత్రము 6 గంటలకు బహిరంగ సభగా మారుతుంది.

మంత్రిమండలి నిర్ణయంలో మార్పులేదు

కారణాలవివరిస్తూ త్వరలోనే ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, జులై 15

బేగంపేటలోనే సెక్రెటేరియట్ భవనాల నిర్మించాలన్న పూర్వ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి నేడు ధృవీకరించింది.

మంత్రిమండలి సమావేశానంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం. పి. పాయ్ ఈ నిర్ణయాన్ని పత్రికా ప్రతినిధులకు తెలిపారు. బేగంపేటలో సెక్రెటేరియట్ నిర్మాణానికి వ్యతిరేకంగానుండివచ్చిన వ్యతిరేకఅభిప్రాయాలనుగూడా మంత్రిమండలి పరిశీలించినదని ఏమైనప్పటికి సెక్రెటేరియట్ భవనాలు పూర్వనిర్ణయాన్ని అనుసరించి బేగంపేటలోనే నిర్మించాలని నిర్ణయానికి రావడమైనదని వీరు వివరించారు. బేగంపేటను సెక్రెటేరియట్ భవనాల నిర్మాణానికి ఎందుకు ఎన్నిక చేసిందో కారణాల వివరిస్తూప్రభుత్వంత్వరలోఒకపత్రికా ప్రకటన చేయగలదని శ్రీ పాయ్ సూచించారు.

ఈనెల28వ తేదినరాష్ట్రపతిడాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సెక్రెటేరియట్ భవనాలకు శంకుస్థాపన చేస్తారు.

బిహార్‌లో వ్యాధుల ఉధృతం

పాట్నా, జులై 15

ఈనెల 8వ తేదీవరకు బిహార్‌లో కలరా అతిసారం, జీర్ణకోశవికారాలవల్ల 842 మంది మరణించారు. మే, జులై నెలలో ఈ వ్యాధులతీవ్రత అధికముగా ఉన్నది. పాట్నాజిల్లాలో మృతుల సంఖ్య అధికము.

కృష్ణా బరాజ్ క్రింద బంజరు భూములు

హైదరాబాద్, జులై 15

కృష్ణా బరాజ్ క్రింద లభించే 28 వేల ఎకరాల బంజరు భూములను భూములేని హరిజనులకు రాష్ట్రప్రభుత్వం పంచగలదు. వీని విలువ ఇరువది వార్షిక వాటాలలో రాబట్టబడుతుంది.

కృష్ణా బరాజ్ క్రిందగల బంజరు భూముల వేలానికిపెట్టి ఆవిధంగా ఒక కోటి రూపాయల నేకరించి ఆడబ్బును హరిజనులకుగ్రాంట్లుఅప్పులు ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం ఉద్దేశిస్తున్నది గూడా.

కాశ్మీర్ సమస్యపై కత్తిపట్టబోము

పాకిస్తాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి ప్రకటన

కరాచి, జులై 15

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ కత్తి చేపట్టబోదని పాక్ తాత్కాలిక విదేశాంగమంత్రి ఎ. భుట్టో తెలిపాడు.

ప్రధాని నెహ్రూ, రక్షణ మంత్రి వి. కె. కృష్ణమీనన్ ఇటీవల కాశ్మీర్ సమస్యపైచేసిన ప్రకటనలకు సమాధానముగా ఇతను మాట్లాడుతూ ఈ సమస్య ఎంత బాధాకరమైనది అయినా పరస్పర నష్టానికి వినాశానికి దారితీసే చర్యకు పాకిస్తాన్ దిగ సాహసించడం లేదని అయితే అణచబడినవారి రక్షణకు గౌరవ ప్రతిష్ఠల కొరకు పాకిస్తాన్ ఎట్టి చర్యకయినా సిద్ధమేనని ఈతను అన్నాడు.

ఇండియా విషయమై సందేహనివృత్తి

సైనిక సహాయాన్నిగూర్చి పాకిస్తాన్‌కు అందిన సమాచారం తప్పేనని అయూబ్ ఒప్పుకోలు

కరాచీ, జులై 15

కాశ్మీర్ వివాదం శాంతియుతంగా పరిష్కారం కావడానికి అమెరికా ప్రభుత్వం సాయపడడానికి తనసంసిద్ధతను తెలిపిందని పాక్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ 'డాన్' పత్రిక విలేఖరితో ఇంటర్వ్యూలో తెలిపాడు.

ఈ ఇంటర్వ్యూ నేడిక్కడ ప్రచురించబడింది.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి వర్తిత్వాన్నాయ ప్రతిపాదనగా స్వతంత్ర కాశ్మీర్ విషయమై వైట్ హౌస్‌లో చర్చలు జరిగాయట కదా అన్న ప్రశ్నకు అయూబ్‌ఖాన్ లేదని జవాబిచ్చాడు.

ఇండియాకు ఇస్తున్న సైనిక సహాయం విషయమై ఒక ప్రశ్నకు జవాబిస్తూఅయూబ్ ఖాన్ తానుప్రెసిడెంట్ కెన్నడీతో మాట్లాడినతరువాత తమకి విషయమై గల సందేహాలన్నీ తీరిపోయాయన్నాడు. తాను వాషింగ్టన్ రాక మునుపు తనకందిన సమాచారం తప్పు అని తేలిందని అయూబ్ అన్నాడు. వాషింగ్టన్‌లో తాను కావించిన చర్చలవల్ల పాకిస్తాన్ భద్రతకు ఏమీ భంగకర పరిస్థితిలేదనితేలిందని అయూబ్‌ఖాన్ తెలిపాడు.

కెన్నడీతో తన చర్చలవల్ల పాకిస్తాన్ అమెరికా దేశాల సాన్నిహిత్యం అభివృద్ధి చెందినట్లు అయూబ్‌ఖాన్ "డాన్" విలేఖరికి తెలియజేశాడు.

ఉస్మానియావిద్యార్థుల సమ్మె కొనసాగింపు

ఇంజనీరింగ్ కాలేజివద్ద విధ్వంసన కృత్యాలు

హైదరాబాదు, జులై 15

ఉస్మానియా విశ్వవిద్యాలయము మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులు ట్యూషన్ మరియు పరీక్ష ఫీజుల హెచ్చింపునకు నిరసనగా ప్రదర్శనల జరిపారు. యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థుల ఊరేగింపుతీయబడింది.

ఇంజనీరింగు కాలేజి వద్ద కొందరు కిడికీ అద్దాల పగుల గొట్టారు. నిజాం కళాశాలలో జరిగిన విద్యార్థుల సమావేశంలో విద్యార్థుల హైపవర్ కమిటీ సభ్యులు ప్రసంగించారు.

విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ కె. ఎన్. ఆచార్య ఒక విజ్ఞప్తిలో విద్యార్థులు గుండా చర్యలకు దిగరాదని కోరారు. విద్యార్థులు స్వార్థశక్తుల సలహాల వినగూడదని ఓరిమితో వ్యవహరించాలని సూచించారు. గుండా చర్యల వల్ల ఉద్యమము దెబ్బతినగలదని అందువల్ల అవాంఛనీయమైన పరిణామాలు సంభవగలవని హెచ్చరించారు.

ఇంజనీరింగు కళాశాలలో గల విద్యార్థులను సమ్మెలో పాల్గొనేలా చేయడానికి సమ్మెదారులు కళాశాలలో బలవంతముగా ప్రవేశించదలచారని ఎలక్ట్రిక్ వాల్ క్లాక్‌ను పగుల గొట్టారని ఒక ఆర్. టి. సి. బస్సును గూడా కొంత నష్టపరచారని తెలుస్తున్నది. నేడు సమ్మెలో అంటనగరాలలోని ఇరువది కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సమ్మెలో ప్రయివేటు మరియు ఎయిడెడ్ కళాశాలల విద్యార్థులు గూడా చేరారు.

విద్యార్థుల ఫీజు తగ్గింపు సమస్యను సానుభూతితో పరిశీలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యామంత్రి వాగ్దానము చేశారు. విద్యార్థుల ఉన్నతాధికార కమిటీ ప్రతినిధి ఒకరు ఈ సమస్య పరిష్కారము అయ్యేవరకు సమ్మె కొనసాగగలదని తెలిపారు.

ఉన్నతాధికార సమితిపిలుపు

విద్యార్థుల జీతాల సమస్యను 48 గంటలలో సర్దుబాటు చేయవలసినదని విద్యార్థుల ఉన్నతాధికార సంఘం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి విజ్ఞప్తి చేయుటమేకాక, ఈ వ్యవహారాన్ని శాంతియుత వాతావరణంలో సావధానంగా పరిశీలించుటకు అవకాశము కలిగించినా ఫలితము కాన్పించలేదని విద్యార్థి ఉన్నతాధికార సంఘ కార్యదర్శి శ్రీ పి. వాగేశ్వరరావు ఒక ప్రకటనచేశారు.

విద్యార్థుల సమ్మెను నిలుపుదల చేస్తూ సమస్యా పరిష్కారానికి పెట్టిన 48 గంటల వ్యవధి గడచి పోయినా విశ్వవిద్యాలయాధికారులు తగినంత శ్రద్ధ తీసుకోక పోవడం విచారకరమని, యీ ఉన్నతాధికార సంఘం నగరంలోని అన్ని కళాశాలలకు ప్రాతినిధ్యం వహిస్తున్నదని ఆయన దానిలో పేర్కొన్నారు.

ఈ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు యీ సందర్భంలోచేసిన వ్యాఖ్యానాలు, విద్యార్థులకు భవిష్యత్తులో యిబ్బందులను తెచ్చి పెట్టేటట్లుండటమే కాక సమస్య సక్రమంగా పరిష్కారం కావడానికి దోహదం చేయటం లేదని సంఘ కార్యదర్శి ప్రకటనలో వెల్లడించారు.

సమస్యలను పరిష్కరించుకొనుటకు విద్యార్థులు కాలనిర్ణయం లేకుండా సమ్మె చేయాలని, అవసరమని తోస్తే నిరాహార దీక్ష పూనుటకు కూడ సంసిద్ధులు కావాలని దానిలో ఆయన విద్యార్థులకు సూచించారు.

రాష్ట్ర తెగల విచారణ సంఘం మానుకోట సందర్శన

మానుకోట, జులై 15

ఆటవిక, దేశదిమ్మరి, ఆదిమజాతుల జీవన పరిస్థితులను పరిశీలించుటకై రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన ఆంధ్ర ప్రదేశ్ తెగల విచారణ సంఘ సభ్యులు యీనెల 11వ తేదీ సాయంకాలం యిక్కడ సమావేశమై అధికారులతోను అనధికారులతోను సంప్రదింపులు జరిపారు. ఆదిమ జాతి సేవా సంఘ అధ్యక్షులు శ్రీ వెన్నెలకంటి రామయ్య యీ కమిటీకి అధ్యక్షులు. వీరు యీ సంప్రదింపులలో పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య యీనెల 9న యీ సంఘాన్ని హైదరాబాదులో ప్రారంభించారు. దీనిలో యీ క్రింది వారు సభ్యులుగా వున్నారు:

వరంగల్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ వి. చలపతిరావు, శ్రీ డి. హనుమంతరావు (గుంటూరు) సాంఘిక సంక్షేమశాఖ మాజీ డైరెక్టర్, శ్రీ యాగంటి, ఐ. ఎ. ఎస్; కర్నూలు సుగాలి సంఘ అధ్యక్షులు శ్రీ భూక్యరాంనాయక్, శ్రీయుతులు తిరుపతి, నాగప్ప, శ్రీ శాలిరాం యం. ఎల్. ఏ (ఆదిలాబాదు) ఈ సంఘ సభ్యులు శ్రీయుతులు రావూరి వీరయ్య, జి. మల్లిఖార్జున్. యిచ్చిన భోగట్టాను రికార్డుచేసుకొన్నారు.

క్రమముగా కృష్ణ నీటి మట్టం పెరుగుదల

కృష్ణ లంకకు- ఇబ్రాహింపట్టణానికి వరదనీరు

విజయవాడ, జులై 15

కృష్ణానది వరదనీరువల్ల ఈనది దిగువ భాగాలలోగల ప్రదేశాలు జలమయమవుతున్నాయని క్రమముగా కృష్ణనీరు ముంచెత్తుకొని వస్తున్నదని ఈరాత్రి ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

విజయవాడ ఆనకట్టవద్ద కృష్ణ నీటి మట్టం నేటి సాయంత్రం ఆరుగంటలకు 16.6 అడుగులు ఉన్నది. వచ్చే రెండురోజుల్లో నీటిమట్టం యింకో రెండుమూడు అడుగులు పెరగవచ్చు. విజయవాడ హైదరాబాదు ట్రంక్ రోడ్డుపై విజయవాడకు పదిమైళ్ళ దూరంలోగల ఇబ్రాహింపట్టణం కృష్ణనీటిచే చుట్టివేయబడిందని ఈ జిల్లాకలక్టర్ నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపాడు ఈ గ్రామస్తుల ఖాళీ చేయించడానికి రెండు లాంచీలు సిద్ధముగా ఉంచబడినవి. విజయవాడ శివారయిన కృష్ణలంక గ్రామానికి గూడా వరదనీరు వచ్చేస్తున్నది. ఈ రెండు గ్రామాల కలక్టర్ సందర్శించాడు.

నదిదిగువభాగంలో రెండువైపులా ఉండేగ్రామాల ప్రజలకు వరదనీటిని గూర్చి హెచ్చరిక ఇవ్వబడింది.

కృష్ణ, ఉపనదులు

బెంగ్లూరు, జులై 15

కృష్ణ దాని ఉపనదులు భీమా, మూలాప్రభా, ఘటప్రభా, తుంగభద్ర వరదల నీరు వివిధ ప్రదేశాలలో పెరుగుతున్నదని మైసూరు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు. జమ్‌ఖండి తాలూకాలోని ఏడుగ్రామాల కృష్ణ నీరు ముంచివేసింది.

సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు

హైదరాబాద్, జులై 15

సాలార్‌జంగ్ మ్యూజియం బోర్డు సభ్యుడుగా 1966 జూన్ 30 వరకు బొంబాయికి చెందిన శ్రీ పి. టి. బోరవేను కేంద్రం నామినేట్ చేసినట్లు అధికార ప్రకటన వెల్వడింది.

ఈ బోర్డు జులై 1నుండి అమల్లోకి వచ్చిన సంగతి పాఠకులెరిగినదే.

ఫతేదర్వాజా ప్రాంతంలో చేతివృత్తుల శిక్షణ కేంద్రం

రాష్ట్ర మంత్రిణి శ్రీమతి మాసూమాచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, జులై 15

పారిశ్రామిక సహకార సంస్థల సమాఖ్య ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత హైదరాబాదు నగరంలో నిరుద్యోగనివారణపథకంక్రింద చేతివృత్తుల శిక్షణకేంద్రాలు నెలకొల్ప బడ్డాయి.

ఫతేదర్వాజా ప్రాంతంలోని బాలాజీ దేవాలయములో యేర్పాటు చేసిన మొదటి కేంద్రాన్ని రాష్ట్రసాంఘికసంక్షేమ శాఖమంత్రిణి శ్రీమతి మాసూమా బేగం ప్రారంభిస్తూ వీటి సహకారాన్ని నెలకొల్ప బడతాయన్నారు.

వికలాంగుల అంతర్జాతీయ ఆటల పోటీలు

లండన్, జులై 15

అంగవైకల్యం పొందిన వారికోసం బకింగ్‌హామ్‌షైర్ లోని స్టాక్‌మండ్ విల్లి ఆసుపత్రి ఆధ్వర్యాన ఈ నెలలో అంతర్జాతీయ ఆటల పోటీలు జరుగుతవి ఆ ఆసుపత్రి డైరెక్టరు డాక్టరు లడ్‌విగ్ ప్రారంభించారు ఈ ఆటలను. ఆటలతో పక్షవాతం వంటి వ్యాధులను నయం చేసే పద్ధతిని రూపొందించి చాలమందికి చికిత్స చేశారు.

కార్మిక వ్యవహారాల పరిశోధనా సంస్థ

స్థాపనకు కేంద్రసంఘం ఆమోదం

న్యూఢిల్లీ, జులై 15

కార్మిక వ్యవహారాల సమాచారాన్ని సేకరించడానికి, లభ్యమయిన సమాచారాన్ని వివరించడానికి, కార్మిక సమస్యలను పరిశీలించడానికి కేంద్ర కార్మిక వ్యవహారాల పరిశోధనా సంస్థను నెలకొల్పడానికి నిర్ణయించారు.

కార్మిక వ్యవహారాలను గురించి విశ్వవిద్యాలయాలలోనూ రాష్ట్రప్రభుత్వ శాఖలలోనూ, పరిశోధనా కేంద్రాలలోనూ, ఉన్నతస్థాయి పరిశోధనలను ఈ సంస్థ ప్రోత్సహిస్తుంది. ప్రభుత్వం మేనేజిమెంట్లు, కార్మికసంస్థల ప్రస్తుత విధానాలు. వర్తమాన సమస్యలకు సంబంధించిన పరిశోధనలకు తోడ్పడడమే ఈసంస్థ యొక్కప్రధానలక్ష్యం.

కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ నెలకొల్పిన కార్మిక పరిశోధనా వ్యవహారాల ఉన్నతస్థాయి కేంద్ర సంఘం న్యూఢిల్లీలో గురువారంనాడు తొలిసారి సమావేశమై అట్టి సంస్థను నెలకొల్పాలన్న ప్రతిపాదనను ఆమోదించింది కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రణాళికాబద్ధమయిన ఆర్థిక వ్యవస్థక్రింద సత్వరముగా జరుగుతున్న పారిశ్రామిక పురోభివృద్ధి ఫలితంగా సాంఘిక ఆర్థిక వ్యవస్థ త్వరితగతిని మారిపోతున్నదనీ, అందువలన కార్మిక సమస్యలు మరింత జటిలం అవుతున్నాయనీ శ్రీ నందా అన్నారు.

యంలో నిరుద్యోగమును తొలగించుకొనుటకు వీలేర్పడగల దన్నారు. ఈకార్యక్రమానికి ముందు శ్రీ వెంకటచలం సభికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆసిఫ్‌నగర్‌లో నెలకొల్పిన రెండవ కేంద్రాన్ని శ్రీ వెంకటచలం ప్రారంభించారు. శ్రీ కె. గౌసుద్దీన్ ప్రసంగించారు, మల్లేపల్లిలో స్థాపించిన మూడవ కేంద్రాన్ని శ్రీ బి. వి. గురుమూర్తియం. ఎల్. ఏ. ప్రారంభించారు శ్రీయుతులు కె. గౌసుద్దీన్, వెంకటచలం యీ సందర్భంలో జరిగిన సభలో ప్రసంగించారు. ఎఫ్ ఐ సి. కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటేశం చేసిన ఉపన్యాసంలో బేగంబజారు, యాకుత్‌పురా, ధూల్‌పేట, చార్మినార్, నికింద్రాబాదు ప్రాంతాలందు త్వరలో యీ మాదిరి శిక్షణ కేంద్రాలు నెలకొల్పబడతాయన్నారు.

సమితి పునర్నిర్మాణ సమస్య :

రష్యా ప్రతిపాదనపై అమెరికా వీటో నిర్ణయం

వాషింగ్‌టన్, జులై 15

ఐక్యరాజ్య సమితి నిర్వహణకై ముగ్గురు కార్యదర్శులను నియమించాలనీ వారు మూడు వర్గాలనుండి తీసుకోబడాలనీ రష్యా కావిస్తున్న సూచనను అమెరికా పూర్తిగా వ్యతిరేకించగలదనీ అటువంటి ప్రతిపాదన ఏదైనా వస్తే అమెరికా వీటో చేయగలదనీ నిన్న ప్రకటించబడింది.

ప్రెసిడెంట్ కెన్నడీ ఆమోదంపై అమెరికా స్టేట్ సెక్రటరీ డీన్‌రస్క్ నిన్న ఒక ప్రకటన చేశాడు.

పినాకచెర్ల ప్రాజెక్టు

1963-64 వరకు పూర్తి

హైదరాబాదు, జులై 15

అనంతపూరం జిల్లాలోని పినాకచెర్ల ప్రాజెక్టు 1963-64 వరకు పూర్తి కాగలదు. పెన్నార్ నదిపై నిర్మించబడే ఈ ప్రాజెక్టుదక్షిణ,ఉత్తర కాలువలపై రెగ్యులేటర్ ఏర్పరచబడుతుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయము రు. 286 లక్షలు. ప్రాజెక్టు ప్రథమ దశలో 70615 ఎకరాలు దక్షిణ కాలువ క్రింద 19500 ఎకరాలు ఉత్తర కాలువ క్రింద సాగుఅవుతుంది.

శుభవార్త

ప్రభుత్వ చేతి పరిశ్రమలు, కుటీర పరిశ్రమల విక్రయశాల, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ లో

1961 జులై 13 నుంచి 18వ తేదీ వరకు

అభివృద్ధిశాఖ కమీషనర్ల వార్షిక మహాసభ, రాష్ట్ర సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్య శాఖా మంత్రుల సమావేశం సందర్భంగా చేతి పరిశ్రమల వస్తువుల అమ్మకంపై

5 శాతం చొ. ప్రత్యేక రిబేటు ఇవ్వబడును.

అభిమానులందరూ విక్రయశాలకు దయచేసి ఈ అవకాశమును వినియోగించుకొన ప్రార్థన.

(విక్రయ శాలలో ఇప్పుడు సరికొత్త సరుకులు చాలా చేర్చబడినాయి.)

(ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్యశాఖ డైరెక్టరేటుచే ప్రకటితము.)

శాస్త్రరుమాల సిల్కు మరియు పట్టు చీరలకు
నీలకంఠం వస్త్రములు
బట్టల దుకాణం
సుల్తాన్ బజార్, హైదరాబాద్. ఆ.ప్ర. ఫోన్: 4907

సికింద్రాబాదు సెంట్రల్ రైల్వే డివిజన్

వినియోగదార్ల సలహాసంఘ 35 వ సమావేశము

కాగజ్‌నగర్‌లో జరిగినవైనం

సిర్పూర్ కాగజ్‌నగర్, జులై 15

సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే వినియోగదార్ల సలహా సంఘ 35 వ సమావేశం మొన్న డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీరఫీ హైదరీ అధ్యక్షతన సిర్పూర్ కాగజ్ నగర్‌లో జరిగింది మహారాష్ట్ర పరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టర్ శ్రీవి.జి.విద్యాన్, కె.డి. ఇటాలియా, కె. ఆర్. నంద గోపాల్, కె.ఆర్. పట్టాభిరాం, శాంతిలాల్ సి.పరిఖ్, ఎస్.ఎన్. అలేకర్, ఉప్పల విశ్వనాథం, కె. వి. సురేష్ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీఎస్.ఎ. సజ్జాద్ యీసమావేశంలో పాల్గొన్నారు. సమావేశారంభమునకు పూర్వము సభ్యులు కాగజ్‌నగర్ వెయిటింగ్ రూంను, గూడ్స్ కమ్ పార్సల్ ఆఫీసును, టిస్టాలును, స్టేషన్‌రోడ్డును పరిశీలించారు. ప్రస్తుతమున్న టీస్టాలునకు అనుకొని ఒక డైనింగ్‌హాలు నిర్మింపబడుచున్నట్లు, అందుకై రైల్వే అధికారులుప్రణాళికసిద్ధం చేయుచున్నట్లు సభ్యులకు తెలుపబడింది. తృతీయ ప్రణాళికా కాలంలో కాగజ్‌నగర్ మూడవ తరగతి వెయిటింగ్ హాల్‌ను విస్తరించుటకు, ప్రస్తుతమున్న మురుగు కాల్వలను ప్లష్ పద్ధతిలోకి మార్చుటకు, ప్రయాణీకుల ప్లాట్‌ఫారం పై కప్పు వేయుటకు కార్యక్రమం సిద్ధంచేయబడుచున్నదని కూడా సభ్యులకుతెలుపబడింది. రైళ్ళ వేళలు, స్టేషన్‌లో ప్రయాణీకుల సౌకర్యాలు, తదితర విషయాలపై చర్చలు జరిగినవి.

1961 మే లో టికెటులేని ప్రయాణీకుల నిరోధించుటకై ఒక ప్రత్యేక ఉద్యమం ప్రారంభించగా టికెటులేని ప్రయాణీకులనుండి 85 వేల రూపాయలు వసూలైనవట. ఇంకా మొత్తం సికింద్రాబాద్ డివిజన్‌లో యెప్పుడూ వసూలు కాలేదు.

కాజీపేట రిఫ్రెష్‌మెంట్ గదిని బాగుపరచాలని కమిటీచేసిన సూచన పరిశీలనకై అంగీకరింపబడింది. మద్రాస్, ఢిల్లీ నగరాలకు ప్రస్తుతం తగిలించబడు లోచలస్థానే స్లీపర్ కోచ్‌లను ప్రవేశపెట్టుటను గూర్చి పరిశీలించుటకు అధ్యక్షులు హామీ యిచ్చారు.

పాఠ్య పుస్తకాల అరువుఇచ్చే పథకం

శ్రీ సి. ఎమ్. త్రివేదిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జులై 15

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ సి.ఎమ్. త్రివేది పాఠ్యపుస్తకాల అరువుకు ఇచ్చే లైబ్రరీ స్కీమును నిన్న ప్రారంభోత్సవం చేశారు. హైదరాబాద్ రోటరీక్లబ్ ఈస్కీముకు నిజాం ధర్మకర్తృత్వనిధి వారిచ్చిన రు. 2 లక్షల విరాళంతో ఏర్పాటుచేస్తున్నది. ఖంటనగరాలలోని ఇరువది కళాశాలలలో బుక్ బ్యాంకులు ఏర్పాటై ఈ పథకం ప్రకారం చెక్‌స్టుబుక్‌లు బీద విద్యార్థులకు అందించబడుతాయి.

అలహాబాద్ బ్యాంక్ లిమిటెడ్

స్థాపితం: 1865

ఛార్టర్డు బ్యాంకుకు అనుబంధించబడినది.

హెడ్డాఫీసు: కలకత్తా

14, ఇండియా ఎక్స్ఛేంజి ప్లేస్, హైదరాబాద్ బ్యాంక్ కార్యాలయము.

జవహర్‌లాల్ నెహ్రూ రోడ్ నందును మరియు దిగువ కార్యాలయముల యందును ఆధునాతన పద్ధతులపై సేఫ్ డిపాజిట్ లాకర్లు లభించును.

అహమదాబాద్, మస్కటి మార్కెట్, అలీఘడ్, అలహాబాద్, అలహాబాద్ సిటి, అలహాబాద్ కాంత్రా, అంబాల కాంట్, అయుర్లైయ, బెంగుళూరు, బ్యారెల్లి భగల్‌పూర్, భూపాల్, బొంబాయి, కలకత్తా, కలకత్తా కాలేజీవీధి మార్కెట్, కలకత్తా కామ్‌బజార్, కలకత్తా సౌత్, చండిఘర్, దెహరాడూన్, ఫైజాబాద్, ఫిరోజాబాద్, ఘజియాబాద్, జబల్‌పూర్ (సివిల్ లైన్సు) ఝాన్సి, జలంధర్ సిటి కల్పి, కాన్‌పూర్, లక్నో, లక్నో సిటి, మీరట్, మీరట్ సిటి, మోడినగర్, మొరదాబాద్, ముస్సోరి, నాగపూర్, నైనిటాల్, న్యూఢిల్లీ కరోల్‌బాగ్, ఒరై, పాట్నా, పాట్నా యూనివర్సిటీ.

ఎమ్. జె. మాక్‌లారెన్ జనరల్ మేనేజర్

SABA.

ప్లవ సం॥ ఆషాఢ శు॥ తదియ
ఉ. 8-2 మఖ రా. 10-58
ఉ. వ. 9-23 మొ: 11-12 వరకు
(శాలివాహన శకము: 25-4-1883)
16-7-1961 ఆదివారము

ప్లవ సం॥ ఆషాఢ శు॥ చవితి
ఉ. 10-37 పూర్వ రా. 2-1
ఉ. వ 7-59 మొ : 9-47 వరకు
(శాలివాహన శకము: 26-4-1883)
17-7-1961 సోమవారము

"మతిగత సాంఖ్యులు యోగాన్వితులు నగు మహాత్ము లెవ్వనిం గని పునరాగతి లేని సుగతి వడయుదు రతర్క్యా వైభవునిం దలఁతు నప్పరమాత్ముఁన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

16 జూలై 1961 ఆదివారము

వ్యవసాయ విజ్ఞానము

ఆధునిక కాలమున అన్ని విజ్ఞాన శాఖల వలెనే వ్యవసాయ విజ్ఞానము కూడ చాల అభివృద్ధి చెందినది. విదేశాలలో ఆధునిక విజ్ఞాన ప్రభావము వ్యవసాయ విధానాలమీద స్పష్టముగా గోచరించుచున్నది. మన దేశములో కూడ యీ పద్ధతుల అవలంబన మిక్కిలి అవసరమైయున్నది. భారత దేశములోని కర్షక లోకమునందు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రచారము క్రమముగా జరుగవలసియుండును. కావుననే ప్రధాన మంత్రి శ్రీజవహర్‌లాల్ నెహ్రూ జబల్‌పూరులోని వ్యవసాయ కళాశాలను ప్రారంభించుచు వ్యవసాయ శాస్త్ర విద్యార్థులు, పట్టభద్రులు, సిద్ధాంతాలను అభ్యసించుటతో తృప్తిపడక, ఆ సిద్ధాంతాలను ఆచరణలోనికి దెచ్చుట కొరకు పల్లెటూళ్ళలోని రైతాంగముతోను, వ్యవసాయ కార్యకలాపాలతోను సన్నిహిత సంబంధము పెట్టుకొని, తమ విజ్ఞానము వలన కర్షకులకు ఉపయోగములు కలుగునట్లుగా వ్యవహరించవలెనని ఉద్ఘాటించినారు. ఈఉద్ఘాటనను,వ్యవసాయ శాఖలు, కళాశాలలు గమనించి, అమలు చేయగలవని ఆశించుచున్నాము.

వ్యవసాయ శాస్త్ర పట్టభద్రులు అధికారులైన తరువాత, రైతులతో కలసిమెలసి యుండ జాలని మనస్తత్వము కలిగియుండుట యెంత మాత్రము అభిలషణీయము కాజాలదు. వారు రైతులతోను, వారి వ్యవసాయపు పనులతోను దగ్గరి సంబంధము పెట్టుకొనవలసియుండును. వ్యవసాయ రంగములో విద్యావంతులు యెక్కువగా ప్రవేశించి, ఆధునిక వ్యవసాయ పద్ధతులను స్వయముగా అవలంబించి, వానిని విద్యావంతులు కానటువంటి రైతులకు అందుబాటులోనికి తీసికొని రావలసి యుండును. ఈ సందర్భమున యీవారము మన నగరములో జరిగిన సమాజ వికాస వార్షిక మహాసభలలో దేశములోని ప్రతి గ్రామానికి ఒక వ్యవసాయోత్పత్తి పథకమును రూపొందించి, దాని అమలుకు ప్రతి రైతు నుండి సహకారము సంపాదించవలెనని చేసిన తీర్మానము గమనించదగి యున్నది.

ఆధునిక వ్యవసాయ విజ్ఞానములో పట్టభద్రులైనవారు మన దేశములో మన అవసరాలకు తగినంతగా లేరు. 1951 సంవత్సరమున మన దేశములో 19 వ్యవసాయ కళాశాలలు మాత్రమే ఉండినవి. వీని సంఖ్య యిప్పుడు ముప్పదితొమ్మిది వరకు పెరిగినది. ఈ కళాశాలలలో ప్రతి సంవత్సరానికి రెండువేల రెండునూర్ల ముప్పది మంది పట్టభద్రులు డిగ్రీలను తీసికొనుచున్నారు. ఈ సంఖ్య తగినంతగా పెరుగవలసియుండును. దీనితో పశువైద్య శాస్త్ర పట్టభద్రులు కూడ తగినంత మంది మన దేశానికి అవసరమైయున్నారు. కావున వ్యవసాయ కళాశాలల మరియు పశువైద్య కళాశాలల సంఖ్యను పెంచవలసియుండును. ఈ కార్యము సక్రమముగా జరిగినచో, వ్యవసాయ విజ్ఞాన ప్రచారానికి చక్కగా తోడ్పడగలదు.

మన దేశములో నాలుగు వ్యవసాయ విశ్వవిద్యాలయాలను స్థాపించుటకును, అందులో నొకదానిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించుటకును నిర్ణయించబడినది. ఈ విశ్వ విద్యాలయాలు సత్వరమే స్థాపితమై వ్యవసాయ రంగమున పరిశోధనను ప్రోత్సహించుటకు ఉపయుక్తమై వ్యవసాయ విజ్ఞాన ప్రచారానికి, వ్యవసాయ శాస్త్ర పట్టభద్రుల సంఖ్య పెరుగుదలకు తోడ్పడగలవని ఆశించుచున్నాము.

రాష్ట్రములో ఎరువులు

వ్యవసాయాభివృద్ధికి మేలి రకపు విత్తనాలతోపాటు మంచి యెరువుల సరఫరా అత్యంత అవశ్యకము. నిన్నటి మా పత్రికలో ప్రకటితమైన వార్త ప్రకారము రాష్ట్రములో యెరువుల పంపకపు పథకమును అమలు జరుపుట కొరకు రాష్ట్ర ప్రభుత్వము యేబది లక్షల రూపాయలను మంజూరు చేసినదని తెలియుచున్నది. ఈ మొత్తము నుండి ఎరువుల కొరకు రైతులకు ఋణాలను ఒక్కొకరికి అయిదునూర్ల రూపాయలకు మించని పద్ధతిలో యిచ్చుట జరుగగలదని తెలియుచున్నది. ఇందుకొరకు రాష్ట్ర ప్రభుత్వమును మేము అభినందించుచున్నాము.

ఎరువుల పంపకములో కొన్ని అవకతవకలు జరుగుచున్నవని మాకు వార్తలు చేరినవి. ఈ అవకతవకలను తొలగించుటకు కావలసిన యేర్పాటులను చేయవలెనని మేము ప్రభుత్వమును యీ సందర్భమున కోరుచున్నాము. ఎరువుల పంపకమును గూర్చి వచ్చిన వార్తలను మా పత్రికలో ప్రకటించియున్నాము. నిజామాబాదు విలేఖరి పంపిన యొక వార్త ప్రకారము ఎరువులు బ్లాకు మార్కెటులో అధిక ధరలకు విక్రయించుట జరుగుచున్నదని తెలియుచున్నది. ఇటువంటి వార్తలు మరికొన్ని జిల్లాల నుండికూడ వచ్చినవి.

అనకాపల్లిలోని ఒక సభలో మాట్లాడుచు వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రా రెడ్డిగారు స్వయముగా బ్లాకుమార్కెటులో ఎరువుల విక్రయమును గూర్చి ప్రస్తావించియున్నారు. ఇందుకు కారణాలను శ్రీ రామచంద్రారెడ్డిగారు వివరించుచు, ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రము నుండి లభించుచున్న యెరువుల కోటాను పెంచవలసి యుండునని యు, మధ్య ప్రదేశ్ బొంబాయి రాష్ట్రాలనుండి చేరవేయబడుచున్న ఎరువులు ప్రస్తుతము బ్లాకు మార్కెటులో లభించుచున్న వనియు చెప్పినారు. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ యీ సత్యమును గమనించి, తగు యేర్పాటులు చేయగలదని ఆశించుచున్నాము. వ్యవసాయ మంత్రి శ్రీ రామచంద్రా రెడ్డి గారి శ్రద్ధ ఫలితముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లభించుచున్న యెరువుల కోటాను పెంచుట జరుగగలదని ఆశించుచున్నాము.

క్రీనీడలు

నరవాహనాలు పరాన్నభుక్కులు!

★

కాస్త డబ్బున్న వాళ్ళు కడుపులోచల్ల కదలకుండా ధనార్జన చేయాలంటే పట్టణాలలో రకరకాల మార్గాలు లభిస్తాయి.పల్లెటూళ్ళల్లోభూములు పట్టణాలలో మేడలు మిద్దెలు ఉండాలన్నారు ఒకరు. మేడలు మిద్దెలు కాకపోయినా ఇల్లనేది ఉంటే ఒక మంచమయినా పట్టని గదులను ఏర్పరచి కనీసం గదికి ఏ పది రూపాయలన్నా కిరాయా రూపంలో సంపాదించ వచ్చు. ఈ విధముగా గదులపై గదుల కట్టించి పల్లెటూళ్ళలో ఉన్న తమ భూములను అమ్మి పట్టణాలలో ఇండ్లను కొని కిరాయలే ఆధారముగా జీవించేవాళ్ళు వేల డబ్బుగడిస్తున్న వారు ఉన్నారు ఎంతోమంది.

ఇండ్లకిరాయాలు ఆధారముగానే కాక సైకిల్ షెడ్స్ దుకాణాలు చిల్లర సామాను కొట్లు పెట్టడం, నాల్గు రిక్షాల కొని పడవేసి కిరాయాలకు ఇవ్వడంలాంటి పనులను చేస్తే కొద్ది పెట్టుబడితో కొంత రెగ్యులర్ ఆదాయాన్ని ఏర్పరచుకోవచ్చును. ఉదర నిమిత్తం బహుకృతవేషంగా ఇంకా ఇట్టి మార్గాలను ఎన్నింటి నయినా వెదకవచ్చును.

హైదరాబాద్ నగరంలో భికుకుల కన్నా ప్రతిపీఠిలో అడుగడుగునా మనకు కాన్పించే రిక్షావాలాల చరిత్ర అతి దయనీయమయినది. పల్లెటూళ్ళలోఉద్యోగాలు దొరకక వచ్చే పాటక జనం పట్టణములో మొదలు చేపట్టే వృత్తి - వెంటనే కొద్దో గొప్పో జీవనాధారాన్ని చూపే వృత్తి రిక్షా లాగుడే. ఇట్టి రిక్షావాలాల సంఖ్య కనీసం 20 వేలైనా ఉంటుంది. హోటళ్ళ వెనక ఉండే చెత్త కుండీలవద్ద పారవేసే పుల్లిస్తరాకుల మెతుకులు ఏరుకోతినడానికి కుక్కలతో పోటీ పడే భికుకులకన్నా వీరస్థితి ఘోరమైనది కాకపోయినా సానుభూతితో పరిశీలింపతగ్గది.

పైళ్ళ తర్వాత హైద్రాబాదు నగరములో రిక్షాలనబడేనరవాహనాలు అధికముగా కాన్పిస్తాయి. ఇవి ఇరవై వేలయినా ఉండవచ్చు. ఐతే ఇందులో మున్సిపల్ లైసెన్సులు గల రిక్షాలు పదివేలు మాత్రమే మిగతా పదివేల రిక్షాలు లేక రిక్షాలాగేవాళ్ళు పోలీసుల దయాదాక్షిణ్యాలపై అనునిత్యం వారికికొంత ముట్టజెప్పుతూ బ్రతికాల్సిందే. ఖంట నగరాలలో ఉన్న రిక్షావారలలో స్వంతరిక్షాలు ఉన్నవారు పది శాతం మాత్రము ఉంటారు; మిగతావన్ని కిరాయకు తీసుకొని నడిపేవేను.

నాలుగు లేక ఐదు వందల రూపాయలతో ఒక రిక్షాను కొని పారవేయవచ్చును. పాతరిక్షాలయితే ఇంకా తక్కువశేవస్తాయనుకోండి. ఇట్టిరిక్షాలను నాలుగు అయిదు కొని పారవేస్తే రిక్షాకు పాతదయితే రోజుకు 1-8-0 క్రొత్తదైతే రు. 2-0-0 కిరాయా లభిస్తుంది. అంటే నాలుగు రిక్షాలు ఉన్న యజమాని రోజుకు రు. 8 చొప్పున నెలకు రు. 240 కడుపులో చల్ల కదలకుండా సంపాదించవచ్చు. రిక్షా వక్కంటికి మున్సిపల్ లైసెన్సు ఫీజు సాలుకు రు. 25 చెల్లించాలి లేండి.

రిక్షాలాగే వ్యక్తి డ్రైవింగ్ లైసెన్సును సంపాదించుకోవడానికి కనీసము 4-4-0 ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇందులో 1-1-0 కోర్టు స్టాంపునకు 12 అణాలు లైసెన్సులిళ్ళకు మరో 12 అణాలుఫొటోకు యూనియన్ సబ్‌స్క్రిప్షన్ ఒకరూపాయిఇత్యాది ఖర్చు లెన్నో ఉంటాయి. రిక్షా డ్రైవింగ్ లైసెన్సును సంపాదించుకోవడం కష్టమైన పనే; సులభంగా లైసెన్సు వచ్చి చేతుల్లో పడదు. ఈ విధంగా అన్ని శ్రమలకోర్చి లైసెన్స్ సంపాదించుకొని రోజుకు రు. 1-8-0నుండి 2-0-0 కిరాయా చెల్లించినా రిక్షాలాగేవారికి దొరికే ఆదాయం రెండు రూపాయలు ఒక్కొక్కరోజు 2-8-0 ఉంటుందేమో! నెల మొదటివారములో ఉన్న ఆదాయం నెల ఆఖరు రోజులలో ఉండదు.

రిక్షా డ్రైవర్ల ఆదాయంలో ముప్పాతిక భాగం ఈవిధముగా రిక్షాయజమానులకు వెళ్ళిపోతుంది. పరాన్నభుక్కుల వలె కడుపులోచల్ల కదలకుండా వీళ్ళ శ్రమను ఆ యజమానులు దోచేస్తుంటారు. ఈ బాధ మాత్రమే కాక రిక్షాడ్రైవర్లకు పోలీసు బాధ ఉంటుంది. టీటికి మాటికి లైటు లేదనో, లైసెన్స్ లేదనో, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘించాడనో ఏవో కుంటిసాకులు పెట్టి ట్రాఫిక్‌పోలీసువాళ్ళు రిక్షాలు ఆపివేయడం పోలీసు స్టేషన్‌కు తీసుకోవెళ్ళి రిక్షా వాలాలకు జరిమానాల విధింపచేయడం లేకపోతే కూస్తో గీయో తడిపితే మధ్యలో వదలివేయడం జరుగుతుంది.

రిక్షాయజమానులు మరియు పోలీసుల మధ్య ఇరుక్కొని ఈ విధంగా రిక్షా డ్రైవర్లు నలిగిపోతున్నారు. వీరి బాధల నివారించడానికిగాను ప్రతి ఏటా రిక్షాల లైసెన్సుల రిన్యూ చేసేప్పుడు స్వయంగా రిక్షాలనడిపే వారికిగల రిక్షాలనే రిన్యూ చేయడం రిక్షా యజమానులకు గల రిక్షాల సంఖ్యను పరిమితంచేయడం అవసరం. రిక్షాలపై వసూలు చేయబడే కిరాయా రేటును గూడా ఇప్పుడున్న దానిలో సగానికి సగము తగ్గించవలసి ఉంటుంది. ప్రభుత్వం రిక్షాల కిరాయా రేటు తగ్గింపునకు తోడ్పడటంసముచితం.రిక్షాడ్రైవర్లు రిక్షాల ఉత్పత్తికి సర్వీసింగ్‌కు గాను ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడంగూడా జాగుంటుంది.

అట్టి సహకార సంఘంద్వారా ప్రతి రిక్షావాలా ఒక రిక్షాను స్వంతము చేసుకొనేందు కవకాశం ఇవ్వబడాలి. దీర్ఘకాలబాయిబాలపై రిక్షావాలాలుకిరాయాలుకొనుక్కొనే సౌకర్యాన్ని సమకూర్చాలి.

[సిహెచ్]

కువైత్ వదిలిపొండని బ్రిటనుకు కాశిం హెచ్చరిక

ఎంత కిరాతకుడైనా తమమార్గంలో అడ్డునిలువ జాలదని ఇరాక్ ప్రధాని ప్రకటన

బాగ్దాద్, జులై 15

కువైత్‌లో తమ దురాక్రమణ నుండి వైదొలగకపోతే బ్రిటన్‌పై ఇరాక్ యుద్ధం ప్రకటించాల్సి రాగలదని ఇరాక్ ప్రధాని మేజర్ జనరల్ అబ్దుల్ కరీమ్ కాశిం గతరాత్రి ప్రకటించాడు.

"మా భూభాగంనుండి వైదొలగండి" అని కాశిం బ్రిటన్‌కు హెచ్చరిక చేశాడు.

ఇరాక్‌లో కాశిం అధికారానికి వచ్చిన జులై 14 విప్లవపు మూడవ వార్షికోత్సవ సమావేశంలోప్రసంగిస్తూ ఇరాక్ ప్రధాని కువైత్ సామ్రాజ్యవాదుల స్థావరంగా చేసుకోబడుతున్నదని ఆరోపించాడు. కొత్త ఆంగ్లో-కువైత్ ఒప్పందంద్వారా కువైత్‌కు స్వాతంత్ర్యాన్నిప్రసాదించడం ఇరాక్ రిపబ్లిక్‌ను అరబ్ జాతిని దెబ్బతీయడానికి జరిగిన కుట్రఅని కాశిం అన్నాడు. ఇరాక్ ప్రాంతానికి చెందిన భూభాగాన్ని గురించి ఒప్పందం కుదుర్చుకోడానికి ఇరాక్ పాలకునికి హక్కుగాని అధికారంకాని లేదని కాశిం తెలిపాడు.

ఇరాక్ తన హక్కుల్ని శాంతియుత విధానాలద్వారా వెల్లడించగలదన్నాడు. కొన్నాళ్ళ క్రితం ఒక మిలటరీ ఉద్యోగి ఇరాక్‌లోప్రవేశించి గూఢచారి పనులు జరుపుతూ వచ్చిన సంగతి నాయన వర్ణిస్తావించాడు.

"మా మార్గంలో ఏకిరాతకుడైనా సరే అడ్డం నిలువలేడు" అని కూడా కాశిం తుదకు ప్రకటించాడు.

ఆజంజాహి మిల్లులో ఓవర్సీర్ల బర్తరఫ్

పరిష్కారానికి వరంగల్ జిల్లా ప్రముఖుల కృషి

వరంగల్, జులై 15

స్థానిక ఆజంజాహి మిల్లులో ఓవర్సీర్ల తొలగింపు గురించి ఉపవాసదీక్ష పూనియున్న శ్రీ యం. రామస్వామి వ్యవహారంలో జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ ఇ. వెంకటరామనరసయ్య యం. ఎల్. ఏ. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కె. కనకరత్నమ్మ ఆజంజాహి మిల్లు కార్మికుల సంఘ అధ్యక్షుడు శ్రీ అడవాల సత్యనారాయణరావుతో సంప్రదింపులు జరిపారు. ఆజంజాహి మిల్లునుంచి తొలగించబడ్డ ఓవర్సీర్లకు తిరిగిసంస్థలో పనియిప్పించుటకు కార్మిక సంఘం కృషి చేస్తుందని సంఘ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావు తనకు కలుసుకొన్న ఇద్దరు ప్రముఖులకు చెప్పారని తెలుస్తున్నది. శ్రీ వెంకట్రామ నర్సయ్య, శ్రీ మతికనకరత్నమ్మ జోక్యంకల్పించుకొని రామస్వామి చేత యీ నెల 11వ తేదీ మధ్యాహ్నం ఉపవాసదీక్షను విరమింప చేశారు. ...—

ఎరువుల ఇన్‌స్పెక్టర్లు

హైదరాబాద్, జులై 15

1957 ఎరువుల (కంట్రోలు)ఉత్తర్వు నిబంధనలక్రింద ఉత్తర్వు అమలుకు గాను ఆయాప్రాంతాలలో జిల్లావ్యవసాయ శాఖాధికార్లు, స్పెషల్ జిల్లా వ్యవసాయ శాఖాధికార్లు, ఏజన్సీవ్యవసాయ శాఖాధికారి, కాకినాడ, ఎడిషనల్ ఏజన్సీ వ్యవసాయాధికారి, విశాఖపట్నం లను ఎరువుల ఇన్‌స్పెక్టర్లుగా నియమించారు.

శరీరదార్ఢ్య పరీక్ష

ఉపసంఘం చర్చలు

లావ్‌డేల్ (నీలగిరి), జులై 15

జాతీయ శరీరదారుఢ్య పెంపుదల కార్యక్రమాన్ని గ్రామ ప్రాంతాలలోనూ, నగర ప్రాంతాలలోని విద్యార్థులలోనూ పెంపొందించే విషయం, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వోద్యోగులను మంత్రులను కూడా యీ పరీక్షలలో పాల్గొన వలసిందిగా ఆహ్వానించడం, జాతీయ శరీర దారుఢ్య వ్యవహారాల గోష్ఠి సందర్భంలోని మూడు ఉపసంఘాలు చర్చించే ముఖ్యాంశాలలో కొన్ని ప్రతిసంవత్సరం జనవరి 19,20 తేదీలలో శరీర దారుఢ్య పరీక్షలనిర్వహణ విషయం,శిక్షణ కేంద్రాలుఎక్కడ నెలకొల్పాలన్న విషయం పాలకవ్యవహారాల ఉపసంఘం చర్చిస్తుంది. పైమూడు సంఘాలు చేసే నిఫార్సులు జూలై 18 న చర్చిస్తారు.

ఇంతకు పూర్వం జరిగిన సాధారణ సమావేశంలో రాష్ట్ర వ్యాయామ విద్యా శాఖల ప్రతినిధులు, తమ రాష్ట్రాలలో సాధించిన ప్రగతినీ,ఎదుర్కొంటున్న సమస్యలనూ వివరించారు.

కృష్ణ ఉపనదుల పొంగు

మైసూర్ రాష్ట్ర వాయవ్య భాగానికి ముప్పు

బెంగ్లూర్, జులై 15

కృష్ణ ఉపనదులు పొంగుతూ ఉండటంవల్ల మైసూర్ రాష్ట్రంలోని వాయవ్య ప్రాంతానికి వరదల ప్రమాదం క్రొత్తగా ఏర్పడినది. కావేరినది వరదల ప్రమాదం ఒకవైపు తగ్గేవరకు రెండవవైపు కృష్ణ ఉపనదులు పొంగుతున్నాయి.

కృష్ణకు ఉపనదులయిన తుంగా భద్రా భీమానదులు వాని క్యాచ్‌మెంట్ ప్రాంతాలలో ఈమధ్య అధికముగా వర్షాలు కురవడంవల్ల బాగా పొంగుతున్నాయి. ఈ నదులపరిసరాలలో నివసించేవారు సురక్షిత స్థలాలకు చేరుకుంటున్నారు.

ముథా నది వరదలలో మృతులు

పూనా, జులై 15

ముథా నది వరదలలోచనిపోయిన 29 మంది శవాలు దొరికాయని 59 మంది జాడకాన్పించడం లేదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నిన్నసాయంత్రం తెలిపారు.

లావోస్ పరిష్కారం పట్ల ఆశాభావం

జెనీవానుండి తిరిగివస్తూ శ్రీ మీనన్ ప్రకటన

బొంబాయి, జులై 15

జెనీవాలో జరుగుతున్న లావోస్ అంతర్జాతీయ సమావేశానికి భారత ప్రతినిధి వర్గనాయకుడుగా హాజరు కావడానికి యీ వారంలోనే జెనీవాకు వెళ్ళిన భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు విమానంలో బొంబాయికి తిరిగి వచ్చారు. కాంతాక్రజ్ విమానాశ్రయంలో కొంత సేపాగి శ్రీ మీనన్ విమానములో ఢిల్లీకి వెళ్ళిపోయారు.

ఢిల్లీకి బయలుదేరే ముందు విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీ మీనన్ "ఏవైనా అనుకోని పరిణామాలు సంభవిస్తేతప్ప లేకుంటే మరో మాసందిన్నాల్లోలావోస్ పనులు ఆశించినట్లు ఒక వ్యవస్థ లావోస్‌లో ఏర్పడగలదనే భావిస్తున్నాను" అన్నారు.

సంప్రదింపులు సఫలమౌతాయనే తెలుస్తున్నదని లావోస్ ప్రజల దేశభక్తి అన్ని కష్టనష్టాల్ని తొలగించుకొని సుస్థాపితము కాగలదని శ్రీ మీనన్ అన్నారు.

లావోస్ సమస్యపై తీవ్ర ప్రకటనలు అవసరంగా కాంచవలదని అందరికీ ఆయన విజ్ఞప్తి చేశారు.

చెరకు కార్మికుల ఫెడరేషన్

హైదరాబాదు, జులై 15

గత ఆదివారం సామర్లకోటలో జరిగిన చెరకు కార్మికుల సదస్సులో చెరకు కార్మికుల ఫెడరేషన్ ఏర్పడినది. పదమూడు చెరకు కార్మికుల సంఘాల 60మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయినారు.

వరదనీటిలో రు. 2 లక్షల కరెన్సీనోట్లు

పూనా, జులై 15

వరదనీటితో నిండిపోయిన పూనా మున్సిపాలిటీ కార్యాలయం అలమారాలలో 2 లక్షల రూపాయల కరెన్సీ నోట్లు ఉన్నాయని కార్పొరేషన్ రికార్డులు చాలా కలవని మున్సిపల్ కమిషనర్ ఎస్. బి. కులకర్ణి నిన్న వెల్లడిచేశాడు.

బ్రిటన్ చేసుకొనే ఒప్పందాలు

ఇరాక్ గుర్తించబోదని కాశిం ప్రకటన

బగ్దాద్, జులై 15

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమపై అమలుజరుపదలచే ఒప్పందాలు తాము గుర్తించేదిలేదని ఇరాక్ ప్రధాని జనరల్ కాశిం ప్రకటించాడు.

అరబ్ రాజ్యాల శత్రువులు మరియు సామ్రాజ్య వాదులు ఈ రాజ్యాల విడదీయదలుస్తున్నారని కాని వాని ఆటలు సాగబోవని హెచ్చించాడు. కాశిం.

---

200 సహకార సేద్య సంఘాలు

హైద్రాబాదు, జులై 15

దళవారీగా సహకార సేద్యాన్ని అభివృద్ధి పరచడానికి రు. 40 లక్షల వ్యయంతో కూడుకున్న స్కీమును ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంచేసినది. ఈ రాష్ట్రంలోని 20 జిల్లాలలో పైలెటు ప్రాజెక్టుల క్రింద 200 సహకార సేద్య సంఘాలు ఏర్పరచబడుతవని ప్లానింగ్ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి తెలిపారు.

విశాఖపట్నం, తాండూర్లలో జీవితభీమా ప్రచారం

హైద్రాబాద్, జులై 15

జీవితభీమా ఉద్యమాన్ని ప్రజాదరణ పాత్రం చేసే నిమిత్తం ఎల్. ఐ. సి సంచార ప్రచార శకటం విశాఖపట్నానికు వెళ్ళింది. ఒక ఫిలిం ప్రదర్శన కూడా నిర్వహించబడింది. హైద్రాబాద్ బ్రాంచి మేనేజర్ శ్రీ టి కె. హరిహరన్ ప్రసంగిస్తూ విశాఖపట్నం తాలూకాలో 1958లో 12గ్రామాల్లో మాత్రమే పాలసీదార్లుండేవారనీ యిప్పుడు 100 గ్రామాలలో పాలసీదార్లున్నారనీ తెలిపారు.

పంచాయత్ సమితి, విశాఖపట్నం మున్సిపాల్టీల అధ్యక్షులు శ్రీ ఎం. వీరమల్లప్ప ఒక సందేశం కూడా ఈ సందర్భంగా అందజేసి జీవితభీమా కార్పొరేషన్ కృషిని అభినందించారు.

11వ తేదీన విశాఖపట్నంకువెళ్ళిన సంచార ప్రచారశకటం 12 వ తేదీన తాండూరుకుకూడా వెళ్ళింది. అక్కడ కూడా ఫిలిం ప్రదర్శన జరిగింది. అక్కడికక్కడే పాలసీలు మంజూరు చేయడం కూడా జరిగింది.

పంజాబీసూబాకు అంగీకరించ రాదు

సోషలిస్టుపార్టీ తీర్మానం

హైద్రాబాద్, జులై 15

ఇక్కడ సమావేశమవుతున్న సోషలిస్టుపార్టీ కేంద్రకమిటి పంజాబీ సూబాకై ఆందోళన చేస్తున్న డిమాండును అంగీకరించగూడదని అది జాతీయ ప్రయోజనాలకు నష్టకరమని సూచించింది. పంజాబీసూబాపై ఒక తీర్మానాన్నిచేస్తూ మాస్టర్ తారాసింగును యితర సిక్కునాయకులను జాతీయ ప్రయోజనాల దృష్ట్యా విశాల దృక్పథముతో ఈ సమస్యను ఆలోచించాలనిసోషలిస్టుపార్టీకోరింది.

ఉస్మానియా ఫీజుల హెచ్చింపు సమస్య

విద్యామంత్రి, వైస్‌ఛాన్సలరూ పరిశీలించనున్నారట

హైద్రాబాదు, జులై 15

ఉస్మానియా యూనివర్సిటి విద్యార్థుల ఆందోళనకు కారకమైన ఫీజు హెచ్చింపు సమస్యపై విద్యామంత్రి, వైస్‌ఛాన్సలర్ పరిశీలిస్తే బరువగలరని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

విద్యార్థి కార్యాచరణ సంఘం కూడా తమ కోర్కె మన్నించబడే వరకూ సమ్మె చేయడానికి కూడా నిర్ణయించింది. ——

వాషింగ్టన్‌కు నెహ్రూ ప్రయాణం

నవంబరు రెండవవారంలో సాధ్యం కావచ్చు

న్యూఢిల్లీ, జులై 15

వాషింగ్టన్‌కు ప్రధాని నెహ్రూ వెళ్ళే కార్యక్రమం నిశ్చయపరచబడిందని త్వరలోనే ఈ సందర్భంగా ప్రకటన జరుగగలదని తలచబడు తున్నది. నవంబరు రెండవవారంలో ప్రధాని నెహ్రూ వాషింగ్టన్‌కు వెళ్ళే సూచనల

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

హైద్రాబాదు. 16 - 7 - 1961 ఆదివారం

స్వాప్నిక జగతి:

సన్మానం

శ్రీ పైడేటి సుబ్బారావు

పావు గంటనుంచి, నేను తలుపు కొడుతున్నా, నారాయణకు వినిపించినట్లు లేదు. గొంతెత్తి పిలిచాను.... వుహుఁ! పలుకందే! విసుగు పుట్టిపోతున్నది. ఇంటికి తిరిగి పోదామని పించింది, కానీ, లోపలనుంచి వినిపిస్తున్న సంగీతం నాకు తెలియకుండానే,నన్ను ఆపేసింది. నారాయణ లోపల గాత్రం..."మా పదని సరిగరిసా" అంటూ స్వరం వేస్తున్నాడు. అది పూర్తి అయితే కాని, మళ్ళీ ఈలోకంలో వచ్చి పడడు...కానీ, ఎంత సేపని వాకిట్లో నుంచుంటాను?...ఇక వూరుకుంటే లాభంలేదని, బలంకొద్దీ తలుపు తట్టాను. దానితో నారాయణ ఈ లోకంలో వచ్చి వడ్డాడు.

గబగబా వచ్చి తలుపు తీస్తూ "ఎంతసేపయిందిరా నువ్వు వచ్చి" అని అడిగాడు ఖంగారు పడుతూ.

"ఎంతసేపయితే నేమిలే! ఇప్పటికయినా నీకు వినిపించింది" విసుగ్గా అన్నాను.

"ఏమి! నాకు అంత చెముడు అంటావా?"

"చెముడు కాదురా! నువ్వు పాట మొదలెడితే దానికి మొదలూ, చివరా అంటూ వుండదు ఏకబిగిన గంటా రెండు గంటలు పాడేస్తావాయెను!"

"పోని, కాస్త నెమ్మదిగా పాడుకుంటానులే!"

"నేను చెప్పేది అదే! పురజనుల కోరిక కాస్త నువ్వు మన్నించాలి" అన్నాను నవ్వుతూ.

"సరే కానీ, నేను పాట పాడితే ఎలా గుంటుందిరా!"

"రెండు ఇంజన్లు ఢీకొట్టుకున్నట్లుంటుంది. నువ్వుపాడుతూనే,రణదుందుభి రాగం! అది పాడుతుంటే సరిగా నాకు యిదే జ్ఞాపకం వస్తుంది"

"చాలులేరా! నీ దంతా మరీ ఎగతాళి"

"దానికేమి కానీ, నీపాట మొత్తం మీద బాగానే వుంటున్నదిరా ఈ మధ్య. కాస్త బాగా సాధనం చేస్తే త్వరలో నీకు మంచి పేరు వస్తుంది"

"దానికోసమే కదుటురా! ఈ ప్రయత్న మంతా! రేపు త్యాగరాజ ఉత్సవాలలో పాడతాను. వింటావుగా!"

"తప్పకుండా! నువ్వు పాడుతుంటే వినకుండా వుంటానా!...సరే కానీ, నాకో పది రూపాయలు అప్పు కావాలిరా!"

"దానికేమి! అలాగే" అంటూ లోపలకు వెళ్ళాడు.

ఇదీ వాడి ధోరణి! గట్టిగా ముఖస్తుతి చేస్తే "ఐస్" అయిపోతాడు. అప్పుడు మనమేమి పని చేయమన్నా చేస్తాడు. వాడిసంగతి తెలుసు గనకనే, తేలికగా బుట్టలో పెట్టాను. ఇంతలో నారాయణ లోపలకు వెళ్ళి డబ్బు పట్టుకొచ్చాడు అది తీసుకుంటూ

"రేడియో ప్రోగ్రాములలో పాడకూడదుటరా!" అన్నాను.

"ఆరోజు వస్తుంది. చూస్తావుగా!" అన్నాడు నారాయణ వుషారుగా.

తర్వాత కొద్ది రోజులకే త్యాగరాజ ఉత్సవాలుజరిగినాయి. మూడోరోజున నారాయణ పాటకచేరీ వుంది. నాకు అంతగా ఇష్టం లేకపోయినా, వాడు యేమనుకుంటాడోనని సభకు వెళ్ళాను. కచేరీ మొదలు పెట్టారు. నారాయణ బుర్ర ఆడిస్తూ పాట పాడేస్తున్నాడు. ప్రక్క వాయిద్యాలు కూడా బాగానే వున్నాయి. నారాయణ తాళంవేస్తూ స్వరంవేయడం మొదలు పెట్టాడు, నారాయణ నా పక్కనున్న బెంగాలీ యువకుడికి యిదేమి నచ్చలేదల్లే వుంది. నావంకకు తిరిగి ఇంగ్లీషులో "ఏమిటండీ! తొడలు కొడుతున్నాడు. ఎవరి మీదికీ ఈ యుద్ధం" అన్నాడు నవ్వుతూ. నాకూ పొట్టచెక్కలయ్యేటట్లు నవ్వువచ్చింది. కానీ నారాయణ ఎక్కడ చూస్తాడోనని భయమేసి ఎలాగో ఆపుకున్నాను. నేను అది "కర్నాటక సంగీతంలో తాళం అంటారు" అని చెప్పాను.

కచేరీ అయిపోయింది. నారాయణ అలిసిపోతూ బయటకు వచ్చాడు. చెమటతో మొహం చూస్తూ "అప్పుడే కుస్తీలోనుంచి బయటకు వచ్చినట్లున్నది. రుమాలుతో ముఖం తుడుచుకుంటున్నాడు.

"నీ కచేరీ చాలా బాగుందిరా", అన్నాను వినవకర్ర చేతికిస్తూ.

"అంతా భగవంతుడి దయ" అన్నాడు వేదాంతంగా.

"దయకేమికానీ, నువ్వు నిత్యమూ సాధనచేస్తే త్వరలో పైకి వస్తావు" అన్నాను.

అంతే! వాడు హడావుడిగాజట్కా ఎక్కి ఇంటికి వెళ్ళిపోయాడు. ఆరోజు కాస్త హాయిగా నిద్రపోయివుంటాడు.

... ...

నారాయణ నెమ్మదిగా గొప్ప గాయకుడు అయినాడు. పెక్కు సభలలో అతను కచేరీ చేశాడు. అతని కీర్తి నలుదిశలా వ్యాపిస్తున్నది. ఎన్నో చోట్ల నుంచి అతనికి ఆహ్వానాలు వస్తున్నాయి. కొన్ని ఆహ్వానాలు స్వీకరించినా, తీరికలేక కొంత మందికి ఆశాభంగం కలిగించక తప్పటం లేదు. అప్పటికీ శాయి శక్తులా కృషి చేస్తునే వున్నాడు ప్రతి రోజూ ఉదయం ఫిడేలు తీసి కృతిసేసి పాట మొదలు పెడతాడు. అంతే! కాసేపు అలాపాడి, ఫిడేలు ప్రక్కనపెట్టి యిక స్వంతంగా పాడతాడు. మధ్యాహ్నం భోజనానికి తప్పితే, ఈ మధ్యలో లేవడు. పిల్లలు ఎవరయినా పాఠం చెప్పించుకోవాలంటే ఉదయమే అక్కడకు వస్తారు. వాళ్ళకు కాస్త పాఠంచెప్పి మళ్ళీ తన గానంలో మునిగిపోతాడు. ఈ మధ్య వాళ్ళ యిళ్ళకు వెళ్ళి పాఠాలు చెప్పటం మానేశాడు. అందుకని వాళ్ళే అతనింటికి వస్తున్నారు. ఎంత లేదన్నా అతనూ వొక పెద్ద గాయకుడయినాడయ్యే మరి!

ఆయేడు శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భములో పురప్రముఖులు అతనికి సన్మానం చేశారు. నూతన వస్త్రములు ఖద్దరు శాలువబహూకరించారు. సభకు సీతారాయ్యగారు కాబోలు అధ్యక్షత వహించారు! ఆయన మాట్లాడుతూ వెంకట నారాయణ గొంతులో ఏదోచెప్పలేని మాధుర్యం వున్నదని, ఆయన పాడుతుంటే కోయిలలు గానంచేస్తున్నట్లుహాయిగా వుంటుందని చెప్పారు - నారాయణ దానికి సమాధానంగా "సీతారామయ్యగారు నా మీదవున్న అభిమానం కొద్దీ అలా అంటున్నారే కానీ, నాలో అంతటిశక్తివుందని అనుకోను" అన్నాడు. నిజంగా మోడెస్టీ అంటే అదే! తనలో వున్న గొప్పతనం యితరులు శ్లాఘించి నప్పుడు ఎందుకో మనస్సు పూరుకోదు." నేను పాడే పాటలు హాయిగా వుంటున్నాయంటే, నాకు నిజంగా ఎంతో సంతోషంగా వుంది." అంటూ నారాయణ యిందేదో మాట్లాడాడు.

సభ అయిపోయిన తర్వాత మొదటి కచేరీ నారాయణే చేశాడు. చాలా మృదువుగా పాడుతూ "ఎందరో మహానుభావులు" అంటూ అందరికీ నమస్కారం చేశాడు. నిజంగా నారాయణ ఎంత వినయం చూపిస్తున్నాడు. తర్వాత యింకా కొన్ని కృతులు పాడాడు. పాడుతున్న కొద్దీ గొంతులో మాధుర్యం తొణికిసలాడుతున్నది.

సభ అయిపోయింది. నారాయణ స్నేహితుల అభివందనములతో మునిగి తేలాడు

తర్వాత హడావుడిగా బెజవాడ వెళ్ళాడు. అక్కడఏదో గానసభవారు ఆహ్వానించారు. వెళ్ళక తప్పిందికాదు! ఏమిటో! ప్రతివాళ్ళు మీరు రాకపోతే వీలు లేదన్నట్లు మాట్లాడుతారు. అప్పటికీ తీరిక చేసుకుని ప్రతి సభకూ వెళ్తునే వున్నాడు. అయినా కొంత మందికి నిరుత్సాహం కలిగించక తప్పటం లేదు. తను మాత్రం మనిషి కదూ! ఎన్ని చోట్లకని వెళ్తాడు.

బెజవాడలో సభ కావించుకునే టప్పటికి వాకిట్లో అప్పుడే కారు నిదరం. ఏలూరు రమ్మని పిలుపు. ఇప్పుడు వీలులేదంటే "బాబ్బాబు! అన్ని ఏర్పాట్లూ చేసుకున్నాము. మీరు రాకపోతే వీలులేదు" అంటారు. ఎంత లేదన్నా తనూవొక మనిషే కదా! జాలివేసి, "సరే అలాగే!" అనక తప్పటం లేదు. దానితో క్షణం ఊపిరాడటం లేదు. ఎక్కడో అక్కడ సభకు వెళ్ళి కచేరీ చేస్తూనే వున్నాడు

ఏమిటో! ఇలాఅయితే తను ఎంతో కాలం బ్రతకటం కష్టం! మరీ ఆసలు తీరిక లేకుండా పోతున్నది. కచేరీలకయినా, వొక అంతూ పొంతూ వుండాలి. మరీ ప్రాణం తీసేస్తుంటే ఈ పిల్లలు వొకళ్ళు "పాఠం చెప్పవూ!" అంటూ తయారవుతారు. అప్పటికీ, తను విసుక్కోకుండా చెపుతూనే వున్నాడు. ఎంత చెప్పినా తనకే తృప్తిగా వుండటం లేదు.

నారాయణ ఖ్యాతి ప్రభుత్వం దృష్టిలోకి వెళ్ళింది. వాళ్ళుఅతనివైపు జ్ఞానికి మెచ్చి, అతనిని సన్మానించటానికి నిశ్చయించు కున్నారు. ఇంకా కొందరు కళాకారులను కూడా ఆ సందర్భములో సత్కరించ దలచుకున్నారు. నారాయణకు ఆహ్వానం వచ్చింది. అది చూసుకుని అతనికి బ్రహ్మానంద మయింది. వెంటనే వెళ్ళి సన్మానానికి హాజరయినాడు. మిగతా కళాకారులు కూడా అప్పటికి వేంచేశారు, మంత్రిగారు కళాకారులను పరిచయంచేసి, వారికి నూతన వస్త్రములు, ఖద్దరు శాలువా, నూటపదహారు రూపాయలూ సమర్పించి తన కుర్చీలో వచ్చికూర్చున్నారు. తర్వాత వరుసగా కళాకారులు లేచి నిలబడి, సన్మాన పత్రమునకు సమాధాన మిస్తున్నారు. నారాయణ వంతు వచ్చింది, లేవిగా లేచి, మైకు దగ్గరకి వెళ్ళి "అమాత్య శేఖరా! సోదర సోదరీ మణులారా! ఈనాడు నాకు చాలా సుదినం. ఇన్నాళ్ళుగా నేను గాన సభలు చేస్తూ, కృషి చేస్తూ వచ్చినందుకు. ప్రతిఫలంగా ఈనాటికి మన ప్రభుత్వం నాలోని నైపుణ్యాంను గుర్తించి నాకు ఈ సన్మానం చేసినందుకు. వారికి నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. కళాకారులు తమ జీవితాలను...కళ కోసం అంకితం చేయాలి! అప్పుడే...కళ సార్థకమవుతుంది. కళా రాధనలో జీవితం గడుపుతూ, అందులో పూర్తిగా లీనమయిపోయి జీవించితేనే..." తర్వాత ఏమీ మాట్లాడటానికి మాటలు దొరకడం లేదు.

... ...

"...అందులో లీనమయిపోయి జీవించితేనే..." అని విగ్గరగా అన్నాడు. ఇంతలోనే, నిద్రనుంచి మెలకువ వచ్చింది.

"ఏమిటండీ! కలవరింతలు" అంది భార్య.

"కలవరింతలా!" వులిక్కిపడ్డాడు నారాయణ. నేను యిప్పుడు ఎక్కడున్నాను" అన్నాడు ఖంగారులోనే

"ఇంట్లోనే వున్నారు కానీ, యేమిటీ ఖంగారు అంది ఆవిడకు అర్థం కాక.

"నాకు ప్రభుత్వం సన్మానం చేస్తున్నట్లు కల వచ్చిందే!" అన్నాడు అమాయకంగా.

"మీకూ, నాకూ ఎవ్వరూ చేయరు కానీ, లేవండి! కాఫీ చల్లారి పోతున్నది." అంటూ ఆవిడ లోపలకు వెళ్ళింది.

నారాయణ ఆవులిస్తూ పక్కమీద నుంచి లేచాడు.

భారతదేశంలో జవుళి యంత్రాలు

న్యూ ఢిల్లీ, జూలై 15

భారతదేశంలో జవుళి యంత్రాల ఉత్పత్తి పరిశ్రమ ఇటీవలనే ప్రారంభమైంది. దేశంలోజవుళిపరిశ్రమ నూరు సంవత్సరాల కంటే ముందు నుంచి కూడా సాగుతున్నప్పటికీ రెండవ ప్రపంచ సంగ్రామ సమయంలో మాత్రమే భారతదేశంలో ఎక్కువగా జవుళి యంత్రాలు తయారు చేయడం మొదలు పెట్టారు.

ఈ యంత్రాల తయారీ వడుకు రికింగు ఫ్రేములు, మగ్గాలతో ఆరంభించారు. అటు తర్వాత కార్డింగ్ ఇంజనులు, ఇంకా ఇతర జవుళి యంత్రాలు తయారు చేయడం మొదలు పెట్టారు.

ప్రస్తుతపుఉత్పత్తిశక్తినిబట్టి వడుకు, నేత, ప్రోసెసింగ్‌కు సంబంధించిన కార్డింగ్ ఇంజనులు రికింగు ఫ్రేములు, మగ్గాలు పూర్వపు రకాలకు చెందిన ప్రోసెసింగు యంత్రాలు మొదలైనవి వాటి అవసరాలను తీర్చడానికి వీలవుతున్నది.

బ్లోరూమ్ యంత్రాలు, డ్రా ఫ్రేములు, స్పీడ్ ఫ్రేములు, న్యూమాటిక్ మేంగిల్సు, ఓపెన్ విడ్త్ స్లీచింగ్ ప్లాంటు, మెర్సిరైజర్లు మొదలైన క్రొత్త యంత్రాల తయారీ కొరకై కొత్త పథకాలు అమలులోఉన్నాయి.

ఈ పథకాలు అమలు జరగడంతో రాబోయే కొద్ది సంవత్సరాలలోనే స్వదేశీ జవుళి యంత్రాల పరిశ్రమ మూలంగా జవుళి పరిశ్రమకు సంబంధించిన అవసరాలలో 75 నుండి 80 శాతం వరకు తీర్చడానికి వీలవుతుందని ఆశిస్తున్నారు.

1960 లో తయారైన ప్రతి జవుళి యంత్రాల విలువ రు 11 కోట్లు. ఇంతకు ముందే ఆమోదింపబడిన పథకాలనుబట్టి 1965-66 నాటికి సుమారుగా రు 21 కోట్ల నుండి 25 కోట్ల వరకు విలువగల యంత్రాలు ఉత్పత్తికాగలవని అంచనావేశారు.

ప్రస్తుతం దేశంలో కేవలం ఒక్క రకం ఆటోమెటిక్ మగ్గాలు మాత్రమే తయారవుతున్నాయి.

తృతీయ ప్రణాళికా కాలంలో ఏటేటా సగటున మొత్తం 25 నుండి 30 కోట్ల రూపాయలు ఖరీదు చేసే ప్రతి జవుళి యంత్రాలు అవసరమవుతాయని అంచనా వేశారు.

కథానిక:

నన్నుగూర్చి అభిప్రాయం చెప్పవూ!

"చైతన్య"

నన్ను గూర్చి అభిప్రాయం చెప్పవూ!

ఈ ప్రశ్న ప్రతిమ మొట్టి తడవ అడిగింది చెరువుగట్టున, నాకు పధ్నాలుగేళ్ళ వయసున్నపుడు. ప్రతిమకీ, నాకూ తొమ్మిది నెల్లే తేడాయని అమ్మ చెప్తుండేది.

చేపలు పట్టటం ఆ రోజులలో సరదాకీ, టైమ్‌పాస్‌కీ ఒకే ఒక్క అందుబాటులోఉన్న సాధనం. గాలేసికి ఎర కుచ్చి నీళ్ళో వేసి, చేపేదేనా చిక్కుకోవచ్చు అన్న కుతూహలంతో కర్రపట్టుకు నిశ్చలముగా, కదలకుండా పొంచి కూర్చున్నపుడు నీసీంద్రిలా ఎక్కణ్ణించో పరిగెత్తుకువచ్చి, ప్రక్కన కూలబడి, నీళ్ళలో! కాళ్లు చాపి అలల్ని లేపుతూ చెవి దగ్గర గొంతు పెట్టి బిగ్గరగా అడిగింది ప్రతిమ.

కోపం వచ్చి ప్రతిమను తోశాను. నీళ్ళలో పడబోయి, ఈత కొమ్మ పట్టుకు నిలదొక్కుకుంది.

"హుశ్! అరవకు" రాబోతే వచ్చే ప్రయత్నంలో అన్నాను.

"చేప దొరికేక నేనడిగిందానికి జవాబు చెప్తావా?" కళ్లు చక్రాలు చుట్టి, పెదిమలు కదుల్తున్నాయా, లేవా అన్నంత లేతగా మాటాడే అలవాటు ప్రతిమను ఎరిగినాటినుండి రోజూ చూస్తున్నా,ఏనాటికానాటికి వింతగానే అన్పిస్తుంది. భుజంమీదికి వొరిగి గడ్డం ఆన్చి, గలం వేసిన కర్ర తను పట్టుకుంటానంది. చేతికిచ్చాను. కర్ర పట్టుకొని చూస్తోంది నీళ్ళలోకి కీన్‌గా.

ప్రతిమ ప్రక్కన కూచుని ఆలోచిస్తున్నాను. ప్రతిమ గూర్చి నా అభిప్రాయం!

చెరువుకట్టువేపున గుబురుగా అల్లుకున్న నల్ల తామరలూ, వొడ్డున ఆడని కొంగలూ, వొడ్డు నానుకుని పెద్ద పర్వతం గట్టుట, పర్వతంపైన చిట్టడవులు,చెరువుకట్టమీద పడుకొని, లేకపోతే కట్టమీదున్న మర్రిచెట్టెక్కి చిటారు కొమ్మలపైనించి చూస్తే గుట్ట చెనాల కుంగిపోతున్న సూర్యుడు ఎరుపు రంగు కనిపిస్తాడు. ఇక్కణ్ణుంచి వొట్టి రంగులు.

నాన్నదేముడి దగ్గరికి వెళ్లేడని అమ్మ చెప్పేవిషయం నాకు జ్ఞానం రాకముందు చాల చిన్నగా ఉన్నప్పుడు జరిగి ఉంటుంది. నాన్న పోయాక ఆర్నెల్లకే ప్రతిమతల్లీ పోయిందిట. ఇరుగు పొరుగు ఇళ్ల వాళ్ళపటంవల్లనో చిన్నప్పట్నించి నేను నాన్న లేని లోటుతో ప్రతిమ తల్లిలేని లోటుతో పెరుగుతుండటం వల్లనో ప్రళ్ళు గడిచే కొద్దీ ఇద్దరం ఒకరికొకరం చాల సన్నిహితులయ్యాం.

వీధిబడిలో చదువుకుంటున్న రోజులలో ఓ సాయంత్రం ఆరోజు ప్రతిమ బడికి రాలేదు. తోవంటవస్తూ బుట్టెడు పున్నాగపూలు దులుపుకొని ఇంటికి చేరాను. పూలు స్వయంగా ప్రతిమ గట్టునో, పొలాలమ్మటో, కొబ్బరి తోటలకేపో వెళ్ళేవాళ్ళం.

ప్రతిమంటే నాకు ఆశ్చర్యము కొంచెంగా కలగటం మొదలయ్యింది. ఆ ప్రశ్న అడిగినప్పుడు ప్రతిమలో మార్పు వస్తోంది అన్పించింది పల్లె వేసుకుంటూంది.

ఎందుకోగాని ఆరోజు గాలాని కర్ర కొచేపా తగల్లేదు. మనసులో ప్రశ్నకీకూడ. ముందే పరతు పెట్టింది కాబట్టి మళ్లీ అడగలేదు.

ఆ రోజు కల్లోకూడ ప్రతిమ కనిపించింది, రాజకుమారి రూపంలో, అందర్నీ అడుగుతోంది ఇదే ప్రశ్న.

నన్నుగూర్చిఅభిప్రాయం చెప్పవూ! ఎవరూ చెప్పలేకపోయారు. ఇంతలో నా వంతు వచ్చింది. తరవాతేం జరిగిందో మెలుకువ రావటముచేత చెప్పలేను.

దినపత్రికలు విపరీత ధరలు పెట్టి కొంటున్నారు అంతా! యుద్ధం విశేషాలు తెల్సుకుందుకు.

ఎన్ని ఊళ్లు కాలేయి!
ఎంత మంది చచ్చారు?
ఎటువేపు గెలుపు?

యుద్ధం అయ్యేదెక్కడో దేవుడెరుగుకాని, ఈ దేశంలోనూ నంచలనము. ధరలు పెరిగాయి. గడ్డమ్ము కున్నా బోలెడు రూపాయిలు.

"క్విట్ ఇండియా" ఉద్యమము ఉప్పెనలా దేశాన్ని ముంచివేసిందట. జేళ్ళు నిండాయనీ, ఎంతో మంది చస్తున్నారనీ అందరూ చెప్పుకుంటున్నారు.

అవన్నీ ఎందుకో తెలీదు.

నన్నుగూర్చిఅభిప్రాయము చెప్పవూ

ప్రతిమ మాటే హృదయంలో మార్మోగుతోంది. ఎంత ఆలోచించినా అంతుపట్టంలేదు.

యుద్ధం ముగిసింది.

దేశం స్వాంత్రంకోసం యుద్ధము దినదినానికీ పెరుగుతోంది.

చిట్టిబాబు ఊళ్ళో ఆయన మిల్ట్రీలో చేరి యుద్ధముపెళ్ళి తిరిగొచ్చాడు ఇరవైవేలు సంపాదించాడట. యుద్ధానికి వెళ్ళకముందు తిట్టినవారే ఇప్పుడు చిట్టిబాబు చుట్టూ పూనుక తిరుగుతున్నారు.

(రివ పేజీ చూడుడు)

పిల్లలకోసం డబ్బు వెనకెయ్యడం మరీ ఇప్పటినించీనా అని ఎప్పుడూ అనుకోకండి

అబ్బాయి పెద్దవాడవుతున్నాడు. పెద్దచదువులు చదివించి వృద్ధికి తేవాలి. అమ్మాయి ఎదుగుతోంది. ఈదొచ్చేసరికి మంచి సంబంధంచూసి పెళ్లిచెయ్యాలి. వీటన్నిటికీ డబ్బు వెనకెయ్యాలి. ఇప్పటినించీ ఆరంభించాలి. ప్రతి నెలా విధాయకంగా ఆదా చెయ్యాలి.

అవును ఇవాళే ఆరంభించండి. ఇందుకు మాబ్యాంకులో రికరింగ్ డిపాజిట్ స్కీము ఒక సాధనం. లేదా సేవింగ్స్ ఎక్కవుంట్ వుంది. మీ పిల్లలు మైనర్లయినా వారిపేర పెట్టవచ్చు. లేదా స్పెషల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు తీసుకోవచ్చు.

ఇందుకు సంబంధించిన పూర్తివివరాలు మీకు దగ్గర్లోవున్న ఐ.ఒ.బి. ఏజంటును అడిగితే అన్నీ తెలియచెబుతాడు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

కేంద్ర కార్యాలయం : మద్రాసు

ఎం. నిటి. ముత్తయ్య చైర్మన్ సి. పి. దొరైస్వామి జనరల్ మేనేజర్

IWT/IOB-1398

మీరు దాగా

అలసి పోయారా?

అలసట పోగొట్టుటకు

పి-నో-మాల్ట్

అమోఘమైన టానిక్



నూత్న ఉత్సాహానికి పుష్టికి

బెంగాల్ ఇమ్యూనిటీ

B/BI/VM/

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

16-7-1961 ఆదివారము నుంచి 22-7-1961 శనివారము వరకు

గ్రహగతి: వృషభములో శుక్రుడు - మిథునములో బుధుడు- 16 వరకు రవి, కర్కాటకములో 16 నుంచి రవి - సింహములో కుజ, రాహువులు - మకరములో శని, గురులు - కుంభములో కేతువు-సింహ, కన్యా, తులలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము నష్టముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. అదృష్టము కలసివచ్చేరోజులు. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని హాని, విడువని వ్యయము, వైరము, ధన నాశము, వైకల్యము సంప్రాప్తమవుతవి. 16 వరకు సంపద 16 నుంచి లాభువము. 16, 17 లు తప్ప తక్కిన తేదీలు మంచివి. అశ్విని - రాజకీయ వ్యవహారజయము. 17 బంధుదర్శనము పుణ్యకార్మాచరణ. 22 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి, వినోద క్రీడాసక్తి. భరణి - సంగీత సాహిత్యాది కళలయందు అభిరుచి. 18 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము 22 బంధుదర్శనము, ధనలాభము. కృత్తిక- సంగీత సాహిత్య సరసల్లాపములయందు ఆసక్తి 18 బంధుదర్శనము కృషివిషయమై ఆలోచన.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు,

రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము ఆనారోగ్యముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతాన యోగక్షేమములు మేలుగా ఉంటవి. కాని కుటుంబపీడ, కలహము, శత్రుభీతి సంప్రాప్తమవుతవి. 16 వరకు భీతి 16 నుంచి సంపద. 21, 22 తేదీలు మంచివి. రోహిణి-స్వప్రజ్ఞాకార్యాలోచనము. 19 ఇష్టమిత్రగోష్ఠి అధిక వ్యయము. మృగశిర - అకారణ శత్రుత్వము. 19 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు,

ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. ఐశ్వర్యప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని కలహము, హాని, నిర్బంధ పరిస్థితి, దుఃఖము సంప్రాప్తమవుతవి. 16 వరకు చలనము 16 నుంచి భీతి. 16, 17 తేదీలు మంచివి. ఆర్ద్ర-ఈప్సితకార్యవిఘ్నము. 20 బంధుదర్శనము, నీటికి సంబంధించిన వస్తులాభము. ఇష్టమిత్రగోష్ఠి, శరీరపీడ. పునర్వసు - మనస్సున కస్థైర్యము. 16 ఇష్టమిత్రగోష్ఠి అరణ్య వస్తుప్రాప్తి. 20 బంధుదర్శనము దేవతాభక్తి 21 ,ఇష్టమిత్రగోష్ఠి, ప్రియవస్త్రధారణ.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము,

పుష్యమి, ఆశ్లేష.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ఆనారోగ్యముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని ఆనారోగ్యము, విడువనివ్యయము, కలహము, దండుగలు, హాని సంప్రాప్తమవుతవి. 16 వరకు ఇనుమడించిన వ్యయము 16 నుంచి చలనము. 18, 19 20 తేదీలు మంచివి. పుష్యమి- ధనవిషయమై ప్రయత్నము. 16 బంధుదర్శనము ధననిక్కచ్చి. 21 బంధుదర్శనము జ్యోతిష విద్యాప్రసంగము. ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. ఆశ్లేష- మిత్రజనవశ కార్యానుకూలత. 17 ఇష్టమిత్రగోష్ఠి, కార్యాటంకము. 21 బంధుదర్శనము నాట్యదర్శనము 22 ఇష్టమిత్రిగోష్ఠి స్వేచ్ఛావిహారము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము సుఖముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని అవమానము, భీతి, ద్విగుణీకృత భీతి, దుఃఖము సంప్రాప్తమవుతవి. 16 వరకు ఆరోగ్యము 16 నుంచి వ్యయము. 21, 22 తేదీలు మంచివి. మఘ- నష్టధనప్రాప్తి. 17 బంధుదర్శనము, సుఖభోజనము. 22 బంధుదర్శనము, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి, కేళీలోలత్వము. పుబ్బ- వ్యాపారాది ఉద్యోగమూలక ధనలాభము. 18 ఇష్టమిత్రగోష్ఠి, శుచియైన వస్త్రధారణ. 22 బంధుదర్శనము, ధనలాభము. ఉత్తర- స్వాధికారాభివృద్ధి. 18 బంధుదర్శనము, అమితాహార భక్షణము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు,

హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. స్త్రీలాభము ఒనగూడుతుంది. కాని పీడ, హాని, సంతాపము సంప్రాప్తమవుతవి. 16 వరకు జయము 16 నుంచి ఆరోగ్యము. హస్త- ప్రయత్నముతో కార్యసాధనము, 19 ఇష్టమిత్రగోష్ఠి, బద్ధకము. చిత్త- ఆకస్మిక ధన వ్యయము. 19 బంధుదర్శనము, భోజనమువల్ల నీరసము.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి,

విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. జయప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కార్యవిఘ్నములు, భీతి, అనారోగ్యము, క్లేశము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 16 వరకు భీతి 16 నుంచి సంపద. 21, 22 తేదీలు మంచివి. రోహిణి-స్వప్రజ్ఞాకార్యాలోచనము. 19 ఇష్టమిత్రగోష్ఠి అధిక వ్యయము. మృగశిర - అకారణ శత్రుత్వము. 19 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు,

ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. ఐశ్వర్యప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని కలహము, హాని, నిర్బంధ పరిస్థితి, దుఃఖము సంప్రాప్తమవుతవి. 16 వరకు చలనము 16 నుంచి భీతి. 16, 17 తేదీలు మంచివి. ఆర్ద్ర-ఈప్సితకార్యవిఘ్నము. 20 బంధుదర్శనము, నీటికి సంబంధించిన వస్తులాభము. ఇష్టమిత్రగోష్ఠి, శరీరపీడ. పునర్వసు - మనస్సున కస్థైర్యము. 16 ఇష్టమిత్రగోష్ఠి అరణ్య వస్తుప్రాప్తి. 20 బంధుదర్శనము దేవతాభక్తి 21 ,ఇష్టమిత్రగోష్ఠి, ప్రియవస్త్రధారణ.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము,

పుష్యమి, ఆశ్లేష.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ఆనారోగ్యముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కాని ఆ

కథానిక:

జయాపజయాలు

శ్రీ సి. బి. యన్. ప్రసాద్

"సుశీలా! సుశీలా!!" అని పిల్చారు నాన్నగారు. రెండో గదిలో పండుకొని పత్రిక చదువుకుంటున్న నాకు త్రుళ్లిపడినట్లయింది. ఆ పిలుపులో మందలింపు తగుమాత్రంగా కోపం కనపడడం ఇదే మొదటిసారి. ఎప్పుడూ ఆప్యాయతగా "అమ్మా! సుశీలా" అని పిల్చే నాన్నగారి కంఠములో ఆదలింపు, గోచరం కావడం భయమనిపించింది. అమ్మ ఎప్పుడు పోయిందో నాకు తెలియనే తెలియదు. కాని నాకు బుద్ధి తెలిసినాటి నుండి నాన్నగారే నన్ను తన ప్రాణంగా చూచుకుంటున్నారు. ఏది కావాలంటే అది నాపాదాల దగ్గర నిమిషాలమీద హాజరు అవుతూండేది. అటువంటి నాన్నగారి కంఠంలో ఈనాడు కనబడిన ఆ కోపభావము తనను భయకంపితురాల్ని చేసింది.

నెమ్మదిగా పత్రిక పెట్టెలో పెట్టి తప్పుడు గాకుండా పిల్లిలా నడచుకుంటూ నాన్నగదికి చేరాను. నాన్నగారి చేతిలో రెండు ఉత్తరాలున్నవి. "ఇదిగో తీసికో!" అని విసిరేశారు నామీద నాన్నగారు. అందుకుని చూశాను. ఒకటి శేఖరం. రెండోది శంకరం వ్రాసినవి.

శేఖరంఉత్తరం "సుశీ" నీవుభాగ్యనగర్ వదలి మీ ఊరు వెళ్లినప్పటి నుండి ఇక్కడ నాకేమీ తోచడం లేదు సుశీ! నా ప్రాణం సర్వస్వం నీవు. నీవు వెంటనే హైదరాబాద్ రాకపోతే నేను హుస్సేన్ సాగర్‌లో దూకేస్తాను.

ఇట్లు నీకోసం తపించి, పరితపించే
నీ ప్రియుడు శేఖరం

శంకరం ఉత్తరం.

సుశీ, నీవు వెళ్ళిన నాటినుండి నామనస్సు పూర్తిగా వికలమైపోయింది. ఏ పనిచేసినా ఏమాలోచించినా నీ రూపమే నాకు కనపడుతోంది. ఆ సుందరి కళ్లు, కోలముఖం తీర్చిదిద్దిన నీ పలువరుస సన్నని నవ్వుదుమ అందాన్నంతగా నీవే అలంకరించుకున్నట్లుంటుంది నాకు. సుశీ త్వరలో నాకు దర్శనమివ్వవూ!"

ఇట్లు,
నీ కోసం నీ దర్శనకోసం తహతహలాడుతూ అలమటించిపోయే
నీ ప్రియుడు శంకరం.

ఉత్తరాలు చదవడం పూర్తి చేశాను. భయం నన్ను నిలువెల్లా ఆవహించింది. కంపించిపోతున్నాను. నాన్నగారు నిట్టూర్పులు విడుస్తూ పెద్ద పెద్ద అంగలేస్తూ గదిలోపచారు చేస్తున్నారు. నా వంక చూశారు. నేను ముఖం క్రిందకు దించుకున్నాను. "లోకానుభవం కోసరమని నిన్ను భాగ్యనగర్‌లో ఉద్యోగంలో పెట్టినందుకు ప్రతిఫలంగా నీవు చేసే పని ఇదా! నీకు తగిన వరుణ్ణి చూసిపెట్టి చేసే భారం బాధ్యత నాకు లేదనుకున్నావా? నిన్ను అతిగా ప్రేమించి, తన ప్రాణంతో సమానముగా చూసుకుంటున్న నాన్న ఆత్మకు అశాంతి చేకూరిస్తే దానివల్ల నీకు లాభం ఏమి? ఒక కాలంలో ఇద్దరి వ్యక్తుల్ని ప్రేమించడం ఎంత అసభ్యంగా అసమంజసంగా వుంది. మనకు లంకంత ఇల్లు వుంది. నీవేకాదు, నీ సంతానం కూడ కూర్చుని తింటే తరుగని ఆస్తి వుంది. అందువల్ల నీకు ఆలోచించి తగిన వరుణ్ణే చేయాలనుకున్నాను. కాని మధ్యలోనే నీవిటువంటి పని చేస్తావనుకోలేదు. మీకు అనుభవము లేదు. దానికితగ్గ తెలివితేటలూ ఉండవు. ఆలోచించకుండా చేసే పనులకు తరువాత పశ్చాత్తాపపడవలసివస్తుంది. కాని అప్పటికి సమయము మించిపోతుంది. జీవితము దుఃఖమయం అవుతుంది".

నాలో చేతనాశక్తి అడుగంటిపోయింది. ఏదో నూతన శక్తి నాలో ప్రవేశించి నేనెవర్నో నాకు తెలీకుండ చేసింది. కాళ్ళు తేలిపోతున్నాయి. "నాన్నా!!" అని గావుకేకపెట్టి పడిపోయాను. నా ముఖంమీద నీళ్లు జల్లి "అమ్మా! సుశీ, మాట్లాడమ్మా!" అని నాన్నగారు నాకు స్పృహ వచ్చేటప్పటికి ఎన్నిసార్లు అన్నారో, "ఊ" అన్నాను. నాన్నగారి ముఖము చూశాను. ఆయన ముఖం, శరీరము అంతా వణికిపోతోంది. కొన్ని నిమిషాల వరకు మౌనం. ఎవరూ మాట్లాడలేక పోయాము.

కొంతసేపటికి నాన్నగారు తేరుకుని నా తల నిమురుతూ ఇలా అన్నారు. "అమ్మా! నిన్ను బి. ఏ. వరకు చదివించాను. పైపెచ్చు నీవు కావాలన్నది సభ్యమైనా, అసభ్యమైనా నేనెన్నడూ కాదనలేదు; ఇప్పుడూ కాదనను. ఇద్దరిలో మంచి వాణ్ణి సెలెక్టు చేసికో. నీకు వెంటనే వివాహం చేస్తాను. ఇవ్వాల్టికి ఆలోచించి, రేపు ఉదయం నాకు చెప్పు. నీకు తల్లివైనా తండ్రివైనా నేనే. నీవేమీ దాచవద్దు. "నా కూతురు ఏడిస్తే నేను చూడలేను" అని అంటూంటే నాన్నగారి కంఠంలో నుండి నీరు మీసాల మీదుగా రికాపోయింది. రా హృదయం అంతా వికలమైపోయింది.

× × ×

మిడుతల దండులా ఎన్నో ఆలోచనలు మనస్సును కలవరపెట్టసాగాయి. ఎంత నిగ్రహించుకున్నా ఒక్క ఆలోచనకూడ పూర్తిగా సాగడము లేదు. నాన్నగారు నా మాటలు ఎప్పుడూ కాదనరు. ఇప్పుడూకూడ కాదనరు. అయితే తాను తేల్చుకోలేని సమస్య అయిపోయింది. ఇద్దరిలో ఎవరిని "సెలెక్టు" చేసుకోవాలనేది - శంకర్, శేఖర్ ఇద్దరూస్మృతిపథంలో మెదలసాగారు. అలా ఆలోచిస్తూ వుంటే ఆలోచనలు మరికొంత ముందుకుపోయి ఆలోచించటానికి అవకాశం కలిగింది.

నేను బి. ఏ. పూర్తి చేయగానే నాన్నగారు "అమ్మా! ఇంతవరకు విద్యాభ్యాసం సరిపెట్టుకో. నీవు ఉద్యోగాలు చేయాల్సిన అవసరము లేదు. పైచదువులు చదవాలని అభిలాష మానుకోమ్మా, నీకు తగిన వరుణ్ణి చూసి వివాహం చేస్తే నాకు హృదయపూర్వకమైన మనశ్శాంతి కలుగుతుంది" అన్నారు. వివాహం అనగానే నాకెక్కడలేని సిగ్గు ఆవరించింది. పరిగెత్తుకుపోయి అద్దములో ముఖం చూసుకున్నాను. నా పట్టుకు నాకు సౌందర్యవతిని అనిపించింది. ఆలోచిస్తూ మంచం మీద పండుకున్నాను.

తరువాత పేపర్‌లో "అడ్వర్టయిజ్ మెంట్" చూసి అప్లికేషన్ పెట్టటం, వచ్చిజాయిన్ కమ్మని రిప్లయి రావడం చాలా త్వరగా జరిగిపోయాయి.

నా అపాయింట్ మెంట్ ఆర్డర్ నాన్నకు చూపించాను. "నీకు ఉద్యోగం చేయాల్సినంత అవసరమేమొచ్చిందమ్మా!" అన్నారు. "కాదు నాన్నగారు నాకిక్కడ ఏమీ తోచడంలేదు. భాగ్యనగర్ చూడాలని కోరికవుంది. చాల అందమైన నగరమట కదా నాన్నగారూ కాదనకండి. కొంతకాలం పాటు ఆ నగరములోవుండి ఉద్యోగం చేస్తాను. ఊఁ అనండి నాన్నగారూ" అని గబగబా అనేశాను. ఆయన నా ముఖంలోకి ప్రశాంతంగాచూసి "అమ్మా! నీ కోరిక నేను ఎన్నడూ కాదనదలచుకోలేదు" అన్నారు.

నాన్నగారు నన్ను "ఉమెన్స్ హాస్టలు"లో చేర్పించారు. భాగ్యనగర్ వీధుల్లో నడుస్తూవుంటే నాకెంతో ఆనందమనిపించింది. విశాలమైన వీధులు అందమైన భవనాలు ప్రకృతి సౌందర్యమంతా ప్రోగై ఆ నగరములోనే వుండేమో అనిపించింది.

నేను చేరింది టౌన్ ప్లానింగ్ ఇంజనీర్ ఆఫీసు. అక్కడే నాకు శేఖర్ శంకర్‌లు పరిచయమయ్యారు. నాకు ఎక్కడలేని విషమసమస్య తెచ్చిపెట్టారు. నేను కూర్చునే సీటుకు ప్రక్కగా శేఖర్ ఎదురుగా శంకర్ కూర్చుంటారు. మొదటిసారిగా చూసినప్పుడు వాళ్ళిద్దరు అన్నదమ్ములా కనబడ్డారు. ఇద్దరిదీ నిండైన విగ్రహం చామనచాయ దీర్ఘమైన నాసిక ఎత్తయిన కనుబొమ్మలు. ఇంకొక ప్రత్యేకత యేమంటే వాళ్ళిద్దరూ నవ్వుతూంటే బుగ్గలు సొట్టలు పడేవి. అది నాకు చాల ముచ్చట అనిపించేది. మొదట నాతో మాట్లాడడానికి వాళ్లిద్దరు కొద్దిగా ఝడిసేవారు, "మగవాళ్ళను చూడగానే పులినిచూసినట్లు బెదరిపోయే మనస్తత్వంకల ఆడవాళ్ళ మాదిరిగాదు నేను. అందువల్ల నేనే ఆ అవకాశం కల్గించేదాన్ని.

ఎన్నో విషయాలు మాట్లాడుకునేవాళ్ళ మేము. ప్రతి విషయములో ఇద్దరు అందవేసిన చేతుల్లా ఉండేవారు. ఒకసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆటలపోటీల్లో శేఖర్, శంకర్‌లు సమానంగా "ప్రైజు"లు సంపాయించుకున్నారు. ఇద్దరిలో ఎవరికి నా ఆఫీసుకు రాకపోతే నాకెంతో దిగులనిపించేది. ఆనాడు నాకేమీ తోచేదికాదు. అప్పుడప్పుడూ నామనస్సును కలవరపెట్టటానికి వీళ్ళిద్దరూ ఇక్కడ తటస్థపడ్డారేమోఅనిపించేది. పైపెచ్చు ఇద్దరూకూడ చాల స్నేహంగా ఉండేవాళ్లు. నేను యెప్పుడైనా వాళ్లిద్దర్లో ఎవరిప్రక్కనైనా నిలబడట్టము తటస్థపడితే నాకెంతో హాయి అనిపించేది. నాతో మాట్లాడడానికి ఒకే రకమైన ఆతురత చూపించేవారు వాళ్ళిద్దరు. రాత్రిళ్ళు నాకు నిద్ర పట్టేదికాదు. కానీపు శేఖర్, కానీపు శంకర్ నన్ను కలవరపెట్టి మానసికముగా వినిగించి పోతుండేవాళ్లు. ఎంతోనేపు నిగ్రహించుకుంటేనేగాని నిద్రపట్టేదికాదు. అప్పటికి ఏ ఒంటిగంటో అయ్యేది. మామూలు స్నేహమునకు గాఢమైన ప్రేమగా అపోహపడుతున్నానేమోనని ఎన్నోసార్లు ఆత్మపరిశీలన చేసుకున్నాను. ఇద్దరిలో ఎవరి సాంగత్యం కరువైనా నేను భరించలేనట్లు అనిపించింది నాకు. హృదయము చాల విశాలమైనది. అందులో ఎంతమందికైనా అవకాశం వుంటుంది ప్రవేశించడానికి. కాని ఒక ఒరలో రెండు కత్తులు ఎలా వుంటాయి అనే సమస్య నన్ను పీడించుకునేది.

తరువాత జరిగిన రెండుసంఘటనలు నన్ను మరింత ఆలోచించలేనంత అధోగతికి తీసుకొచ్చాయి.

ఒకసారి నేను శేఖర్ సినిమాకు వెళ్ళాము. ప్రేయసీ ప్రియులు పాటలు పాడుకుంటూ వనవిహారంచేస్తున్నారు. శేఖరూ నేనూ కలసి అలాచేస్తున్నట్లు అనిపించింది నాకు. తరువాత హీరో హీరోయిన్‌తో ఏదో ప్రేమగా, గోముగా ఊర్దూలో చెప్పుకుపోతున్నాడు. నాకుకూడ శేఖర్ ఏదన్నా చెప్తే బావుండుననిపించింది. ఇంతలోనే "సుశీ!" నెమ్మదిగా పిల్చాడు. శేఖరం. "ఊ!" అన్నాను. ఆ శబ్దము హృదయతరంగాలన్నింటినీ దాటుకుని వచ్చినట్లున్నది. జగత్తంతా ప్రేమమయం అనిపిస్తోంది మనస్సుకు శేఖర్ నా చేతులు పట్టుకొని "సుశీ! నిన్ను విడచి నేను ఎన్నడూ ఉండలేను. తప్పని విధిగా నిన్ను వివాహం చేసుకొంటాను. అలా కాని పరిస్థితుల్లో నా జీవితం నిస్సారమై పోతుంది' ఆ బాధ భరించరానిది నీకుద్దేశ్యం మేమిటి సుశీఏమిటీ సుశీ!నన్నుక్షమించి సంకోచించక జవాబివ్వు! అన్నాడు. నాకెక్కడలేని ఆనందమనిపించింది. ఆనందమనే ప్రవాహం నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఆ అవకాశంకొరకే చూస్తున్నాను నేను. ఆనంద ప్రవాహాన్ని దాటి "నేనుకూడ నిన్ను విడచి క్షణంకూడ వుండలేను" అనేమాట పైకువిని వచ్చింది. నేను శేఖర్ ఒడిలో వాలిపోయాను. శంకర్‌ను కాదనలేను. ఆతని ముఖంలో కనపడే గంభీరత ప్రశాంతతను మర్చిపోవడం ఎలా? అదీకాక ఆతనితో తటస్థపడిన సంఘటన ఇప్పటికి కళ్ళకుగట్టినట్టు ప్రత్యక్షంగా కన్పడుతోంది.

ఒకదినం "సుశీ ఇవ్వాళ ఒక ప్రఖ్యాత రచయితకు సన్మానం జరుగుతుంది వస్తావా!" అని అడిగాడు శంకర్.

"మీరు రమ్మన్న తర్వాత రాకపోవడమా!" అన్నాను.

నాకుకూడ ఏమీ తోచడంలేదు. శంకర్‌తోకలసి వెళ్ళాను. సభావేదిక చక్కగా అలంకరించారు. శంకర్ నన్ను కూర్చోమని ఎక్కడకో వెళ్ళిపోయాడు. కాస్సేపటికి సభావేదికపై అమర్చిన కుర్చీల్లో ఒకదాంట్లోకూర్చుని ఉన్నాడు. నాకేమీ పాలుపోవడంలేదు. నన్ను ఇక్కడ కూర్చోమని పోయి అక్కడ కూర్చున్నాడేమిటీ?" అని ఆలోచిందసాగాను. కలెక్టరుగారు అధ్యక్షత వహించారు.

"ఇంతవరకు రచి అనే మారుపేరుతో అభ్యుదయ రచనలు సాగించిన ఈ యువక కిశోరాన్ని నేను అభినందిస్తున్నాను. ఈయన రచనలు ప్రగతి సాధనలకు చాల తోడ్పడ్డాయి. ముఖ్యంగా ఈయన వ్రాసిన నాటకం అఖిల భారత నాటక పోటీలో ప్రథమ బహుమతి పొందడం మన నగరానికి, రాష్ట్రానికి ఎంతో యశస్సును గడించింది. శంకర్ ఇలాగే తన రచనాశక్తితో దేశాభ్యుదయానికి తోడ్పడతారనిఆశిస్తూ ప్రత్యేకంగా నాఅభినందనలుఆయనకుఅందచేస్తూనాఉపన్యాసం ఇంతటితో ముగిస్తున్నానుఅన్నాడు. తరువాతి శంకర్ మెడలోఎన్నో పూలమాలలు అలంకరించబడ్డాయి. నేనెన్నడూ "శంకర్ రచనా సాహిత్యంలో ఇంత అగ్రగణ్యుడు అనుకోలేదు. నా సంతోషాన్ని నేనే నిభాయించుకోలేకపోతున్నాను. ప్రత్యేకంగా నాకు రచయితలంటే ఎంతో అభిమానం. శంకర్‌ని భర్తగా పొందగలిగే అదృష్టం ఎవరికి వచ్చుతుందో!!" ఆమె ఎంత అదృష్టవంతురాలు!! అనిపించింది నాకు. నాలో ఏదో స్వార్థం ఒక విధంగా పరవళ్ళు త్రొక్కుతోంది. శంకర్‌ని ఎలాగైనా నేనే నాభర్తగా పొందగలగాలి. అప్పుడే నా జీవితానికి తృప్తి వుంటుంది అని ఆక్రోశించింది మనస్సు.

"సుశీ, అలా "పబ్లిక్ గార్డెన్" పోదాము రా!" అని చెయ్యి పట్టుకున్నాడు. నా ఒడలుఅంతా పులకరించింది. ఎంతో హాయి అనిపించింది. అలా తన్మయావస్థలోనే "గార్డెన్" కు పోయాము.

రుశే నా చెయ్యి పట్టుకునిఇలా అన్నాడు "సుశీ, చాల దినాల నుండి నీకు ఒక విషయం చెప్దామనుకున్నాను. అది నా హృదయాన్ని ఎన్ని దినాల నుండియో పీడిస్తోంది. నీవు మన్నిస్తే నిన్ను భార్యగా స్వీకరించదలచుకున్నాను. నీ అభిప్రాయం సుశీ?"

"మీ కోరిక కాదనే శక్తి నాలో లేదు శంకర్!" ఎంతో ఆవేశంతో అన్నాను. అప్పటికే బాగా చీకటి పడింది. శంకర్ నన్ను హాస్టల్ వరకు సాగనంపి వెళ్ళిపోయాడు. తర్వాత నాన్నగారు వెంటనే ఇంటికి రమ్మని వ్రాయటం, నేను తెలుపుపెట్టి వెళ్ళటం జరిగింది.

× × ×

నా కథ ఇంతకుముందే తెలిసిన వాళ్ళు, లేక ఇప్పుడు చదివేవాళ్ళు నా ప్రవర్తన పూర్తిగా అసభ్యమైనది, క్షణికావేశాలకు లోనైనది అనవచ్చు. కాని నా హృదయం యథాతథంగా చెప్తున్నాను. సహజత్వాన్ని కాదనలేవు; సహజత్వం అనేది నిరంతర సత్యం. కాని సభ్యత వ్యక్తి వ్యక్తికి మారుతూవుంటుంది. కాని సభ్యత అనే పేరుతో వాస్తవాన్ని కప్పిపుచ్చి ఆత్మవంచన చేసుకునే ధైర్యం నాకు ప్రస్తుతానికి లేదు.

"ఏమాలోచించావమ్మా!" అని అంటూ నాన్నగారు నా గదిలో అడుగు పెట్టారు. నా ఆలోచనా ప్రవాహం ఒక్కసారి చటుక్కున ఆగిపోయింది. "చెప్పమ్మా," ... ఏం చెప్పాలి?, శేఖర్, శంకర్ అనే పదాలుతోటి వరకువచ్చి "నీవు ముందుకు బయటికి పోతావా, లేక నేను పోనా?" అని కొట్లాడుకుంటున్నాయి. తల దిమ్మెక్కిపోయింది.

"అవును తల్లీ. నీవు నిర్ణయించుకునే శక్తి కోల్పోయినట్లనిపిస్తుంది నాకు. ఒక్కొక్కప్పుడు కొన్ని విషయాల్ని మనము నిర్ణయించుకోలేని ఆధోగతిలోకి రావటము జరుగుతుంది" నాన్నగారు చక్కగా అర్థం చేసికున్నారు అనిపించింది.

నాన్నగారు ఇంకాఅంటున్నారు-

"నిర్ణయం చేసికోలేనప్పుడు యుక్తిగా సమస్యల్ని పరిష్కరించుకుంటారు కొంతమంది. స్త్రీ సౌందర్యాన్ని మాత్రమే పురుషుడు కాంక్షించితే, ఆతని ప్రేమ కూడ సౌందర్యముతోపాటు పరిణామం చెందటానికి అవకాశం వుంది. అలాగే ధనం విషయంలోకూడ అంతే. అందుచేత స్త్రీ పురుషులు ప్రేమించుకునేప్పుడు ప్రతిఫలాపేక్ష లేనిదై వుండకుండ వుండటమే శ్రేయస్కరం. అలా అయినప్పుడు వారి జీవితము నిరంతరం సంతోషదాయకము అవుతుంది. అలా కానప్పుడు దుఃఖపడాల్సివస్తుంది. కాబట్టి ఎవరి ప్రేమ ఉత్కృష్టమైనదో ఆలోచించి నిర్ణయించుకోమ్మా" అని ముగించారు.

నాన్నగారు మాట్లాడుతున్నంతసేపు నేను శేఖర్, శంకర్‌లనుగూర్చి ఆలోచిస్తూనే వున్నాను. వెంటనే శంకర్ హృదయంలో కదిలాడు! అతడు సన్మానాలు, గౌరవాలు అందుకోవడము, కలెక్టరుగారు ప్రత్యేకించి అభినందించడం స్వప్నంలో కనపడినట్లు కనపడుతున్నాయి. అంత ప్రఖ్యాత రచయితకు అర్థాంగి కాగల అదృష్టము అందరికీ వుంటుందా!! అనిపించింది మనస్సు.

"నాన్నా! నేను శంకర్‌ని..." మధ్యలోనే ఆగిపోయింది కంఠం.

"అమ్మా! నీ నిర్ణయం అసమంజసముగా వుండదని నేను అనను. కాని నాకు మాత్రము శేఖర్ నీకు అన్నివిధాలా యోగ్యుడని అనిపిస్తున్నది. ఎందుకంటే, రచయిత ఎంతోమంది హృదయాల్లోనికి చొచ్చుకుపోవటానికి అవకాశముంది. అది అతని ప్రతిభవల్ల అనుకుంటాను. అతనికికూడ ఎప్పటికప్పుడు నూతన పరిచయాలు కల్గుతూ వుండటానికి అవకాశం వుంది. అదికాక, నా దృష్టి ప్రకారము రచయిత ఎప్పుడూ గుంభనముగా వుంటాడు. అర్థం చేసికోడానికి కొంత శ్రమ తీసికోవాల్సివస్తుంది.అందుచేత రచయితకు ఒక వ్యక్తికి తన ఆలోచన యావత్తూ కేంద్రీకరించటానికి అవకాశాలు చాల తక్కువ వున్నాయి. సామాన్యుల విషయము నేను నీకు చెప్పాల్సిన అవసరం లేదనుకుంటాను. రచయితను గూర్చి ఇది నా అభిప్రాయం మాత్రమే. కాని నీ నిర్ణయం నేను కాదనను" చరచరా చదవుకుంటూ వెళ్లిపోయారు.

నాన్నగారు వెళ్లింతర్వాత నాకు తలపోటు ప్రారంభమయింది. కొద్దిగా జ్వరం వచ్చినట్లుంది. హాస్పిటల్‌కి పోదామని బయటకు వచ్చి రిక్షా ఎక్కాను.

రిక్షావాడు చాల వేగంగా పోతున్నాడు. నా ఆలోచనలుకూడ క్రమం లేకుండ అంతకంటే వేగంగా పోతున్నాయి. అందుకని నాణ్ణి ఏమీ అనలేదు. ఇంతలో పెద్ద చప్పుడైంది. "ఏమిటీ?!" అనుకునేటంతలో మా రిక్షా ఇంకొక రిక్షాను గుద్దుకోవడం, అంతవరకే నాకు జ్ఞప్తి వున్నది.

తర్వాత నా గదిలో నాన్నగారు, డాక్టరుగారు, సీత ఉన్నారు. ఎంతో ఆతురతగా నా కళ్ళలోకి చూస్తూవున్నారు. సీత నా స్నేహితురాలు ఒకేచోట చదివాము. ఒకే చోట పెరిగాము. శేఖర్, శంకర్‌ల విషయము సీతకు ఎప్పటికప్పుడు నేను తెలియజేస్తూనేఉండేదాన్ని.

"డాక్టర్! నా కూతుర్ని నాకు దక్కేలా చేయండి. మీకు జీవితాంతము ఋణపడివుంటాను. మిమ్మల్ని ప్రాధేయపడుతున్నాను" అంటూ నాన్న డాక్టర్ చేతులు పట్టుకోవడము మసక వెలుతురులో కనపడినట్లుంది నాకు.

"కంగారుపడకండి. ప్రాణానికైతే ముప్పులేదుకాని, ఎడమ కాలికి మాత్రం బలమైన గాయం తగిలింది ఎక్స్‌రే ఫలితాలు తెలిసేంతవరకు ఈ విషయం నిర్ధారణగా ఏమీ చెప్పలేను" అన్నాడు డాక్టరు.

మాటలు ఎక్కడో స్వప్నంలో వినబడినట్లు వుంటుంది నాకు ఒళ్ళంతా నీరసంగా వుంది. శరీరంలో ఏభాగాన్ని కూడ కదల్పలేకపోతున్నాను. "నాకు కాలు తీసేసినట్లు శేఖర్, శంకర్‌లు ఎంత పిల్చినా దగ్గరకు రాకుండా దూరంగా పోతున్నట్లు అనిపించింది నాకు. భోరున ఏడ్వాలనిపించింది. కాని శక్తిలేకపోయింది. కన్నీరు మాత్రం ఏకధారగా ఎంత కారిపోయిందో నాకు తెలియదు.

తర్వాత రెండు దినాలకు సీత నా దగ్గరకు వస్తూనే "సుశీ! శేఖర్ వచ్చాడు. బయట వరండాలో వున్నాడు" అంది. నాకు నమ్మకం కలగలేదు. ఎగతాళిగా అంటుందేమోనని "ఏమిటీ! నువ్వనేది శేఖర్ రావడమేమిటీ నీవు చెప్పేది నాకేమీ అర్థం కావడంలేదు" అన్నాను. వాస్తవానికి నాకు శేఖర్ కాని, శంకర్ గాని ఆ పరిస్థితుల్లో నన్ను చూడటం నా కిష్టంలేదు. నేను ప్రమాదమైన స్థితిలో వున్నాను. కాలు తీసేయాల్సి వస్తుందేమోనని అంటున్నాడు. వాళ్ళు ఈ పరిస్థితుల్లో నా దుస్థితిని ఏవగించుకుంటారేమోనని నా అభిప్రాయం.

"క్షమించు సుశీ! నీస్థితిచూసి నాకు చాల జాలివేసింది. కనీసం నీ పరిస్థితిని తెలియజేస్తే మంచిదని నేను నీ అనుమతిలేకుండా మీనాకార్ని హైదరాబాదు పంపించాను శేఖర్ శంకర్‌లకొరకు. శంకర్ పరిస్థితంతా, విని "నీవు వెళ్ళు నేను వస్తున్నా?" అన్నాట్ట మీ నాకరుతో. ఇదా శేఖరేమో నాకరుతోపాటే వచ్చాడు అంది సీత.

నాగది గుమ్మం బయట శేఖర్ కరంతో డాక్టరుతో మాట్లాడ్డం స్పష్టముగా వినబడుతోంది.

"డాక్టరు కాలు ఎప్పటికి వయమవుతుందంటారు? సుశీ వెంటనే ఆరోగ్యం పొందేట్టు చూడండి" అని ప్రాధేయపడుతూ అడుగుతున్నాడు. "కాలు తీసేయాల్సిన అవుసరం వస్తుందని నేను అనుకోను-ఐనా ఏమినిర్ధారణగా చెప్పలేను" అంటూ డాక్టర్ వెళ్ళిపోతున్న చప్పుడు వినబడింది.

సుశీ! నీకుఆరోగ్యం కుదుటపడేంతవరకు నీ దగ్గరే వుంటాను నిన్ను విడచి నేను వుండలేను" అని నాగదిలోకి చకచకావచ్చి శేఖర్ ఆవేశంగా అన్నాడు. శేఖర్ వెనుకే మా నాన్న కూడ వచ్చాడు. "అమ్మా! ఇప్పటివరకు నన్ను వేధించుకునే సమస్య ఒకటి విడిపోయింది" అని జయసూచకంగా అన్నాడు. నాకు కొద్దిగా అర్థమైంది. శేఖర్‌కు అర్థం కాలేదు. మా నాన్న అన్నదిఆతను వినిపించుకున్నట్లులేదు. నెమ్మదిగా నా చేతులు తన చేతుల్లోకి తీసికొన్నాడు. ఇది గమనించి మా నాన్న బయటకు వెళ్లిపోయాడు.

సంఘర్షణ

(4వ పేజీ తరువాయి)

యించు కున్నాడు. సమయ మౌనన్నమైనందుకు చాలా సంతోషించాడు.

తెల్లవారి రాజదర్బారులో జగన్నాథుడు సన్మానించబడి ఉన్నతాసన మలంకరించి యున్నాడు. పాజహాం వినయముతో "పండితరాజా! మీరువా కూతురును విద్వాంసురాలుగా తయారు చేశారు. ప్రతిఫలముగా నా ధనాగారాన్ని నిన్నా తక్కువే. మీరు మీ యిష్టం వచ్చిన కోరికను కోరండి. మిమ్ములను ఆస్థాన పండితునిగాకూడా చేసుకుంటాను' సందేహించకండి" అని ప్రార్థించాడు.

జగన్నాథుడు సాలోచనగా పైకి చూచాడు. మేడపైన పరదా వెనుక నుండి తొంగిచూస్తున్న లవంగి కనిపించింది. ఒక్కక్షణం వీరిద్దరి కన్నులు కలిసి, మూగగా సందేశాన్ని అందించుకున్నాయి. జగన్నాథుడు ధైర్యంగా మహారాజు నుద్దేశించి, "మహారాజా! లవంగినే నాదాన్నిగా చేయండి" అని, అన్నాడు. సభంతా ఆశ్చర్య సంభ్రమాలతో స్థంభించి పోయింది. మహారాజు ఆశ్చర్యంగా "పండిత రాజా! మీరు బ్రాహ్మణులు, మేము ముస్లిములము మనకిసంబంధ మెలాకలుస్తుంది" అని, అన్నాడు.

జగన్నాథు డుత్సాహంతో "మహారాజా! నేడు మనదేశం స్వతంత్రంగా, సర్వసమృద్ధంగా మనగలగా లంటే, ప్రాచీన మూఢ భావాన్నుండి మనను మళ్ళించు కోవాలి. సమాజంలో నూతన చైతన్యం రావాలి. మూఢ నమ్మకం గల ప్రాచీనం పోవాలి. ఒకశేష బ్రాహ్మణుడు మా రాజు యవనుడు నేనెందుకు సహాయం చేయాలి. లేదా, మనం యవనులం బ్రాహ్మణుల కెందుకు సహాయం చేయాలి. అనే భావాలు మనలో కలిగినన్నాడు రాష్ట్రోత్థానానికి బదులు భక్షణ నిభమౌతుంది' మనలో ఐక్యత అత్యవసరం. ఒకే సూత్రాన్నవలంబించి నడుచుకునే ధైర్య సాహసాలు పెంపొందించు కోవాలంటే, జాతి వాదాన్ని విడనాడాలి. అప్పుడు బ్రాహ్మణుడు గానీ, యవనుడు గానీ, ఒకరొకరు పరస్పరం అర్థంచేసుకొని, జీవించుటకు వలను పడుతుంది. మారైతేనో, పరస్పరం ప్రేమించుకొన్న నవసమాగమము గానీ, ప్రాచీన భేద భావాలకూడలి కాదుగదా! మనమంతా కలిసి, దేశ క్షేమానికి పుచారులు వేద్దాం" అని, సభికులంతా ఆశ్చర్య, సంభ్రమాలతో చూచునట్లుగా గంభీరంగా పలికాడు.

జనత ఒకేసారి ఒక వ్యక్తిని గౌరవించదు. ఆ వ్యక్తికి విరోధులుకూడా ఉంటారు. కాని, ఆ వ్యక్తి యొక్క విద్వత్తును, హృదయాన్ని అర్థం చేసుకున్నాక, అనుకోకుండానే ఆ వ్యక్తిని జనత గౌరవిస్తుంది. ఆ దర్బారులో "పండితరాజుకు జయ" మను నినాదము ప్రతిధ్వనించింది. లవంగి అర్హుడైన వరుణ్ణి ఎంచుకున్నందుకు ఎంతగానో గర్వించింది.

మహారాజు వినయంగా "పండిత రాజా! మీరు నాకు అల్లుడౌతారని కలలోకూడా అనుకోలేదు. లవంగిని తమ స్వాధీనం చేయడానికి నేనెంతగానో ఆనందిస్తున్నాను" అని అన్నాడు.

దర్బారులో మరొకమారు "మహారాజుకు జయ" మను నినాదము మార్మ్రోగింది. లవంగి ఆనంద బాష్పాల్ని రాల్చింది. హృదయం ఆనంద డోలికల్లో ఊగింది. మరొకమారు పండిత రాజు దృష్టి మేడపైని లవంగి వైపు వెళ్ళింది. ఇద్దరి చూపులు కలుసుకొని దోబూచులాడుకున్నాయి.

లవంగితో పండితరాజు వివాహం నిశ్చయమైంది. ఒకనాటి శుభముహూర్తాన వివాహం జయప్రదంగా ముగిసింది. మొదట జగన్నాథునికి సమకాలికులైన పండితులు ఇతని విద్వత్తును చూచి, చాలా తర్వ్యగా ఉండేవారు. ఈ నూతన ఘట్టం ద్వారా వారికి పగసాధించటానికి అమూల్యమైన అవకాశం చిక్కింది. ఇంకేం నాలుగువైపులా జగన్నాథుని విమర్శిస్తూ, ఛీ, థూ, అన్నది పండిత సమాజం.

జగన్నాథుడు లవంగితో కాశికి వెళ్ళిపోయాడు కాశీ మొదలే పండిత మండలికి పుట్టినిల్లు. ఈ విషయాన్ని విని, పండిత సమాజము జగన్నాథుని వెలి వేసింది. జగన్నాథుడు లోకులను ప్రాచీన మూఢ వాదాన్ని విడిచి, నవచైతన్యంతో సమాజాన్ని నూతనంగా నిర్మించాలని, ఎన్నో విధాలా బోధించాడు. కాని, ఫలితం శూన్యం. వారు జాతి వాదంతో అంధులుగా ఉన్నారు. వారిలో భ్రష్టాచారంతో భ్రష్టులుగూడా ఉండవచ్చు. తమ తప్పును ఎవరూ గుర్తించరుగాని, ఇతరుల తప్పును పట్టటానికి అందరూ సిద్ధంగానే ఉంటారు.

పండితరాజు హృదయం రోజూ, వీరి కయ్యాలతో బాధనొందింది. లవంగి తనమూలంగానే పండితరాజు కష్టాల పాలౌతున్నాడని, చాలా బాధపడింది.

లవంగి ఊరుకోలేక, ఒక రోజు జగన్నాథునితో "నేను నా తండ్రి దగ్గరికి వెళ్ళిపోతాను. మీరు సుఖంగా ఉండండి. మీసుఖమేనాకుకావాల్సింది. అందులోనే నాకుకూడా సుఖముంది." అని, ప్రేమ పూర్వకంగా అంది.

జగన్నాథుడు సానుభావంగా విని. "మనము ఇందుకొరకేకదా వివాహం చేసుకున్నది! పవిత్రప్రేమను నిరసించే వాళ్ళు ఎప్పుడూ ఉంటూనే ఉంటారు. ఈ మాత్రానికే భయపడి వెళ్ళిపోతే, ఇంకెక్కడా తలలెత్తుకొని తిరుగలేము సమాజములో ఘర్షణ పడితేనే దాని పరిణామము బయటపడుతుంది. కాని, త్యాగంవల్ల కాదు. సమాజమును ఎదిరిస్తే, ముంచుకుపోయేదేముంది? మనం సత్యమార్గ వర్తనులమై, నిశ్చలులమై ఉంటే, మనకెవ్వడూ ఏమీ చెయ్యలేడు. ఇంకెప్పుడూ ఇలాంటి మాటలు మాట్లాడకు"మని మందలించాడు లవంగిని.

లవంగి మారు పలుకలేదు. సమాజంతో ఘర్షణ జరుగుతూనేఉంది ఎవడువచ్చి, నీవుచేసినపని ధర్మ, జాతులకు విరుద్ధమని ప్రశ్నించినా, సావధానంగా ఓర్పుతో సమాధానం చెబుతూనే ఉన్నాడు. కాని పరిణామం మాత్రం బయట పడటం లేదు.

అదే రోజుల్లో కాశీలో

శ్రీనాథభారతము

కాశీఖండము (6)

బి. ఎన్. శాస్త్రి

శ్రీనాథుడు కావ్యేతివృత్త కథన సందర్భమున నీతిని బోధించును. మానవుల హృదయ ప్రవర్తనములో పరివర్తనము గల్గించి వారిని సన్మార్గావలంబులుగ జేయుటకు ఆయా పాత్రల ప్రకృతిని తదనుగుణముగా పోషించాడు. నాల్గవయాశ్వాసమున,

వింధ్యాటవిలో బింగళాక్షుడనబోయ దుష్ట సత్త్వములను మాత్రమే హింసించి జీవించువాడు. అతడు,

విశ్వసించిన నీరు ద్రావినను నిద్ర
పోయినను జూలుకొన్నను బొర్లుచున్న
దెవులువడ్డను గుందిన ధృతిపడినను
జంపదనుకంపనెట్టి హింసంబునైన. (4-60)

ఆతడార్తులను యాత్రికులను-అనాథులను ఆదరించు బుద్ధిగలవాడై

సీ॥ ఫలమూలముల శాక పత్రాళినంబుల
దధిపయఃక్షీ ద్రాజ్యతక్రములను
శిశిరాంబువుల దృప్తిసేయ సంబడమిచ్చు
బాదరక్షులు జాతపత్రములును
దాళవృంతములు వస్త్రములు గోర్పడుములు
నొసగు రోగార్తుల నుపచరించు
దస్కరబాధ నొందక యుండ నెడవన
యటవీ స్థలంబుననుపు బెట్టు.

గీ॥ దీర్థములు పోవువారికి దివసదివస
మటు విశేషించి కాశికి నరుగునట్టి
పుణ్యులకుజేయు సత్కారములు (4-61)

ఆతడు చేయు సత్కారములకు సంతసించి వారాతని దీవించి పోవుచుందురు. ఒకనాడాతని పినతండ్రి కుమారుడు దారకుడు దొంగల మూకతోగలిసి బాటసారులను దోచుకొనెను. బాటసారుల మొఱవిని "వెఱవకు డేనుగలుగ మీకు భయంబేల"యని బింగళాక్షుడు వారిని విడిపించుటకై పోరుచుండెను.

ఇట్లు పోరుచు-"నిశిత శరశత ఖచిత సకల శరీరుండై ఏడువెరిగిన బందంబున వీరశయనంబున శయనింపి, విగతప్రాణుండై పరోపకార పుణ్యానురూప ఫలంబున దిగీశ్వరత్వంబు నొంది నిర్వృతియయ్యె" ఇందు పేటయందలి ధర్మము, పరోపకారము-దానివలన కల్గు ఫలితములు దెల్పినాడు.

భావమును చమత్కరించి చెప్పుట శ్రీనాథ మహాకవికి వేడుక.

తృతీయాశ్వాసమున సప్తపురీ ప్రశంసపట్టున
కటకట కాశికాపురి నొకానొక నిద్దురగన్నుమోడ్చి య
ప్పట గనువిచ్చిచూచి కుడిభాగము గన్గొని చోద్యమందు దా
పటి దెసజూచి యచ్చెరువు పాటుపహించు మనస్సరోజ సం
పుటమున నాడులాగు మగపోడిమియుంగల జంతు సంతతుల్. (3-99)

కాశీపట్టణమున మృతిజెందిన వారికర్థనారీశ్వరత్వము సిద్ధించును. కాశియందు జంతు సంతతులు నిదురలో కన్నుమూసి-తెఱచి తమ శరీరములో నొక ప్రక్క ఆడులాగునను-రెండవ భాగము మగపోడిమిగను ఉండుటను చూచుకొని యాశ్చర్య పడుచుండును.

ఏడవ యాశ్వాసమున దక్షేశ్వరలింగ ప్రాదుర్భావమున-దధీచియను బ్రహ్మర్షి దక్షయజ్ఞమునకై అతిథులుగా వచ్చిన యింద్రాదులను గోపించి

గీ॥ ఏమి గుడువంగవచ్చి వారిండ్లు విడిచి
హరుని వెలివెట్టినట్టి యాయాగమునకు
బంచ వదనునికను జేవుతెంచెనేని
తత్క్షణంబున తమయాండ్రతాళ్ళు దెగవ (7-60)

ఏమి గుడువంగవచ్చి వారనుటలో అవ్యక్తమైన నింద గోచరించును. తమ యాండ్రతాళ్ళు దెగవ యనుటలో-రాబోవు బీభత్స దృశ్యము-దక్షాధ్వరధ్వంస దృశ్యము-తెలియును.

పంచమాశ్వాసమునగల కళావతి కథ-కరుణ రసభరితమైనది.

కాశీనగరమున హరిస్వామియను విప్రునకు రూపలేఖా విలాసములం ద్రిభువనంబులయందునుం బొగడదగిన సుశీలయను కూతురు గలదు. ఆమె బాల్యమునుండి భక్తిపరురాలై

బల బల వేగ ఱేపకడ బంకజదీర్ఘిక దానమాడి సె
చ్చెలులును దాను నిందుముఖి శేష విభూషణు బూజసేయ ని
చ్చలు దెలికన్నులున్ మొలక చన్నులు బొమ్మలమీద ప్రాలు కుం
తలములు జాచి పారులు మనంబుల నువ్విళ్ళూరుచుండగన్ (5_144)

లలన సౌత్కరించిన లక్ష్మివోలె
గంకణములతో మణినూడిగములు రాయ
విశ్వనాథుని కల్యాణ వేళయందు
ప్రుగ్గుపెట్టంగ మోహించు ముజ్జగంబు. (5-145)

ఈశ్వరునిట్లు పూజించుచుండు నాకన్యకామణి, తన యింటిముంగిట ఒకనాటి వెన్నెలరేయి చంద్రికాపాందు తల్పంబున నిద్రించియుండ విద్యాధరుడొకడు రూపలావణ్య మోహితుండై నిద్రాభంగంబుగాకుండ నా సుశీలను గగన మార్గంబున మలయపర్వతమునకు గొనిపోవుచుండ దుర్మదాంధుడైన రక్కసుడు విద్యుజ్జాలియనువాడామెచక్కదనము జూచి మోహించి పట్టుకొనుటకై వచ్చిన విద్యాధరుడాలతాంగి నొకచోటెట్టి దైత్యునితోదలపడెను. యుద్ధమునం దిరువురును మరణించిరి. అందు

ప్రాణ నిర్యాణవేళ విద్యాధరుండు
గ్రుడ్లు తిరుగంగబడి విప్రకులజ జూచి
కట కటా నిన్ను.....ననుచు గద్గదిక దనర
మాట నాల్కన యుండంగ మరణమయ్యె. (5-154)

అప్పుడానుశీల విద్యాధరుని వీక్షించుచు నిజాంతర్గతంబున.

(ఇంకా ఉంది)

సాహిత్య పరిచయం:

పులిట్జర్ బహుమతి పొందిన నవల టుకిల్ ఏమాకింగ్‌బర్డ్

"ఇమిటేషను పక్షిని చంపడం పాపం. అది ఎవరికీ హాని చేయదు, పైగా దాని కూత సంగీతంలాగ ఉంటుంది" అని అటికస్ ఫించ్ తన పిల్లలకు బోధిస్తాడు.

1961 సంవత్సరానికి పులిట్జర్ బహుమానం పొందిన ఒక నవలలోని సంగతి ఇది. విజ్ఞాన ధనుడైన అటికస్ ఎంత సున్నిత మనస్కుడో పై మాటలే నిదర్శనం. అయితే, తల్లిలేని తన ఇద్దరు పిల్లలకు సమస్తమూ బోధించలేక పోతాడు.

ఈ నవల పేరు "టుకిల్ ఏ మాకింగ్ బర్డ్", అంటే "మాకింగ్ పక్షిని చంపడం-" అని అర్థం. ఇది ఏ పక్షిలాగ కావాలంటే దానిలాగ కూయడంలో అసాధారణ ప్రజ్ఞగలది.

ఈ నవలలో అటికస్ పెద్దకుమార్తె అయిన జీన్ లూయిస్, పన్నెండేళ్ళ వయస్సు గల ఆమె తమ్ముడు కొన్ని సంగతులను స్వయంగా కనిపెట్ట వలసి ఉంటుంది. ఇటువంటివన్నీ గుర్తెత్తి మిస్ హార్పర్ లీ రచించిన ఈ చుట్ట మొదటి నవల పులిట్జర్ బహుమానం రాక ముందునుంచి కూడా విరివిగా అమ్ముడు పోతున్నది.

ఈ అపురూప నవలలోని కథ యావత్తు కూడా అలబామా రాష్ట్రంలోని ఒక పట్టణంలో జరిగినట్టు మిస్ లీ రచించింది. నిజానికి, ఆమె సొంత వూరు మన్రోవిల్‌లో జరిగిఉండవచ్చు. కాని, మేకూంబ్ అనే ఊరు పేరు కల్పించి, దానికి ఈ కథను రూపొందించింది.

అమెరికాలో 1930 సరిమిలా వచ్చిన ఆర్థిక మాంద్యం దేశం మీద పిడుగులాగ పడింది. ముఖ్యంగా ఈ దక్షిణాది పట్టణ వాసులు చాలా బాధ పడ్డారు. డబ్బు ఇబ్బందులు తెలవని పిల్లలకు ఇదొక కొంత ప్రపంచం. ప్రక్క ఇంట్లో వెనుకభాగం ఉండనీ, బూరాడ్లీ అనేవాడు మతిచెడి రాక్షసిలాగ అయిపోయాడనీ, వాళ్ళ ఆందోళనలు వాళ్ళ కుంటాయి. కాని, అటికస్ ఫించ్ పిల్లలు అలాగకాక ఈ ప్రపంచం గురించి లోలెడు నేర్చుకొన్నారు. అతడు గొప్ప లాయరు. ఒక నీగ్రో మీద నేరమారోపించి కోర్టులో కేసుపెట్టగా, అతడి తరపున అటికస్ కోర్టులో వాదించడానికి ఏర్పాటయాడు. అటికస్ కుమార్తె జీన్ లూయిస్ (స్కౌట్ అని ముద్దు పేరు) ఎలాగో కోర్టు హాలులోకివెళ్ళి సాక్ష్య సంపన్నాలన్నీ విన్నది.

రచయిత్రి హార్పర్ లీ ఈ నవలలో అద్భుతంగా రచించినఘట్టాలు చదువుతూంటే మార్క్ ట్వేన్ గుర్తుకొస్తాడు. ఆయనలో ఉన్న శక్తికి మిస్ హార్పర్‌లో కనిపిస్తుంది. ఎలాగంటే, చుట్టు ప్రక్కల జనం చేప్పుకొనే పిట్ట కథలన్నింటినీ చేర్చి ఆమె అద్భుతంగా పూల మాలలాగ గుచ్చుతుంది. పిల్లల పరిభాష, దక్షిణాది యాస, కాస్త చదువు సంధ్యలున్న వారి భాషా ప్రయోగాలు మొదలైన వాటితో ఈ నవల రసవత్తరంగా పోషించబడింది. నవలలోని పాత్రలు ప్రపంచంలో ఏ ప్రాంతంలోని వారైనా కావచ్చునన్నంత గొప్పగా వాటిని చిత్రించింది

ద్వేషాన్ని, చారిత్ర్యాన్ని, కలతల్ని మాత్రమేకాక, సహన ఉదార స్వభావాలను గురించి కూడా చక్కగా వర్ణించింది ఆమె. అయితే, ఈ వర్ణనలు చేయడం కోసమని ఆమె ఆశయాలు కారణంగా పెట్టుకోలేదు. చాలా మందిలో ఉన్న ప్రధాన లోపాన్ని చెప్పవలసిన సందర్భాలలో మాత్రం ఆశయాల ప్రసక్తి తెచ్చింది. ఏ సమస్యలను గురించి ఆమె దీర్ఘంగా చర్చించక వాటిని ఉదాహరించి వదిలేసింది. పాఠకుడు ఆ సమస్యల మీద తన సొంత అభిప్రాయాలకు రావచ్చు. ఒకటి మాత్రం తప్పదు. అటికస్ తన కుమార్తెకు చెప్పిన సిద్ధాంతాన్ని మరచిపోడానికి వీలుకాదు. అదేమిటంటే:

"ఒక మనిషిని అర్థం చేసుకోవాలంటే నిజానికి అతడి కళ్ళతోనే ప్రపంచాన్ని చూడాలి ..అతడి మనస్సులోకి దూరి చూస్తేతప్ప వానిని అర్థం చేసుకోలేము."

మిస్ హార్పర్ లీ వయస్సు సుమారు 35 సంవత్సరాలు. ఆమె ఇంత గొప్ప నవల రచించడానికి ఆ సామర్థ్యం అమాంతంగా వచ్చినటు వంటిదికాదు. ఆమె తన ఏడవ ఏటినుంచీ ఏదో ఒకటి వ్రాస్తూ చించివేస్తూనే వుందట. చిరకాలంగా శ్రమకమారుల కోర్కి రచనలు చేస్తూనే ఉన్నది.

అమెరికా అంతర్యుద్ధ కాలంలో ఆన్నాధ్రువుడైన రాబర్టు ఇ. లీకి ఆమె దూరపు బంధువు. అలబామా యూనివర్శిటీలో న్యాయ శాస్త్రం చదివింది. రచయితలు న్యాయ శాస్త్రం చదవడం మంచిదంటుంది. అయితే, డిగ్రీ పొందకుండానే చదువు మానేసి, న్యూయార్కుకు వెళ్ళి విమానాల కంపెనీలో రిజర్వేషన్ ఏజంటుగా పని చేసింది. ప్రత్యేకంగా కావాలని ఈ ఉద్యోగంలో చేరానంటుంది. ఎందుకంటే ఈ ఉద్యోగంలో వ్రాతపని ఏమీ ఉండదు. కనీసం ఉత్తరం ముక్కయినా వ్రాయ నవసరం లేదు.

వ్రాతపని ఉండే ఉద్యోగంలో ఉంటే, రాత్రి ఇంటికి వచ్చి నాలుగు గంటలసేపు నవలా రచనలోపడి ఉండగలిగేది కాదు.

చివరకి ఆమె రచించిన వాటిని - రెండు వ్యాసాలు, మూడు చిన్న కథలు-ఒక సాహిత్య వేత్తకు చూపించింది. ఆయనకు వాటిలో ఒక కథ నచ్చింది. దానినే ఆమె దరిమిలా ఈ నవలలోకి మార్చింది. ఆ కథను పెద్దది చేసి పుస్తకంగా రచించవలసిందని ఆయనే చెప్పాడు.

ఈ నవల ప్రచురణ అయిన తరువాత అనేకమంది దానిని మెచ్చుకొన్నారు. లిటరరీ గిల్డువారు, బ్రిటిష్ బుక్ సొసైటీవారు ఈ నవలను ఎన్నుకొని తమ పాఠకులకు సప్లయి చేశారు. రీడర్స్ డైజెస్టు పత్రికవారు దీనిని క్లుప్తీకరించి ప్రచురించారు. బుక్ ఆఫ్ ది మంత్ క్లబ్‌వారు తీసుకొన్నారు.

ఈ హాస్య రస రచయిత్రి మరొక నవల రచిస్తుందా అని అడుగుతారేమో, "అవును, మరొకటి రచించాలనే ఆలోచిస్తున్నా" అంటుందామె. ఆ గ్రంథంలో కూడా అమెరికా దక్షిణాది వాతావరణమే ఉంటుంది. ఎందుకంటే ఆమె దక్షిణాది వనిత. "భాషుకులకు దానిని మించింది లేదు. అక్కడి ప్రజలది మామూలు జీవితం కాదు. వారు సొంత వ్యక్తిత్వాన్ని వృద్ధి చేసుకోడానికి తగిన వ్యవధి అవకాశం" అంటుందామె.

ఈ నవల ప్రస్తుత సంవత్సరంలో వెలువడిన గొప్ప పుస్తకాలలో ఒకటి.

వైద్య వంశములు

(5వ పేజీ తరువాయి)

యందును ప్రసిద్ధిపొందిన ప్రజలకు వైద్య సహాయమును, ప్రాణరక్షణమును చేయుచుండిన వనుటకు సందేహము లేదు. కాని అట్టివ్యక్తుల యొక్కయు, వంశముల యొక్కయు, సంపూర్ణ వివరము, చరిత్ర, సులభముగ లభించుటలేదు. అట్టి వైద్యచారిత్రిక సామగ్రిని సాధించుటయు, సమకూర్చుటయు ఈ శాఖ యొక్క ముఖ్య లక్ష్యము. కావున మాకుపలభ్యములైన కొద్ది చారిత్రిక వివరములను ప్రచురించి, ఇతర వైద్యాభిమానుల యొక్కయు, పాఠకుల యొక్కయు సహకారమును కోరుటయే ఈ వ్యాసరచన యొక్క ముఖ్యమైన ఉద్దేశము.

జీవిత సమస్యలు

శ్రీ వాడపల్లి మురహరిరావు

వేళ్ళు లోతుగాలేని చెట్లు పెద్ద గాలికి ఎట్లు పడిపోవునో అందరు ఎరిగినదే! ఆర్థిక మధ్య తరగతి ప్రజలు ఆర్థిక, సాంఘిక సమాజిక రంగములో త్రొక్కుకొని విరిగిపోవు చున్నారు. దిన దినము పెరిగిపోవుచున్న కుటుంబ ఖర్చులు ఎంత వారిని తల్లక్రిందులు చేయుచున్నవి. అంధకార బంధురమై దారి కనబడక కారుమబ్బుల వలె అడ్డగించిన నిరుద్యోగ సమస్య నానాటికి కుటుంబములను కబళించుచున్నది. ఎంత చదివినను ఏదో లోటు ఉండని విద్యార్థి ఉండడు. ఫస్టు క్లాసు రాలేదని ఒక సాకు క్రింద ఈనాడు ప్యాసు అయిన విద్యార్థులను నెట్టివేయుట జరుగుచున్నది. ఒక ప్రక్క ఈ విద్యా సమస్యలే తీవ్రరూపము దాల్చుచున్నవి. బజారులో రోజు, రోజుకు పెరిగి పోవుచున్న జీవితావసరవస్తువుల ధరలు మానవులను విభ్రాంతి చేయుచున్నవి. పరిపూర్ణ పోషక ఆహారము కావలయునని తెలియని వారులేరు. నూటికి ఒక్కరికికూడా సంపూర్ణ ఆహారము దొరుకుటకు వీలులేదు. రొట్టె దొరకని యడల కేక్ తినగూడదా, మజ్జిగ లేని యడల పాలు త్రాగకూడదా! కూరలు అందుబాటులో లేని యడల పండ్లు తినకూడదా అని చెప్పే పెద్దలు చాలా మంది కలరు. లెక్కలు చూడగా నూటికి తొంబది మందికి తమకువచ్చు వరుమాణములో సగము పైగా ఆహారమునకే ఖర్చు పెట్టమని యున్నది. మన వీదదేశములోసామాన్యనకుపచ్చు వరుమాణములో అధిక భాగము ఆహారమునకే ఖర్చుపెట్ట వలసి వస్తుంది. ఇక నివశించుటకు ఇల్లు దొరుకుటయే కష్టము. విద్యా, వైద్య సౌకర్యములు అందుబాటులో లేవని చెప్పవచ్చును. డాక్టరు దొరికినా వారి సలహా ప్రకారము మందులు సామాన్యులు కొనలేరు. ఇంతలో పెళ్ళిళ్ళ సమస్య తప్పనిది అవుచున్నది. పెళ్ళి చేయవలసిన బాధ్యత తల్లి దండ్రుల మీద యున్నది. వరకట్నములు వద్దని బిల్లు శాసనరీత్యా కనబడుచున్నా, ఆచరణ మాత్రము శూన్యము. బహుళీకృతమైన ఈ సమస్యలు చాలా పెరిగి గొప్పవై మధ్య తరగతి మానవులను తినివేయు చున్నది. ఈదుస్థితికి కారణములు అనేకములు కలవు. ఇంతలో అఖండ భారతభూమి దేశ రక్షణ సమస్యలో నిమగ్నమై సైన్యపు ఖర్చులు పెంచవలసి వచ్చినది. ఇంతలో కుటుంబ నియంత్రణ సంతాన నిరోధం మీద వ్యాసములు ఉపన్యాసములు చూచుచున్నాము. వాటి ఉపయోగము ముందువారికి వస్తుందని ఎప్పుడూ అంటూ ఉంటారు. ప్రస్తుతానికి ఈ ఉపన్యాసములు ఏమియు ప్రయోజనం లేదు. సమాజంలో తోటి మానవులు జీవించాలి అనే ప్రేమ బంధం, త్యాగం పెరిగితే తప్ప శాసనములో ఏమియు జరుగవు.

నన్నుగూర్చి చెప్పవూ

(8 వ పేజీ తరువాయి)

న్యూక్లియస్ తెరిచారు. పట్టుం పోయాను. మామూలు జీవితం.

అపుడపుడు జ్ఞాపకం వస్తుండేది ప్రతిమ ప్రశ్న.

నన్నుగూర్చి అభిప్రాయం చెప్పవూ!

ఎదురుగ్గా ప్రతిమ లేకపోయినా నాకు నేనే చెప్పుకుంటానికి జవాబు తోచేది కాదు.

ప్రశ్న వెంటనే ప్రతిమ రూపు, కదలిక, కళ్ళూ, వల్లెవాటు వేసుకుంటం పసిమిరూపం అన్నీ కదిలేవి. క్రితంలో ఇట్టా జరక్కపోయేది.

ఇంకో ఏడాది వెళ్ళింది.

వేసవి సెలవలకి ఇంటికొచ్చేముందు బుచ్చిబాబు "నన్నుగూర్చి కథ రాయవూ!" చదివాను. ఆ కథలోని కుముదంకూ ప్రతిమకూ పోలికలు కన్పించాయి.

ఎన్నేసిపోలికలో అంతేవిభేదాలు!

ఇంటికివచ్చి నెల గడిచినా ప్రతిమ మునుపటిలా ఫ్రీగా మూవ్ అవటం లేదు. కంటపడగ నేదూర తప్పుకు నేదిం

ఇన్నాళ్ళూ ఎన్నేసి పద్ధతుల ద్వారా సిగ్గుపడాలో నేర్చుకుని అవన్నీ నాముందు ప్రదర్శిస్తున్నట్టనిపించింది.

అమ్మనడిగాను కారణం.

పెద్దయ్యిందికదా! అంది. వెంకట్రామయ్యగారు సమ్మంధాలు వెతుకుతున్నాడట. పెళ్ళి చేసుకుంటుంది కామాలు అనుకున్నాను.

కుముదం మెడ శంఖంలా ఉంటే, ప్రతిమ మెడ సన్నగా తామరతూడలా నునుపుదేరి పొడుగ్గా వుంది.

ఈ కొద్దికాలానికే భుజాలు వంపు కిందివేపు ఆకృతి నేర్పరచుకున్నాయి. పెదాలువిచ్చుకుంటే ఎట్లాఉంటారో మాటాడ్డం ఈ రోజుల్లో చూడక పోవటంబట్టి చెప్పలేను. బిగింపులోకూడ హరివిల్లు వంపు. కళ్ళనవ్వు నలువేపుల వంచివేడుతూ.....ఇదీ ఈవాల్టి ప్రతిమ!

ఆరోజు వరదరాజస్వామి గుడి పక్కనుంచి నడుచుకుంటూ చెరువు గట్టుకేసి వెళ్ళాను. ఆలయం ఆవరణలోని నిదురగన్నేరు చెట్లు నీ రెండు వెలుగులో విచ్చుకొంటూ తమ అందం చూసుకుంటున్నాయి.

గంట గడిచింది. సూర్యుడు మునిగిపోయాడు కొండల్లోన రంగులుమాయమయ్యాయి. తెల్లకొంగలు గూళ్ళకు ఎగిరిపోతున్నాయి.

సంధ్య ముసురుకుంటోంది.

ప్రతిమవచ్చింది బింది పట్టుకు. చెరువులోముంచి గట్టెక్కి ఇటువేపు చూచింది. ప్రతిమ కదలిక నిండుదనం నావేపు నడుచుకుంటూ వస్తోన్న అనుభవం.

దగ్గరగా వచ్చింది కూర్చుంది బింబె పక్కనపెట్టుకు.

మాటాడలేదు నేను. కోపం పెరిగి మాటరాలేదు. ఇన్నాళ్లూ అయినా నాతో మాటాడలేదన్న నెపంలో.

"ఈ ఏడాదిలో చాలా మారిపొయ్యావురామూ" ఉదయిస్తున్న చంద్రుని కిరణాలు ప్రతిమపైపడి నలువేపుల తేజాన్ని పంచుతోన్నాయి.

"మార్పు కన్పిస్తోనే ఉందిగా వచ్చిన్నుంచి పలకరించినా మాటాడక దూరం పోయింది ఎవళ్ళో" ఉక్రోషం ధ్వనించింది మాటల్లో. నాకే ఆశ్చర్యం వేసింది. భావాల్ని ఇంత తీవ్రంగా చెప్పగలిగే పద్ధతి ఇన్ని రోజుల్నుంచి నాలో నిక్షిప్తమయి ఉన్నందుకు.

దగ్గరగా వచ్చింది ప్రతిమ. కళ్ళ నవ్వు, నీటిపొరలోంచి మస్గ్గావెన్నెల పెరిగింది. నీళ్లు నలుపు తామరలు కష్టాల్లో సంతోషం అన్నట్టు.

"లోపల మాటాడాలని ఎంత తపన పడ్డానో నీకేం తెలుసూ! ఎవరేమైనా అనుకుంటారనీ అదీ కాకమునుపటిలా కానుగా నేను "గాలివీచింది కళ్ళు వాల్చుకుని నేలకేసి చూస్తో మాటాడి ది.

ఉండుండి చెరువులో పైకెగిరిన చేపపిల్లలు నీళ్లలో పడుతున్న చప్పుడు తప్ప. ఇద్దరిమధ్యన పది నిమిషాలు నిశ్శబ్దం రాజ్యమేలింది.

చాల దగ్గరికి వచ్చింది ప్రతిమ.

నన్ను గూర్చి అభిప్రాయం చెప్పవూ! ఎడమ చెంపకి తాకుతోన్న శ్వాసవేడి అక్కడ్నించి అంతటికీ వ్యాపిస్తోన్నమంట గలగల్లాడుతున్న ప్రతిమగాజులని చేతుల్లోకి తీసుకుని నలిపెయ్యాలన్నమంట!

ఇంత మార్పు వచ్చినా ప్రతిమ జవాబు కోరుతూనే ఉంది నానించి.

"తెల్సుకుని ఏం చేస్తావ్" ప్రతిమ వెంట్రుకలు గాలికి లేచాయి. జట్టు ముడి విడిపొయ్యిందేమో.

"చెప్పాక కదా అడగాల్సింది" బుచ్చిబాబు కుముదం విషయం చెప్పాను. ఆమె కథలో కథ రాయమంటే నువ్వు నిజంగానే అడుగుతున్నావ్!

"పట్టి అభిప్రాయం చెప్పమంటే ఇన్నేళ్ళు సగం ఊపిరి తీసుకుంటున్నావాయె! ఇక కథేం రాస్తావు" బిందికి వీపుఆనించి కూర్చుంది ప్రతిమ. నీళ్ళు వొలికి నడుంపై పడ్డాయి. తడిలోంచి వొంపుల కదలిక.

తర్వాత కదిలింది ప్రతిమ పెళ్ళి విషయం.

మీ నాన్న సమ్మంధాలు వెతుకుతున్నాడటగా? జవాబు చెప్పలేదు ప్రతిమ.

లేచింది. అనుసరించాను.

ఆ రాత్రికి ఆలోచించాను. జవాబు తట్టలేదు. ప్రతిమ పెళ్ళితే నాకేమిటి నష్టం? అని ప్రశ్నించుకున్నాను.

జవాబు రాలేదు.

ప్రతిమంటే అంతరంగం కదలికని ఆలోచించాను. అజంతా శిల్పం, హంపీ వైభవం, ఇట్టాంటివి చూచినప్పుడూ, ప్రతిమను చూచినప్పుడూ కలిగే ఒకేరకం అనుభూతి. అంతకంటే అధికంగా నిర్ధారించుకోలేకపోయాను. ఎప్పటికీ ఎదురుగా చూస్తూ కూర్చోవాలన్న అనుభూతి.

కొద్ది రోజులలో దూరం పోతుందేమో!

చిన్నతనం జ్ఞాపకాలు పరుగు తీశాయి.

అన్నీ ఆలోచించుకుంటే బాధ కంటే ఆశ్చర్యం అధికం. ప్రతిమ ప్రశ్న, నేనివ్వలేని జవాబు.

అమ్మకి ఆరోగ్యం సరిగా ఉంటం లేదు. వారం రోజులు మంచం అంటిపెట్టుకు పడుకుంది.

భోజనమూ, అదీ ప్రతిమ ఇంట్లోంచే. అమ్మకి ఉపచారాలూ.....

అమ్మ జబ్బు నయమయ్యేకొద్దీ కొత్త కొడవ మొదలైంది ఒక ఇంటివాడవ్వాలని. లాటిన్ క్లాసులో కూర్చుని పాఠాలు వినమన్నా ఇరత తలనెప్పి ఫీలవకపోదును.

ఒక రోజన్నాను "ప్రతిమను చేసుకుంటే యేం? వూర్కెనే.

అమ్మ మండింది. "శివశివా! ఎంత మాట వింటానికి బ్రతికేనురా. బ్రాహ్మల్నంత మాటంటావురా?... దీవనలు, వరదరాజస్వామి ఆలయము చుట్టూ చెన్లో మునిగి నా తడిబట్టలతో నూరోక్కమారు ప్రదక్షిణం చేసినా నాకు నిష్కృతిలేదని చెప్పింది. నిష్కృతి లేనిదానికి చేయటమెందుకని ఊర్కున్నాను.

వెదికి వెదికి వరుణ్ణి పట్టుకొచ్చారు వెంకట్రామయ్యగారు. పేరు నరహరిట. తల్లీ, తండ్రి ఇద్దరూ లేరు.

ప్రతిమ అత్తారింటికి, ఇంకో వూరికి వెళ్ళాల్సిన అవసరం లేదు. నరహరే అత్తారింటికి వచ్చాడు.

ప్రతిమ పెళ్లి నరహరితో జరిగిపొయ్యింది.

ఆ రోజు వెయ్యిట్టుమీదెళ్ళి కూర్చోలేదు. పెళ్లికి వెళ్లి ఆ తంతు అదీ చూడాలనిపించలేదు. రిమ్మని బలవంతపెట్టినా, గదిలో మంచంమీద పడుకొని ఆలసిపొయ్యేంతవరకేడ్చి నిగురపాయ్యాను. అట్లా ఎందుకు చేశానన్న దే అర్థంకాని వింత.

రెండు నాళ్లు గడిచాయి. నరహరి ఇక్కడే ఉంటున్నాడు, ఉద్యోగము కోసం అనేసణలో మామగారి ద్వారా.

అమ్మ పోయింది. ఏడ్చాను కొన్నాళ్లు. అదీ నా తకాలేదు కొన్ని రోజులు పోయాక.

శోకం తీరాలంటే ఇన్నాళ్లూ. అమ్మ అకు లోకం కళ్ళకి ముసిలామెను ఇంట్లో పడేసి, ఎటు వెళ్తావని కసిరేవారు.

శాంతినికేతన్‌లో నాలుగేళ్లు గడిపాను రోజుల్లా.

చిత్రకళ అభ్యసిస్తున్నమ్మాయిని చూస్తే ఆయన్ని మా ఊరికి తీసుకెళ్ళి పెళ్లో కూర్చోబెట్టి ప్రతిమబొమ్మ గీయిస్తే బాగుండు అన్న తలంపులు కలిగేయి.

లోకం తెలియని అమ్మాయి వింత ప్రశ్న ఆడగటానికి కారణం సైకాలజీ ఆనర్సు కృష్ణమూర్తికూడ వివరించలేకపోయేడు.

చెప్పటం మర్చిపోయిన విశేషం వోటి, శాంతినికేతన్ వెళ్ళిన కొద్ది రోజులకు జరిగింది.

ఓ రోజు మధ్యాహ్నం హాస్టల్ గెస్టు రూమ్‌లోకి పిలుపొచ్చింది నా కోసం. ఆశ్చర్యం నమ్మకం కల్గని ఇంతదూరం ఎవరొస్తారు అన్న అనుమానం అన్నీ కలిగేయి వరసగా.

నా కోసమే! నేనెరుగని కొత్త వారు. ఆయనపేరు పరంధామయ్య వెదుక్కుంటూ రైళ్ళో వచ్చి మంచి నీళ్ళు ముట్టకుండా నాలుగు రోజులు ప్రయాణంచేసి వచ్చానని చెప్పాడు.

వచ్చిన కారణం అమ్మ పోవటం ఆస్థిపదిలి పెళ్లికంట చూడకుండానే. ఆయన కొకే కూతురు (పిండంలిఅయి వుంటుంది తండ్రి పోలికలే ఆవుతే) ఆమెకుచెందే బోలెడు ఆస్థి ఈ రెండు ఆస్తులకూ మూడుముళ్ళూపేస్తే మేమిద్దరం కులాసాగ జీవితం గడుపొచ్చని ఆయన సారాంశం. దివాలా తీసిన రెండు బ్యాంకులు లిక్విడేట్ అయ్యేందుకు కేంద్రప్రభుత్వం తరఫున రిజర్వు బ్యాంక్ ఇచ్చే కన్ఫర్‌మేషన్ ఫక్కీలో.

ఆయన ఆ రోజు రాత్రి బండికి పోయాడో తెల్లారినాక పగలు 12 గంటల బండికిపోయాడో జ్ఞాపకం లేదు.

మళ్ళీ లిక్విడేషన్ ఆఫర్లు రాలేదు.

నాలుగేళ్లు గడిచాక ఇంటికి వచ్చాను- వచ్చేప్పుడు కలకత్తాలో రామకృష్ణా మిషన్ బుక్‌స్టాల్‌లో బండెడు వేదాంత గ్రంథాలు కొనుక్కుని మోసుకుంటూ ఇల్లుచేరేను-

స్వతంత్రం వచ్చేక ఊరు చాల మారింది - వీళ్ళలోపలనే పల్లెల్లోనూ ఇంటికో నాయకుడు- ఉపన్యాసాలు సభలు. నిద్రలేవండి మా బాటలో నడవండి ఇది చేస్తాం అది చేస్తాం రామరాజ్యం తయారుచేస్తాం- చిలుక పలుకుల్లా ఎట్నుంచి విన్నా ఇవే మాటలు-

మర్నాడు ప్రతిమ కన్పడింది దొడ్లో గుడ్డలు ఆరేస్తూ!

తడిసిన పమిట గుండెలకి ఆతుక్కుని పర్వతారోహణ చేస్తున్నట్లుగా మలుపులు వంపులు ఎండకు మెరుస్తూ.

వెంకట్రామయ్య పోయారట! బాధ కొంచెంసేపు-

"మీవారేం చేస్తున్నారు?" కళ్ళ ద్వారాలుతీసి చూస్తే మసగ్గా కనపడుతోంది ప్రతిమ-

"ఇప్పుడాయన చేస్తున్నది ముప్పది నాలుగో ఉద్యోగం- పిల్లలకి టూపన్లు చెప్పటం" కాఫీకప్పు చేతికిస్తూ అంది. నవ్వులో కాఫీ తాగలేక పోయాను.

"నీ కూతుర్ని ఎత్తుకపోతాను" కప్పు కిందుంచుతూ అన్నాను. విస్మయముతో వోక్షణం బరువుగా శ్వాస పీల్చుకుంది. బొట్టు కరిగి నా సికవేపు కదిలి అగ్ని శిఖలు దీపిస్తోంది.

"ఇంకా నాలుగు నెల్లనాటి మాట కదా. అయినా కూతురేనని ఎట్లా నమ్మకం" ప్రతిమ రక్తంలో హేమోగ్లోబిన్ సంతృప్తికంగా పరిగెత్తుతున్నట్టు కనిపించేది. కుంచెకందని రంగు.

"చిన్ని పాపాయిని తీసుకెళ్లి ఏం చేసుకుంటావు- ఎత్తుకపోవాలన్న గుణం ఈ మధ్యనే పెరిగినట్లుంది- ఇంతమంచాడికా రామం"నిగూఢంగా ధ్వనించేది ఏ భావాల సముదాయమో! జీవితంలో మొదటి తడవ ఫీలయ్యాను ప్రతిమను చూస్తూ- ఉన్నపళంగా ప్రతిమను తీసుకెళ్లి నిడుపాటి వెంట్రుకలు ముద్దాడుకుంటూ జీవిత శాలము గడిచిపోతే బాగుండు అనినాలిక్కొరుక్కున్నాను, మాటల్లో చెప్పే ప్రయత్నం విరమించుకుని-

గులాబీ పూలు తెచ్చిచ్చింది- కళ్ళతో నవ్వింది-

నన్నుగూర్చి అభిప్రాయము చెప్పవూ!

హిట్లర్ నరహరి కేకేయటం, ప్రతిమ లోనికి వెళ్ళటం, ఆశ్చర్యం తగ్గించుకు నేనింటివేపు నడవటం సీరియల్ ఆర్డర్‌లో జరిగేయి-

ఎంతకో ఈ బ్రతుకంటే కష్టముగా తోస్తుంది- బాధలు, మోసగించుకోడాలు ఆలోచించే కొద్దీ గుట్టల్ని సమస్యలు-

సన్యాసుల్లో కలిసిపోతే ఏ బాబా లేషన్ ఉండదన్న నిర్ణయానికివచ్చి దేశం మీద పడ్డాను. పుణ్యక్షేత్రాలు, నదులూ, మసీదులూ, కొండలు, అంతటా మనుష్యులు. రైళ్ళలో, మంచులో, చచ్చే చలిలో ఎక్కడ చూచినా జనం కిట కిట. అందరిదీ ఒకటే ధ్యేయం. కోటిపద్ధతులద్వారా స్వార్థం సాధించటం.

కోటి ఒకటవ పద్ధతి, అన్నిటి కంటే నులువు, సన్యసించటం. దాని తర్వాత వరుసలోని ధర్మపన్నాలు చెప్పటం, వేదాంతంమాటల్లో పువుయోగించటం, అడిగిన ప్రశ్నల్నించి తప్పించుకొనే మార్గాలు.

స్థిరంగా హరిద్వారంలో నాలుగేళ్ళుండి, సన్యసించటంలోని పరమార్థం బోధపడక

తప్పక దర్శించండి:

ఆబిడ్స్ రోడ్ లోని మూసా బిల్డింగ్స్ లో

నేడే గొప్ప వేలం

హైద్రాబాద్ ప్రముఖుల భవనములనుండి సేకరించబడిన వస్తువులు మరియు కుమారి హిల్డా మండ్‌గిల్ సన్ ఎస్టేట్ యొక్క చరాస్తులును ఆంధ్రప్రదేశ్ అఫీషియల్ ట్రస్టీ సూచనల ప్రకారం వేలం వేయబడును.

క్యూరియో, పూర్వపు చైనా విగ్రహములు, ఇంగ్లీష్ క్రాకరీ, కట్లరీ, గ్లాస్ వేర్, ఇ. పి. వేర్. చాందిలరీలు, బ్యాన్కెట్లు, తివాచీలు, డ్యూరీలు, ఫ్రెంచి మ్యూజికల్ బెడ్ జర్మన్ పియానో, రిఫ్రిజిరేటర్, విద్యుత్ పంకాలు, ఇనప్పెట్టెలు. అలంకరణ వస్తువులు, ఫర్నిచర్.

జె. మూసా అండ్ సన్స్,
ప్రఖ్యాత, ప్రభుత్వ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్,
బ్రాంచి: మూసా బిల్డింగ్, ఆబిడ్ రోడ్,
ఫోన్: 4849.

ఇంపైన 4 వ సంయుక్త వారం!

మరుపురాని మహత్తర సంఘటనలతో నిండిన చిత్రమును తప్పక చూడండి!



బి. ఆర్. ఫిలిమ్స్ వారి:

కానూన్

తా: అశోక్‌కుమార్, రాజేంద్రకుమార్, నందా, జీవన్, మహమూద్, నానాపాల్సీకర్.

జమ్ ఉద్ — అజంతా
(పూర్తి ఎయిర్ కండిషన్డ్ థియేటర్)
హైదరాబాద్. — సికింద్రాబాద్
నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30
నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

ఆటల వేళల్లో అడ్వాన్స్ బుకింగ్.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

నేడే చూడండి! — నేడే చూడండి!

కుటుంబములకు మంచి శాంతినిచ్చు చిత్రము.

విజై ఫిలిమ్స్ వారి:

పియా మిలన్ కీ ఆస్

దర్శకత్వం, సంగీతం:
ఎస్. ఎన్. త్రిపాఠి.

అశోక్ & మనోహర్
హైద్రాబాద్. — సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30, 9-30 గం:

—జనతా చిత్రా విడుదల.

6 వ సంయుక్త వారం!

సంగీత, నృత్యములతో నిండిన అనుమానాస్పద కథా వస్తువు.

పతంజలి వారి:

వారంట్

(వయోజనులకు మాత్రమే)

సంగీతం: రోషన్.

తా: అశోక్‌కుమార్, షకీల, పతంజలి, రాజ్ మెహర.

ఆఖరి రోజు.

లిబర్టీ — ప్రకాష్
బషీర్ బాగ్. — మంగల్ హాట్.

ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు

గుల్జార్ - ఔరంగాబాద్

—అన్నపూర్ణ విడుదల.

(Nima)

నేడే చూడండి

కళా పిక్చర్స్:

ఋష్యశృంగ

తా: రాజసులోచన, హరినాథ్, గుమ్మడి, రేలంగి, గిరిజ.

జగత్ టాకీస్
సైదాబాద్.

ఆటలు: 2-30, 6-0 మరియు 9-30

శ్రీ నేషనల్ ఆర్టుపిక్చర్స్ విడుదల

18 వ సంయుక్త వారం!

ఫిల్మ్ యుగ్స్:

ఆస్‌కా పంచి

ప్రకాష్ - మంగల్ హాట్

చిత్రా - సికింద్రాబాద్‌లో

ఆటలు: 3-15, 6-15, 9-30.

మరియు

శ్రీప్రభాత్ - నిజామాబాదు

శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

10 వ సంయుక్త వారం!

సిందూర్ ఫిలిమ్స్ సమర్పించు

ఎవరు దొంగ?

రీగల్ - ఖైరతాబాద్.
(వైడ్‌స్క్రీన్)

ఆటలు: 2-30, 6-00, 9-30.

2 వ వారం!

జై హింద్ సూర్యాపేట్

—ఉదయ పిక్చర్స్ విడుదల.

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

సోమవారం, జులై 17

[16.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 ప్రభుదేవ్ సర్దార్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్‌మాలోంకోష్, 8-45 ప్రసార సమాప్తి.

మ: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 టి. జి. ఎస్. వీరరాఘవాచారి, 1-30 యూనివర్సిటీలకు, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 హిందీలో కదంబ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 ఘజలేం, 7-30 నింజమూరి వరదరాజఅయ్యంగార్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 లయచిత్రం: చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్ళై:బృందం, 9-45 రసమయి, 10-00 విజయవాడ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె, 6-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ: 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 వీణ: నిలయ విద్వాంసుడు, 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 టి. జి. ఎస్. వీరరాఘవాచారి, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

30.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైద్రాబాదు ఎ వలె, 9-15 షేక్ మహబూబ్, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

257.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభోదయం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 11-30 లలిత సంగీతం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 గోటు వాద్యం: నిలయవిద్వాంసుడు, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 వెలిది సుబ్బారావు: వేణువు, 1-30 యూనివర్సిటీలకు, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము 7-30 సంగీతకచేరి, 9-00 ఆం-వా, 9-15 కూచిపూడి నృత్యనాటకాలు: కోరాడ నరసింహారావు ఆంగ్లప్రసంగం, 9-30 వెలిది సుబ్బారావు: వేణువు, 9-45 రసమయి ఆంగ్లభాషలోని భారతీయ పదజాలము ప్రసంగం కొండముది శ్రీరామచంద్రమూర్తి, 10-00 భక్తిరంజని అన్నమాచార్య కీర్తనలు, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కరీంనగర్‌లో భీమాసంస్థ సబ్ ఆఫీస్ ప్రారంభం

కరీంనగర్, జులై 15

జీవితభీమాసంస్థ సబ్ ఆఫీస్ నకుకరీంనగర్ పాతకార్టారోడ్డులోని మున్వర్ మంజిల్‌లో గతవారం కరీంనగర్ జిల్లా, సెషన్స్ జడ్జి శ్రీ సి.జగన్నాథాచార్యులు ప్రారంభోత్సవము జరిపారు. హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ శ్రీ కె. ఆర్. కె భట్ సభికులకు స్వాగతంచెప్పారు.

ఈ సందర్భమున శ్రీ జగన్నాథాచార్యులు వన్యసిస్తూ భీమాప్రాముఖ్యమునుగూర్చి తెలుపుటేగాక భీమాడబ్బు జాతీయాభివృద్ధి కార్యక్రమాల్లో ఎలా వినియోగ మగుచున్నదో వివరించారు. భీమాసంస్థను జాతీయం చేయకపూర్వం సంస్థ ఏజంటుకు గౌరవమే యుండేది కాదని యిపుడు అతనినిలువు పెరిగిందని ప్రతి యొకరు సంతోషంతో అహ్వానిస్తారని ఆయన చెప్పారు.

హిందీ విద్యార్థుల విజయ పత్ర ప్రదానోత్సవము

మహబూబ్‌నగరం, జులై 15

స్థానిక హిందీ విద్యాలయ భవనములో జులై 10 తేదీ సాయంకాలము ఆరు గంటలకు డి. సి సి. అధ్యక్షులగు శ్రీ. సిద్దిలింగప్పగారి అధ్యక్షతలో హిందీ విద్యార్థుల విజయ పత్ర ప్రదానోత్సవ సమావేశము గావింపబడినది. ప్రత్యేక ఆహూతులుగా ఈసందర్భములో హైద్రాబాదు నుండి పండిత శ్రీ నరేంద్రజీగారు ఆహ్వానింపబడినారు. విద్యార్థులు, పుర ప్రముఖులు పాల్గొన్న ఈ సమావేశము సరస్వతీ ప్రార్థనతో ప్రారంభమయినది. హిందీ భాష ప్రచార సంచాలకులయిన శ్రీ గజరాజ్‌గారు గత మార్చినెలలో జరిగిన హిందీపరీక్ష అభ్యర్థుల వివరాలను తెలుపుతూ జిల్లా మొత్తములో హిందీ భాషా ప్రచారనిర్వహణనుగూర్చి వివరించిన తర్వాత శ్రీ పండిత నరేంద్రజీగారు ప్రథమ, మధ్యమ, ఉత్తమ,విశారద పరీక్షలలో ఉత్తీర్ణులయినవిద్యార్థులకు విజయపత్రముల నిచ్చిరి. స్నాతకోపన్యాసముగావిస్తూ నరేంద్రజీగారు ఈ నాడు భారత రాజ్యాంగములో హిందీ రాష్ట్ర భాషగా గుర్తించబడినది కావున కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గల వివిధ ప్రాంతీయ భాషలుగల ప్రజలను ఒకే సూత్రంలో బంధించుటకై హిందీభాష ఎంతయివాఅవసరమని తెలిపిరి. అశోక చక్రవర్తి ఆసేతు హిమాచల పర్యంతము ఏకఛత్రాధిపతిగా పాలించినవాడు అనేకత్వముతోపాటు ఏకత్వము కూడా ఉండెను. తర్వాత దేశమువిచ్ఛిన్నమై పారతంత్ర్యము వెదినది. బ్రిటిషు సామ్రాజ్యతత్వము వెదిరించి గొప్పదైన బలిదానముతో త్యాగముతో సాధించుకొన్న మనస్వతంత్ర దేశమునకు ఒకజండా, ఒక జాతి, ఒక భాష అను భావన ఉత్తమ స్థాయికి కొంపోగలదు. కావున ఇంగ్లీషు స్థానాన్ని హిందీ ఆక్రమించినంత మాత్రాన భారత జాతి అక్కడపతనము కాజాలదని తెలిపిరి. హిందీ వ్యతిరేక తత్వమును గూర్చి తెలుపుతూ నరేంద్రజీ ఈవిధంగా అన్నారు: కొందరుస్వార్థపరులయిన రాజకీయనాయకులుఉత్తర ప్రాంతవాసులు దక్షిణాదివారిపయి హిందీ రుద్దుచున్నారనువాదము లేవదీసి ఒక రాజకీయ నాటకము ఆడుచున్నారు. వాస్తవిక దృష్టితో చూచిన మన సంస్కృతికి తగిన వాతావరణమును సృష్టించుటలో హిందీ భాష స్థాయి ఎన్నదగినది. అందువలన ప్రతి వారు తమ ప్రాంతీయభాషతో పాటు హిందీకూడా నేర్చుకొనుట మంచిదని ప్రసంగించిరి. కార్యదర్శి కృష్ణజ్ఞానాంతరము జాతీయగీతముతో సమావేశము ముగింపబడినది.

గ్రామాధికారులసమస్యల విచారణా సంఘం

మరో ఇద్దరు సభ్యుల్ని నియమిస్తూ మంత్రిమండలి నిర్ణయం

హైద్రాబాద్, జులై 15

జులై 24వ తేదీన ప్రారంభము కానున్న రాష్ట్ర ఉభయ శాసనసభల సంయుక్త సమావేశములో గవర్నర్ ప్రసంగాన్ని యీవేళ రాష్ట్రమంత్రిమండలి సమావేశమై పరిశీలించి సిద్ధపరిచింది.

నేటి మంత్రిమండలి సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం ఏర్పాటుచేసిన గ్రామాధికారుల పరిస్థితుల విచారణాసంఘానికి మరో ఇద్దరు సభ్యుల్ని చేర్చడానికి మంత్రిమండలి నేడు నిర్ణయించింది. ఆ ఇద్దరు సభ్యులు: రిటైర్డ్ సీనియర్ సభ్యుడు శ్రీకె ఎన్. అనంతరామన్, రిటైర్డు కలెక్టరు శ్రీఆర్. ఎస్. ప్రకాశరావు. ఈకమిటీకి పూర్తికాలపు కార్యదర్శిగా శ్రీ బి. తె దొరైరాజ్‌ను నియమించడానికి నిర్ణయించబడింది.

తిరిగి మంత్రిమండలి జులై 24న సమావేశమవుతుంది.

నాగపూర్‌లో అరెస్టులు

నాగపూర్, జులై 15

నాగపూర్‌లో మహారాష్ట్రశాసన సభ నిన్న సమావేశమయ్యే ముందు విదర్భ యువకసంఘంవారు ఆందోళన జరుపకుండా నిరోధించుటకై 140 మంది పోలీసులచే అదుపులోనికి తీసుకొనబడినారు. వీరిలో నాగవిదర్భ ఆందోళన సమితికి చెందినవారు 12 మంది ఉన్నారు.

వారణాశిలో 500 మంది భంగీల అరెస్టు

వారణాశి, జులై 15

వారణాశి మున్సిపల్ కార్పొరేషన్ ఆధీనంలో పనిచేస్తూ ప్రస్తుతం సమ్మెలో ఉన్న 500 మంది భంగీలను యీ ఉదయం పోలీసులు అరెస్టు చేశారు. 144 సెక్షన్ ఉల్లంఘించినట్లు వీరిపై నేరం మోపబడింది. ఈ కేసుల విచారణకై ఇద్దరు మేజిస్ట్రేట్లు ప్రత్యేకము నియమింపబడ్డారు.

లేఖావళి

సెన్సస్ ఆఫీసులో పనిచేస్తున్న సార్టర్‌ల కడగండ్లు

ఆర్యా!

సెన్సస్ కార్యాలయములో సార్టర్‌లుగా పనిచేస్తున్న వారిలో చాలామంది బి. ఏ. లు, ఎం. ఏ. లు చదువుకొన్నవారున్నారు. ఎల్. ఎల్. బి చదివినవారుకూడా ఉన్నారు. వీళ్ళు దరిని ఆఫీసువారు చాపలమీద కూర్చోబెట్టుతున్నారు. గౌరవ మర్యాదలు లేనేలేవని భావించబడుతున్నది. యే ప్రభుత్వ కార్యాలయాల్లోనైనా లంచ్ టైం గంట ఉంటే వీరికి అరగంట కూడా ఉండదు గంట కొట్టినప్పుడు వెళ్ళిపోవాలి. మళ్ళీ గంట కొట్టగానే తిరిగి రావాలి ఎక్కడైనా రెండో శనివారము సెలవు దినముగా ప్రభుత్వము ప్రకటిస్తే ఈ సార్టర్‌లకు మాత్రము రెండవ శనివారం సెలవు లేదు. అంతేగాక కొన్నిరోజులు ఆదివారాలుకూడా పనిచేయించుతారు. ప్రతిఫలం ఇవ్వకుండానే కొన్ని రోజులు ప్రతిరోజు సాయంత్రము ఏడు గంటల వరకూ పనిచేయించుతారు.

పోతే ప్రమోషనులుకూడా అంతంతగానే ఉన్నాయట. సార్టర్‌కు వందరూపాయలు దొరికితే చెకర్‌కు 125 రూపాయలు దొరుకుతాయి. అలాగే నాలుగు రోజులు గడిస్తే సూపర్‌వైజర్లుగా ప్రమోట్ చేస్తారు. ఇలా ప్రమోషనులు తమ తమ వారికి ఇస్తున్నారని వినికిడి. దానికి సాకుగా సీనియార్టు అంటారు. తరువాత పరీక్ష లంటూ పెట్టారు. నెగ్గిన వారవేది కాకుండా ఇష్టము వచ్చిన వారికి ప్రమోషనులు ఇస్తున్నారు.

ఒక మనిషి ఒకరోజుకు 8 వేల పైచిలుకు స్లిప్పులను చూడగలిగితే ఆఫీసువారు నాలుగువేలన్నగ చూడాలని అంటే నోట్ చేయాలని అంటుంటారు. చచ్చిచెడి చేస్తేనే మూడు లేక మూడున్నరవేలు అవుతాయి.

ఈ విషయమై ఆలోచించి తగిన చర్యలు తీసుకోవాలి.

1. రెండవ శనివారము సెలవు ఇవ్వాలి. 2. సాయంత్రము ఆయిదు గంటల తర్వాత పనిచేయించకూడదు, 3. మధ్యాహ్నము లంచ్ టైం అన్ని ఆఫీసుల మాదిరిగా ఒకగంట ఇవ్వాలి. 4. అందరికి న్యాయము జరిగేలాగా ప్రమోషనులుఇవ్వాలి, 5. అక్షిత పత్రపాఠం పోవాలి, 6. విద్యార్హతలను పాటించాలి.

పైచెప్పిన చర్యలు వెంటనే అమలు జరిగేట్టు పైఅధికారులు చూస్తారని సార్టర్‌లనుకూడా తోటి ఉద్యోగులుగా గుర్తిస్తారని నమ్ముతున్నాను.

ఇట్లు
ఒక సౌరుడు

జగిత్యాల రోడ్ల పరిస్థితి

ఆర్యా!

జగిత్యాల మునిసిపల్ రోడ్లపరిస్థితి చాలా అధ్వాన్నముగా వుంది ఎండకాలములో ఈ రోడ్లయందు ఏకొద్ది బండ్లు నడిచిన లేక ఏకొద్ది గాలివీచిన బజారులో దుమ్ము విజయ విహారము చేస్తుంది. ఇక బజారులోని దుకాణదారుల అవస్థలు చెప్పనలవికాదు. సాయంత్రమువరకల్లా దుమ్ము సరుకులపై అరంగుళం మందముతో అలంకరించి ఉంటుంది. ఈ దుమ్మును ఎప్పటికప్పుడు దులుపుటకు ఒక గుమస్తాకు అదేపనిగా వుంటుంది. రోడ్లు ప్రక్కల ఉన్న మిఠాయి దుకాణములు, ఖారా దుకాణములు, ఆహార వస్తువుల దుకాణములకు యీదుమ్ముతో అనారోగ్య పరిస్థితు లేర్పడుతున్నాయి.

ఇక వర్షాకాలములో ఈ రోడ్లు పచ్చిబురదతో నిండి ఉంటవి. రోడ్లప్రక్కన వున్నవాలాలు నీరుతో నిండటమువలన అవి నాలాలుగాకనబడవు. తత్కారణముగా త్రోవనడిచేవారు ఎంతోమంది ఈనాలాలో పడి కాళ్ళు, చేతులు గాయపరుచు కుంటున్నారు. రోడ్ల పరిస్థితే ఈవిధముగా వుంటే ఇక సందుల సంగతి వర్ణనాతీతం. పల్లెటూళ్లలో వరిమళ్ళయినా బాగుంటవి కాని అంతకన్న హీనస్థితి ఈ సందుల్లో కనిపిస్తుంది.

సంవత్సరాల తరబడి ప్రజలు ఈ విధముగా బాధపడితే నిటీమునిసిపాల్టీవారికి చీమకుట్టినట్టయినా లేదు. పైనుండి మాపని కాదన్నట్టు ప్రవర్తిస్తున్నారు. పాతకమిటీ మారి క్రొత్త కమిటీవస్తే కొంత మార్పు రాగలదని కొండంత ఆశతో ఓటర్లు క్రొత్తవారిని యెన్నుకున్నారు. కాని క్రొత్తవారు తమ తమ అధికారాలకై తగవులు పెట్టుకుంటు మునిసిపల్ వ్యవహారములకు అవరోధము కలిగిస్తున్నారు.

పట్టణాభివృద్ధికి కృషి సలుపుట, ప్రజలకు పలు విధాలుగా తోడ్పడుట స్థానిక పరిపాలన సంస్థల ప్రథమ కర్తవ్యము కావున పాలక వర్గము పట్టణ అభివృద్ధి మరియు ప్రజలకు కలుగుచున్న యిబ్బందుల దృష్టియందుంచుకొని ఎప్పటికప్పుడు తగుచర్యలు తీసుకోవటము సముచితం. ఎండకాలంలో ప్రతిదినము ఉదయం, సాయంత్రం రోడ్లపై నీళ్ళు చల్లించటము వర్షాకాలములో రెండుమూడుసార్లు ముందు నుండే రోడ్ల, వీధుల మరమ్మతుచేయించుట మొదలగు పనులకు పూనుకోవాలి. అప్పుడే నూతన మిటీవారు తమ విధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చినవారవుతారు. ప్రజల మన్ననల బడయగలరు.

ఇట్లు
పనమాల లక్ష్మణ్
తాలూకా నెరుకబడిన తరగతుల సంఘాధ్యక్షులు, జగిత్యాల్.

పాణిబన్ వాసపాలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ
ఉప్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, జులై 15
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు		
పాలకుర్కులు బియ్యం	57-00	61-50
గుజ్జులు ,,	61 00	68-00
నెం 19 నెంబర్లు	53-00	61-50
దొడ్డు బియ్యం	55-00	58-50
గర్కులు	54-00	55-00
నానకరాంలు	61-00	68-00
బంగారుతీగెలు	65 00	67.00
గొట్టెబియ్యం	51-00	58.00
24 నెంబర్లు	65-00	67-00
స్.ఎ కె. కె. బియ్యం	64 50	66-00
కొత్తసాంబర్లు	67-00	74 50
పాతసాంబర్లు	68-00	77-00
కుసుమబియ్యం	59 00	61-50
పచ్చజొన్నలు	83-00	88-50
పచజొన్నలు	83-00	87-00
తెల్లజొన్నలు	88-00	41-50
పసుపు	120-00	125-00
కందులు పెద్దవి	40-00	43-00
కందులు చిన్నవి	85-00	87-00
మినుములు	54-00	57-50
సెనగలు	48.00	47-50
పెసలు	54-00	58-00
పులవలు	86-00	87-00
తెల్లం	25-00	41-00
మిరపకాయలు	80-00	120-00
చింతపండు	67-00	98-00
పుల్లిగడ్డ	21 00	25-50
యెల్లిగడ్డ	45-00	68-00
తెల్ల నువ్వులు	130-00	150-00
ఆముదాలు	68-00	70-50
ధనియాలు	84 00	91-00
కుసుమలు	52-00	55-00
యిలాతిపల్కు పెద్దది	118-00	128-00
యిలాతికాయ నం:1	82-00	90-50
బన్సి గోధుమలు	56.00	60-00
శర్బతి గోధుమలు	50-00	55-00
పత్తిగింజలు	82-00	87-00
కందిపప్పు	58-00	59-50
కందిపప్పు చిన్నది	52-00	54-00
సెనగపప్పు	48-00	55-00
మినుపపప్పు	78-00	73-00
పెసరపప్పు	72-00	75-00
పల్కునూనె 10 కిలో	22-50	23-56
కల్నిపిండి	24.25	24-50
అనుములు	36-00	43-00

ఈప్రచారము యీరోజు అయిన రలు వ్రాయించినాము. గిట్టిన సరకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును.

11 వ సంయుక్త వారం!

మద్రాసు సినీలేబరేటరీ సమర్పించు

జూపిటర్స్:

కత్తి పట్టిన రైతు

తా: ఎమ్. జి. రామచంద్రన్, పద్మిని, రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎం. నరోజ, టి. మధురం.

రాహత్ విజయలక్ష్మి
ముషీరాబాద్ — అమీర్‌పేట.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం:

తిరందాజ్ — నాగేశ్వర్
కరీంనగర్. — కొత్తగూడెం.

అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

జగత్‌ప్రఖ్యాతినందిన

శతమూలికాదివ్యతైలము

లోహభస్మకసిందూరము 40 రోజులకు, రు/20-

మేహపొడ, సుఖవ్యాధులచే కలుగు బగ్గె మచ్చలు మాన్పి రక్తము శుభ్రపరచి బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలఋతు బాధలు, నెప్పి నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.

శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును

శ్రీ భుజంగరావైద్యశాల
తాళ్లరేవు (పోస్టు) తూర్పుగోదావరి జిల్లా.

నేడే చూడండి! — నేడే చూడండి!

సంఘ జీవితములో అనాథ వితంతువు యెదుర్కొనే కష్టముల చిత్రించిన గాథా చిత్రము.

తా: ఎన్. టి. రామారావు, అంజలి, గుమ్మడి, కృష్ణకుమారి, చలం, రేలంగి, సూర్యకాంతం, గిరిజ.

సాగర్ — ప్యారడైజ్
హైద్రాబాద్. — సికింద్రాబాద్.

ఆటలు:- 2-30, 6-00, 9-30.

సాగర్‌లో ప్రతిరోజు 2-30 గం: మ్యాటినీ.

రాజరాజేశ్వరి- వరంగల్. — అశోక్ - నిజామాబాద్.

—ఈస్టు ఇండియా విడుదల.

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా: వీనారాయ్, ఆపాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మినో ముంతాజ్.

18 వ సంయుక్త వారం:

బసంత్ - హైద్రాబాద్
(కాచిగూడబస్ స్టాండ్ వద్ద.)

(Bahar) — ప్రతి రోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

నేటి రాత్రి — నేటి రాత్రి

ఇంపైన సంగీతముతో, ఉద్రేక పరచు సాహస కృత్యములుగల చిత్రం.

కె. పి. ఆర్. ప్రొడక్షన్స్ వారి

కన్నకొడుకు

(తెలుగు)

తా: జగ్గయ్య, దేవిక, రామకృష్ణ, కృష్ణకుమారి, రాజనాల, రమణారెడ్డి, బాలకృష్ణ, పేకేటి.

దీపక్ — మినర్వా — లక్ష్మి
హైద్రాబాద్ — సికింద్రాబాద్ — వరంగల్

నేడు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

దీపక్‌లో ప్రతిరోజు సా: 2-24 లకు మ్యాటినీ.

(Nima) — పూర్ణా విడుదల.

నరముల దుర్బలత్వం వస్తే అంతా కోల్పోయినట్లే

* ఆకస్మిక మనోవేదన
* దురదృష్టము
* మనస్సంఘటము
* ఎక్కువ పని
* నిరంతర మలబద్ధము

నరముల బలహీనతకు సామాన్య కారణాలు

* మతి మరుపు
* భీత దృష్టులు
* ఛాతీ
* ఆత్మహత్యా ప్రయత్నములు
* చిత్త విభ్రమము

దీని భయంకర పరిణామములు. నరముల దుర్బలత్వమునుపోగొట్టుటకు ఉత్తర ప్రత్యుత్తరముల ద్వారా గాని, వ్యక్తిగతముగా గాని సంప్రదించండి.

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి



NAVARATNA KALPA
Pharmacy,
Jullundur City (India)

గద్వాల మున్సిఫ్ కోర్టులో

O. S. No : 5/61.

1. అనంతపురం పేకు మదారుసాబు, సా. గద్వాల
2. చిలుకూరు శేషయ్య సా. గద్వాల } వారులు

బనాం

1. వడ్డపల్లి చిన్నుర్లపల్లి ఆనందం S/o రంగా స్వామి-కోమట-30 సం॥. వ్యాపారవృత్తి- సా. వడ్డపల్లి-తా: ఆలంపూరు } ప్రతివాది

దావా రూ॥ 141 - 90 లు రాబట్టుటకు

పై కేసున ఈ కోర్టులో 17-7-1961 నాడు ప్రతివాది హాజరగుటకుగాను వాయిదా వేయబడ్డది. ప్రతివాది హాజరుగాని యెడల అతని పరోక్షముగనే కేసు తీర్మానించడమగును.

(ఆజ్ఞచే)
కె. తిప్పారెడ్డి, వకీలు } వై. మురళీధర్, కోర్టు శిరస్తదారు.

6 వ సంయుక్త వారం!
భరణీ వారి:

బాటసారి

నిర్మాత, దర్శకుడు: పి. రామకృష్ణ

తా॥ భానుమతి, నాగేశ్వరరావు, జానకి.

కమల్ హైదరాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్. శ్రీనివాస్ వరంగల్.

నేడు 3 ఆటలు: 2-30 6-00 మరియు 9-30 గం॥ —నవయుగ.

నేటి రాత్రి నేటి రాత్రి

బౌద్ధ మతములో భక్తి విశ్వాసములు గలిగిన సన్యాసి, వాంతకుడుగా మారిన వింత గాథ.

ఎ. ఫిల్మ్స్:

అంగూఠిమాల

(తెలుగు) (హిందీ)



తా॥ భానుమతి, రేలంగి, అంజలీదేవి, రాజశ్రీ, ఉప్పులూరి, రమణారెడ్డి, మనోహర్, మల్లాది, రాజేశ్వర్.

ప్రభాత్ అలంకార్
హైదరాబాద్ సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥
—రాయల్ పిక్చర్స్ విడుదల.

25 వ వారము!
ప్రసాద్ ప్రొడక్షన్స్:

ససురాల్

రాయల్ - హైదరాబాద్

నేడు 3 ఆటలు: 3-00, 6-15, 9-00.

8 వ వారం!

చంద్రకాంత్ రాయ్‌చూర్. లక్ష్మి నాందేడ్.

12 వ వారం: రమేష్ నిజామాబాదు. 11 వ వారం: రీగల్ లాతూర్.

5 వ వారం: సైదియా-బారంగాబాదు.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

(Trupi)

శ్రీశైలంలో పండితపరిషత్తు

శృంగేరీశంకరులచే సత్కారాలు

శ్రీశైలం, జులై 15

శ్రీ శృంగేరీ పీఠాధిపతులు శ్రీశైల దేవస్థానములో సుప్రభాత్ ప్రారంభోత్సవము చేయుటకు వచ్చిన సందర్భములో 9 వ తేదీన దేవాలయ కమిషనరు శ్రీ పైడి లక్ష్మయ్య దేవస్థాన సత్రములో ధూళిపాద పూజ చేసిరి. 10 వ తేదీన శ్రీ గద్గురు అభినవ విద్యాతీర్థ స్వామివారికి దేవస్థానము తరపున పట్టు శాలువలునురు. 1116 లును సత్కరించిరి. శ్రీ వారి అధ్యక్షతను శ్రీశైలదేవాలయ జీర్ణోద్ధరణనిధి సేకరణ ప్రారంభోత్సవము గావింపబడినది.

తొలుత శ్రీ స్వాములవారు నిధికి రు. 1216 లు నిచ్చి 8. 11 వ తేదీన శ్రీ స్వామివారి సత్రములో పండిత పరిషత్తు శ్రీ శంకరాచార్యుల వారి ఆధిపత్యమున జరిగినది. ప్రభుత్వాస్థాన కవి, అవధాన శిరోమణి, కాశీ కృష్ణాచార్యులు వారికి (గుంటూరు) అష్ట భాషా చక్రవర్తి శ్రీమాన్ దీవి నరసింహాచార్యులు వారికి (అవనిగడ్డ) స్థానాచార్య శ్రీపతి పండితారాధ్య పట్టెన లింగారాధ్య స్వాములవారికి (శ్రీశైలం) బాలమురళీ కృష్ణ, మ్యూజికల్ కాలేజీ ప్రిన్సిపాలు (బెజవాడ) వారికి శ్రీస్వాములవారు పండిత శాలువలు నూటపదియార్లు యిచ్చి సత్కరించిరి. మంత్రులు, కె. చంద్రమౌళి, ఎం. నరసింగరావులు దయచేసిరి.

...—

పంజుగల్‌లో గ్రామసహాయక శిక్షణ శిబిరం

మహబూబ్‌నగర్, జులై 15

కల్వకుర్తి బ్లాక్‌కు చెందిన పంజుగల్ గ్రామములో యీనెల 8వ తేదీ నుంచి 10వ తేదీవరకు నిర్వహించబడ్డ గ్రామసహాయకుల శిక్షణ శిబిరాన్ని బ్లాక్ అధ్యక్షులు శ్రీ వి. ముత్యాలు ప్రారంభించారు. ఈ శిబిరంలో 50 మంది సహాయక శిక్షణ పొందారు. బ్లాక్ అధ్యక్షులు శ్రీముత్యాలుచేసిన ప్రసంగములో యీశిబిరముల ప్రాముఖ్యమును గురించి పేర్కొన్నారు. బ్లాక్ అభివృద్ధి శాఖాధికారి శ్రీ కె. రామచంద్రారెడ్డిసమాజాభ్యున్నతికై జరిగే వివిధ ప్రణాళికల వివరించుటకు గ్రామసహాయకులు కృషి చేయాలన్నారు. సోషల్ ఎడ్యుకేషన్ ఆఫీసరైజరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు శ్రీ పి. అంజయ్య వివిధ అంశములను వివరిస్తూ ఉపన్యాసాలు యిచ్చారు.

బ్లాక్ అధ్యక్షుడు ఈ 3 రోజులూ నిమా ప్రదర్శనాలు యేర్పాటు చేయబడినవి.

21-7-61
మధ్యాహ్నం 12-0 గం॥ విడుదల

కవ్వించి నవ్వించు చిత్రము.
ముంతాజ్ ఫిల్మ్స్

ఛోటేనవాబ్

తా॥ మహమూద్, అనిత, జానీవాకర్, హెలెన్.

నిర్మాత: ఉస్మాన్ అలీ.

సంగీతం: రహుల్ దేవ్‌బర్మన్ (ఎస్. డి. బర్మన్ కొడుకు)

దర్శకత్వం: క్రిస్ప్లీ: ఎస్. ఎ. అగ్యర్.

దీపక్ - హైదరాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-0, 3-30, 6-30 మరియు 9-30.

దీపక్‌లో సోమవారము నుండి ప్రతిరోజు మ్యాటినీ.

దీపక్‌లో ఉ॥ 11-0నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్స్ బుకింగ్.

మినర్వా- సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

ఫిల్మ్స్ అండ్ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

గోవధనిషేధం బిల్లు

తాను బలపరుస్తున్నట్లు అనకాపల్లిలో వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి వివరణ

అనకాపల్లి, జూలై 15

ఆంధ్రప్రదేశ్ కార్మిక, వ్యవసాయ శాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అనకాపల్లి విచ్చేసిన సందర్భమున స్థానిక పట్టణ కాంగ్రెసు సంఘంవారు గాంధీ మార్కెట్టులో బహిరంగసభ యేర్పాటు చేశారు. సభకు లోకసభ సభ్యులు శ్రీ మిస్సుల సూర్యనారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. పట్టణకాంగ్రెసు సంఘం వారు, పరిసర గ్రామాల కాంగ్రెసు సంఘాలవారు, శ్రీ సుజన సమాజము వారు మంత్రికి సన్మాన పత్రములు సమర్పించిరి. ఎరువుల పంపిణీ సరిగా లేదని వినతి పత్రాలన్నిటిలోను విదించబడింది. ప్రస్తుత సెలక్టు కమిటీ వారి నిరీక్షణలోయున్న "గోవధ నిషేధం బిల్లు" ప్రతిపాదించి యిప్పటికి 5 యేండ్లు గతించి పోయాయని; 101 మంది ఎంపోరీలు బిల్లును బలపరుస్తూ సంతకములు చేసిన విజ్ఞప్తిని అప్పటి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి పార్టీ మీటింగులో సమర్పించడం జరిగిందని, సెలక్టు కమిటీవారు తగు నిర్ణయము జరుపనందున బీహార్ నుండి శ్రీ స్వామి రామచంద్ర వీర్ హైదరాబాదు వచ్చి నిరశన వ్రతము చేయడము జరిగిందని, 40 వ దినమున పెద్ద ఊరేగింపు గూడ జరిగిందని, పరిస్థితులు విషమిస్తున్నట్లు గమనించి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని హోదాతో ప్రస్తుత ప్రణాళికాశాఖా మాత్యులు నవంబర్ సెషన్‌లో బిల్లు చర్చకు రాగలదని, అప్పుడు తామంతా బలపర్చి ప్యాసు చేయుదుమని హామీయిచ్చి శ్రీ స్వామి రామచంద్రవీర్‌ను దీక్ష నుండి విరమింపచేశారని, 58,59,60 నవంబరులు గతించినవి 61 నవంబరు గూడ రాబోవుచున్నదిగాని సెలక్టు కమిటీ రిపోర్టు యింతవరకు సభవారికి అందచేయబడలేదని, వంటల వండించే ప్రధాన కార్యక్రమంలో రైతాంగమునకు అహర్నిశలు తోడ్పడుచున్న గోవు, బర్రె, వీటి సంతతివధను త్వరలో సుప్రీంకోర్టు వారి తే 28-4-58 తీర్పు దృష్ట్యా శాసన రీత్యా నిషేధించాలని శ్రీ సుజన సమాజము వారు తమ వినతి పత్రంలో అభ్యర్థించారు. ఆంధ్ర దేశము వ్యవసాయ రంగంలో ఎంత త్వరితగతిని పురోగమిస్తున్నదో వివరిస్తూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి "మిత్రులు గోవధ ప్రసక్తి దృష్టికి తీసుకవచ్చారు. ప్రస్తుతము యీ బిల్లు సెలక్టు కమిటీకి నేనే చైర్మన్‌గా యున్నాను. అది వారికి తెలియదనుకుంటాను. ఒక్క భారతీయుడుగా, మనకు పశువుల అవశ్యకతను బట్టి బిల్లును తప్పకుండా నేను బలపరుస్తున్నాను. కొంత మంది సభ్యులు భిన్నాభిప్రాయాలను ప్రకటిస్తున్నారు. వ్యవసాయమే ప్రధానవృత్తిగాగల మనదేశానికి యీ బిల్లు వుండడము అవసరమే" అని అన్నారు. ...—

పంచవర్ష ప్రణాళికా ప్రాంతీయ ప్రచార శాఖాధికారి ఆలూరు పర్యటన

జడ్చర్ల, జులై 15

భారత ప్రభుత్వ పంచవర్ష ప్రణాళిక ప్రాంతీయ ప్రచార శాఖాధికారి శ్రీ చావలి వెంకట హనుమంతరావు జడ్చర్ల పంచాయతీ సమితికి చెందిన ఆలూరు గ్రామానికి యీ నెల 9న వచ్చి గ్రామంలోని వివిధ సంస్థల ద్వారా జరుగుతున్న కృషిని పరిశీలించారు. తర్వాత ఆయన ఆలూరులో జరిగిన సభలో చేసిన ఉపన్యాసములో గ్రామీణ ప్రజల అభ్యున్నతికై నిర్వహించబడుతున్న ప్రగతి కార్యక్రమాలలో గ్రామస్థులు పాలు పంచుకొని కృషిచేయాలని ముఖ్యముగా యీ సందర్భంలో యువకులు ముందడుగు వేయాలని సలహా యిచ్చారు. అనంతరం శ్రీ హనుమంతరావు, గ్రామీణ మహిళామండలిలో జరిగిన సభలో ప్రసంగించారు.

గ్రామ సర్పంచ్ శ్రీ ఎ. వెంకట్రావు ముఖ్య అతిథికి తదితర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ హనుమంతరావు బ్లాకు కార్యాలయంలో నిర్వహించబడుతున్న సమాచార చిత్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న కృషిని తిలకించి తమ సంతృప్తిని ప్రకటించారు. ఈ కేంద్రం నోడల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీ ఎ. భీమయ్యచే నిర్వహించబడుచున్నది. ...—

నృత్య, నాటకాది ప్రదర్శనలకు వినోదపుపన్ను మినహాయింపు

హైదరాబాద్, జులై 15

రిజిష్టర్ చేయబడిన సభలు, అట్టి యితర సంఘాల ఆధ్వర్యమున నిర్వహింపబడు అన్ని నాటక, నృత్య, సంగీత ప్రదర్శనలకు మద్రాస్ వినోదపన్ను 1949 క్రింద 1961 ఏప్రిల్, నుండి ఒక సంవత్సరంపాటు వినోదపు పన్నునుమినహాయిస్తూ ప్రభుత్వముఉత్తర్వు జారీచేసింది. ఈ ప్రభుత్వంఉత్తర్వు ద్వారాయీవిషయం యింతకుముందు జారీచేయబడినఉత్తర్వు సవరించబడింది

పల్నాడు తాలుకాలో శిస్తు రెమిషన్

హైద్రాబాద్, జులై 15

గుంటూరు జిల్లా పల్నాడు తాలూకాలో అనావృష్టి పరిస్థితి ఏర్పడిన యీ క్రింద పేర్కొన్న 18 గ్రామాలలో మెట్ట భూములపై దిగువ తెలిపిన విధంగా 1370 వ ఫసలీ బాపతు శిస్తుకు రెమిషన్ ఇవ్వడానికి ప్రత్యేకంగా ప్రభుత్వం మంజూరీ ఇచ్చింది.

(1) పంట దిగుబడి వాలుగు అణాలు అంతకంటె తక్కువ వున్న ప్రదేశాలలో పూర్తి రెమిషన్. (2) పంట దిగుబడి నాలుగు అణాలు, ఆరు అణాల మధ్య వున్న ప్రదేశాలలో పగం రెమిషన్.

గురజాలఫిర్కా: 1.పులిపాడు, 2 గోగులపాడు, 3. గురజాల, 4 గంగవరం. కారెంపూడి ఫిర్కా: 5. పెద కాడమగుండ్ల, 6. శంకరపురం. 7. చిన్నకొడమగుండ్ల, 8, కారెంపూడి, దాచేపల్లి ఫిర్కా: 9. రామపురం, 10. భట్రుపాలెం. మాచెర్ల ఫిర్కా: 11. ఆత్మకూరు. 12. పోలేపల్లి, 13. రాయవరం, 14. కంభంపాడు, 15, మాచర్ల, 16. జమ్మలమడక, 17. తాళ్ల పల్లి, 18 ముత్యాలంపాడు.

...—

కంపార్టుమెంటు పద్ధతిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు

హైద్రాబాద్, జులై 15

తెలంగాణా ప్రాంతం హెచ్. ఎస్. సి./హెచ్. ఎస్. సి (మల్టీపర్పస్) పరీక్ష కంపార్టుమెంటల్ పద్ధతిన ఉత్తీర్ణులైన అభ్యర్థులు, ప్రభుత్వోద్యోగార్హతకు కావలసిన న్నిమార్కులు రాని సబ్జక్టులలో విడివిడిగా మరల అన్ని మార్కులు పొందేంత వరకు కూర్చోడానికి ప్రభుత్వం అనుమతించింది. తదనుగుణంగా హెచ్. ఎస్. సి. నిబంధన 28 (3)కు క్రింది మాటలను కలుపవలసిందిగా ఆదేశమీయబడింది.

"కంపార్టుమెంట్ పద్ధతి క్రింద ఇదివరకే అభ్యర్థి పరీక్ష ఉత్తీర్ణమైనప్పటికీ, పబ్లిక్ సర్వీసు కమిషన్ నిర్దేశించిన ప్రస్తుత అర్హత నిబంధనలను సంతృప్తి పరచని అభ్యర్థి, ఏయే సబ్జక్టులలో తక్కువ మార్కులు వచ్చాయో వాటిలో ఎక్కువ శాతం పొందడానికి మరల ఒకటి లేక ఎక్కువ సబ్జక్టులలో ఆతరువాత జరిగే పరీక్షలకు కూర్చోవచ్చు".

ఈ నిబంధన ప్రభుత్వ పరీక్షల కమిషనర్ 1961 మార్చిలో నిర్వహించిన పరీక్షల నుండి అమలులోకి వచ్చినట్లు.

...—

జాతీయ అట్లాస్ సలహా మండలి సమావేశం

న్యూఢిల్లీ, జూలై 15

జులై 18, 19 వ తేదీలలో కలకత్తాలో జాతీయ అట్లాస్, భౌగోళిక పటాల సలహా మండలి ప్రథమ సమావేశం జరుగుతుంది. తృతీయ ప్రణాళికా కాలంలో ప్రచురించనున్న ఇంగ్లీషు జాతీయ అట్లాసులో చేర్చదగు పటాల తయారీకి ప్రాధాన్యక్రమాన్ని ఈ సమావేశంలో నిర్ణయిస్తారు.

కేంద్ర వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాలశాఖ ఉపమంత్రి, సలహా మండలి అధ్యక్షులు డాక్టరు ఎమ్. ఎమ్. దాస్ సమావేశాన్ని ప్రారంభిస్తారు. తృతీయ ప్రణాళికా కాలంలో చిత్రపట రచనలో శిక్షణ, పటాల ప్రమాణతయారీని గురించిన పరిశోధన, జాతీయ అట్లాస్ తయారీలో యూనివర్సిటీ విద్యార్థులను నియమించడానికి సంబంధించిన ఒక పథకం, 1931వ సంవత్సరపు జనాభా లెక్కలు ఆధారంగా జనాభా పటాలను తయారు చేయడానికి తీసుకోవలసిన చర్యలు మొదలైన అనేక విషయాలను సలహా మండలి చర్చిస్తుంది.

ఈ సలహా మండలిలో 2 సభ్యులు ఉన్నారు. నిన్న గురువారాలలో పర్యాటన చేశారు. ఈ పర్యటన

శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు ఎడింబరో డాక్టరేట్

లండన్, జులై 15

యునైటెడ్ కింగ్డంలో భారత హైకమీషనరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు ఎడింబరోవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో జూలై 7 వతేదీన డాక్టర్ ఆఫ్ లా ప్రదానం జరిగినది. టోడ్రిల్ బ్యాంక్ డైరెక్టరు ఆచార్య బెర్నార్డ్ లోవెల్, మాంచెస్టర్ విశ్వ విద్యాలయం కళావిభాగం అధ్యాపకుడు ఆచార్య విక్టర్ లూయిస్ లండన్ విశ్వ విద్యాలయంలో వైద్య శాస్త్రం అధ్యాపకుడుఆచార్య జాన్ మెక్ మైకేల్‌కు కూడా యీ గౌరవ విరుదు లభించినది.

శ్రీమతి పండిట్ దేశభక్తి, రాజకీయ నైపుణ్యమునూ ప్రదానోత్సవ సందర్భంలో ప్రశంసించారు.

వై. జి. దీక్షిత్

బొంబాయి, జులై 15

మహారాష్ట్ర హైకోర్టు రిటైర్డుజడ్జి వై. జి. దీక్షిత్ బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసులో చేరాడు.

సచివాలయాల నిర్మాణ సమస్య

ముఖ్యమంత్రివద్దకు నగర కాంగ్రెసువాదుల రాయబారం

హైదరాబాదు, జులై 15

బేగంపేటలో సచివాలయ భవనాల నిర్మాణ విషయమై నగర కాంగ్రెసు సంఘం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య వద్దకు ఒక రాయబార వర్గం వెళ్ళి అరగంట సేపు చర్చలు జరిపింది.

ఈ రాయబార వర్గ సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యతో జరిపిన సంప్రదింపులలో, బేగంపేటలో సచివాలయ భవన నిర్మాణానికి పుర ప్రజలు విముఖత్వాన్ని వ్యక్తము చేస్తున్నారని, ప్రస్తుతము ఉన్న చోటనే సెక్రెటేరియట్‌ను యథాతథంగావుంచి అవసరమైతే అక్కడనే అదనముగా మరికొన్ని భవనాలను నిర్మించాలని చెప్పినట్లు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి ఈ ప్రతినిధులు చెప్పిన విషయాలను ఎని దీని గురించి వివిధ రీతులలో మంత్రివర్గ స్థాయీ సంఘము లోగడనే పరిశీలించి పేర్కొంటూ యిప్పుడు చేసిన తాజా సూచనలను గూడా పరిశీలించటము జరుగుతుందని జవాబిచ్చారు. ప్రజల నుంచి వస్తున్న విమర్శల దృష్ట్యా యీ రోజున జరిగే మంత్రివర్గ సమావేశములో యీ అంశము చర్చకు రాగలదని ఆశించబడుచున్నది.

ఈ ప్రతినిధి వర్గ సభ్యులలో నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. రామదేవ్, శ్రీ గోపాలరావు ఎల్లోజీ, ఎర్రం సత్యనారాయణ యం ఎల్. సి. మహబూబ్‌ఖాన్ అహ్మద్‌ఖాన్, యం. ఎల్. ఎ; వాస్‌దేవ్ నాయక్ ఎం. ఎల్. ఏ; పండిత నరేంద్రజీ, నర్సింగ ప్రసాద్ తైస్వాల్, యం. ఆర్. శ్యామారావు కలరు.

బేగంపేటలో సచివాలయ భవన నిర్మాణ ప్రతిపాదనపట్ల ప్రజల వ్యతిరేకతను వ్యక్తము చేయుటకై ఏర్పాటు చేయబడ్డ కమిటీ కన్వీనర్ శ్రీ మనోహర్ సింగ్ విలేఖరులతో మాట్లాడుతూ యీ సమస్యను గురించి పౌరులు ఆందోళన జరుపుటకు శాంతియుత పద్ధతులు అవలంబించబడతాయన్నారు.

ఈ పద్ధతులలో నల్లజండాల ప్రదర్శనలు, సమ్మెలు జరిపడము మొదలయినవి చేర్చాలని సూచనలు వచ్చాయని ఇంకా యీ కమిటీ వీని విషయములో యెలాంటి నిర్ణయము తీసుకోలేదని కార్యక్రమము అమలు జరిపేముందు యీ సమస్యపట్ల ఉండే భావాలను గమనించటము జరుగుతుందన్నారాయన.

(1 వ పేజీ తరువాయి)

సాయోత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం యివ్వబడింది.

గ్రామీణ అంగబలం వినియోగం విషయంలో సమూనా ప్రాజెక్టులను గురించి ఈ సమావేశం చర్చలు జరిపి, గ్రామ ప్రాంతాలలో వ్యవసాయపు పనులు వుండని కాలంలో జీవనోపాధి వుండని వారికి పనికల్పించడమే లక్ష్యముగా వుండాలనీ, ఈ సమూనా ప్రాజెక్టుల క్రింద అమలుజరిగే పథకాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్వీయ సామర్థ్యాన్ని సాధించి కార్మిక దళానికి నిరంతరముగా పనిచూపించగలిగే వరకూ తాత్కాలికమయినదిగా పరిగణించాలని పేర్కొన్నారు.

మహిళా కార్యక్రమాలు పంచాయతీరాజ్య పథకానికి మూలకంగా లనీ, ఒక్కొక్క బ్లాకులో పదిమహిళా మండళ్ళకు తక్కువలేకుండా వుండాలనీ, గ్రామాలను ఎంచుకునే అధికారం బ్లాకుసమితికి యివ్వాలనీ ఈసమావేశం పునరుద్ఘాటించింది. బ్లాకుబడ్జెట్ క్రింద కనీస ఆర్థిక సహాయం కేటాయింపునకుతోడు, వ్యవసాయం పశుపోషణ, ఆరోగ్య కార్యక్రమాలకు బ్లాకు బడ్జెటులో కేటాయించిన మొత్తాలనుంచీ, అఖిలభారత కుటీర పరిశ్రమలు, ఖద్దరు, చేతివృత్తుల బోర్డులు కేటాయించిన మొత్తాలనుంచి అదనపు నిధులు సేకరించాలన్నారు.

తృతీయప్రణాళికలో నివయోజన విద్యాకార్యక్రమాన్ని పరిశీలించి, సాంఘిక విద్య విషయంలో సమాజశాస్త్ర వ్యవస్థ, విద్యాశాఖ, స్వచ్ఛంద సంస్థలకు బ్లాకుస్థాయిలో సమాన దృక్పథం వుండాలనీ, అక్షరాస్యులు కాగోరే వయోజనులకు తొలిదశ విద్యాభ్యాసము పూర్తయేటట్లు పంచాయతీలు చూడాలనీ ఈ సమావేశం ఉద్ఘాటించింది.

గ్రామీణ గృహనిర్మాణ కార్యక్రమాల విషయంలో, గ్రామాలలోని భూములులేని వ్యవసాయ కార్మికులకు ఇళ్ళస్థలాల సేకరణకురాష్ట్రాలకు తోడ్పడేందుకు 5 కోట్ల రూపాయల గ్రాంటు యివ్వాలన్న ప్రతిపాదనను ఈ సమావేశం ఆమోదించింది. గ్రామ గృహనిర్మాణ పథకానికి కేటాయించిన 12.7 కోట్లుగాక పై మొత్తము అదనముగా లభిస్తుంది. గ్రామాలలో వసతిసౌకర్యాల అభివృద్ధి విషయంలో హరిజనులకు, వ్యవసాయ కార్మికులకు వసతులు కొరతిగాలేనివారికి ముందు ప్రాముఖ్యము యివ్వాలని ఈ సమావేశం కోరింది. కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి అత్యధిక ప్రాముఖ్యం యివ్వాలనీ, అందునిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య, ఆరోగ్య కేంద్రాలను ఎక్కువగా నెలకొల్పాలనీ యీ సమావేశం కోరింది.

నగర వార్తలు

సంపూర్ణ వేదపారాయణ

సుప్రసిద్ధ న్యాయవాదులు శ్రీ పప్పు సోమసుందరం అధ్యక్షతను శ్రీపరిపెల్లివిశ్వనాథశాస్త్రి పర్యవేక్షణమున ఈ నెల 7వ తేదీ శుక్రవారం నుండి 14వ తేదీ శుక్రవారం వరకు సుమారు 33 గంటల కాలమున 62 పన్నాలు కోనసీమ వాస్తవ్యులు క్రమాంతస్వాధ్యాయి (ఘన 44ప్రశ్నలకు చెప్పగలవారు) పట్టాదారు బ్రహ్మశ్రీ వడ్లమాని లక్ష్మీనారాయణావధాని వేదపారాయణం నిర్వహించారు. కార్యక్రమనిర్వాహకులు అధ్యక్షులవారి తోడ్పాటుతో వారికి నూటపదహార్లు ఇచ్చి సన్మానించిరి. సన్మానసభాధ్యక్షులు శ్రీ పప్పు సోమసుందరంగారు అవధానిగారి ధారణను శ్లాఘించిరి.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి సుందర్యయ్య సిద్ధాబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, జులై 14

బంగారము	140-00
ఆర్నోక్ చీపులు	141-25
సవరన్	94-00
వెండి 100 తు.	288-00
చిల్లర	2-87

ప్రకటన

నేను కరీమున్నిసాబేగం తౌజీ కీ॥ శే॥ మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఖురేషీగారి నుండి వారి స్వంత పెంకుటిల్లు సుమారు 1804 చదరపు గజములుగల లేకుల్ గూడ బల్దియా నెం. 16-11-101 గల ఇల్లు కొనుటకుగాను ఒడంబడిక చేసికొని బయానా ఇచ్చియున్నాను. ఈ ఇంటిలో ఎవరికైనా ఏదైనసంబంధంఉన్నయెడల 8 దినముల గడువులోపల తమవద్దగల కాగితములతో వచ్చి తెల్పగలరు. గడువు దాటినట్టు చట్టప్రకారం రిజిస్టరీ చేయించుకొనబడును. తర్వాత ఎవరి, ఏలాటి ఆక్షేపణ చెల్లనేరదు.

ఇట్లు
చంద్రమ్మ భార్య శంకరయ్య నివాసము కొత్తపేట, శ్రీజోగపతి యాదయ్యగారి ఇల్లు ఎదుట కొత్తపేట. తా॥ అక్రాఫ్ బల్దా.

ఉద్యోగపు ఖాళీ

మెకానిక్‌కమ్ బాయిలర్ అటెండెంట్ కావలెను. వెల్డర్ బాయిలర్స్‌లో అనుభవ మున్నవారికి ప్రాధాన్యత. బాయిలర్ అటెండెంట్స్ సర్టిఫికెట్ అవసరము లేదు. పూర్తి వివరములతో దరఖాస్తులు పంపండి.

కమర్షియల్ కెమికల్‌కంపెనీ
B-14, ఇండస్ట్రియల్ ఎస్టేట్
సనత్‌నగర్, హైద్రాబాద్-18.
A. A.

జులై 17 సోమవారము నుండి గురువారముతోపరకు ప్రతి రోజు సా॥ 2-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ

పాండురంగ మాహాత్మ్యం

తా॥ ఎన్. టి. రామారావు, అంజలీ, బి. సరోజ.

కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

బాలురు నాకర్షించు అత్యుత్తమ గేవాకలర్, సినీస్కోప్ చిత్రము.

అనుపమ చిత్రాస్

"ప్యార్-కి-ప్యాస్"

ANUPAM CHITRA'S



(బాలురు చిరకాలము అభిమానించు గాథ)

సంగీతం: వసంత్ దేశాయ్. దర్శకత్వం: మహేశ్ కౌల్.

విడుదలకై నిరీక్షించండి.

కవితా పిక్చర్స్ విడుదల.

21-7-61 సా॥ 3-30 కు విడుదల

కష్టార్జితమే గౌరవాభిమానమునకు సక్రమమార్గము

జాజస్ ఫిల్మ్స్ సమర్పించు

తేల మాలిష్ బూట్ పాలిష్

తా॥ షేముక్తార్, కమ్ కమ్, చంద్రశేఖర్, మదన్‌పురి, ఆగ.

దర్శకత్వం: రమణ్‌డే. సంగీతం: చిత్రగుప్త.

అశోక్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

—జగన్ పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd at the Golkonda Printing Press, Hyderabad A. P.